ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, మార్చి 11, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- IV నంబరు -- 2

శక సంవత్సరము – 1929, ఫాల్గుణం – 21

## TUESDAY, THE 11TH MARCH, 2008

**12 L.A. XIII S. VOL-- IV No. - 2**

**21 - Phalgun, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : ఇరవయ్యవరోజు)
మంగళవారము, మార్చి **11, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (అనుబంధము -1)
4. నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -2)
5. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
6. ప్రభుత్వ బిల్లులు

   1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు
   2. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (రెండవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)

7. సభా కార్యక్రమము

   ఎల్లంపల్లిపై లోకాయుక్త నివేదికను సభలో ఉంచడం గురించి

8. ప్రభుత్వ తీర్మానము

   తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

9. ప్రకటన

   మార్చి 12న చర్చకు తీసుకొనడు బిల్స్‌కు ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి

10. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XXVII | (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXVIII | (28) | – | పశు సంవర్థనం, మత్స్యాగారం |
| అభ్యర్థన నెం. XXX | (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXXVIII | (38) | – | పౌరసరఫరాల నిర్వహణ |

(ప్రతిపాదించబడినవి)

10. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై ఏడవరోజు ఓటింగ్

11. వివరణ

    శ్రీ సుందరయ్య విజ్ఞాన భవన్‌లో జరిగిన దౌర్జన్యపూరితమైన సంఘటన గురించి


-----------------

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: I have received the Adjournment Motions today. The first Adjournment Motion given notice of by Sri Ch. Rajeshwar Rao garu and others regarding the alleged attack on Sundaraiah Vignyana Centre in Hyderabad and also attacks on CPI (M) offices in Delhi and other places is dis-allowed.

The second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding alleged attack on Sundaraiah Vignyana Centre by RSS in Hyderabad and wounded the staff, damaged the furniture and recent attacks in Delhi and Bangalore and also alleged failure of the Intelligence Department is dis-allowed.

The third Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the alleged attack on Sundaraiah Vignyana Centre in Hyderabad on 10th March, 2008 by RSS and wounded the staff and damaged the furniture is disallowed.

The fourth Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding alleged attack on Sri G. Kishan Reddy, MLA on 10th March, 2008 at Sundaraiah Vignyana Centre by the CPI(M) workers leading to dharna and arrest of the MLA is dis-allowed.

The fifth Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding starting of Railway Line works of Metpally, Korutla and Kammaripalli is dis-allowed.

The sixth and last Adjournment Motion given notice of Sri L.Raja Rao garu regarding alleged delay in dealing with the case of atrocities on women by police in Vakapally village, G. Madugula Mandal, Visakhpatnam district is dis-allowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): సార్, హోమ్ మినిస్టర్‌గారు నవ్వుతున్నారు. ఇది ఎంత వైఫల్యం సార్? మీ వైఫల్యానికి బాధ పడాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): పెట్రోలు పోసి తగుల బెట్టే పరిస్థితి సార్.....

శ్రీ ఎం.ఏ.గఫూర్ (కర్నూలు): అసలు ఈ ప్రభుత్వానికి ఇంటిలిజెన్స్ ఉందా? ప్రభుత్వం నిద్ర పోతున్నదా?

శ్రీ చాడా వెంకట రెడ్డి : పెట్రోలు పోసి, అగ్గిపుల్ల తీసి, అంటించే లోపల కార్యకర్తలు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. లేకపోతే మొత్తం భవనం కాలిపోయి ఉండేది.

మిస్టర్‌స్పీకర్ : ఈ అంశాన్ని హౌజ్‌లో ఏ పద్ధతిలో చర్చించాలో నేను మీతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాను.

శ్రీ నోముల నర్సింహయ్య : నిన్న కేరళలో జరిగింది, ఢిల్లీలో జరిగింది, కర్ణాటకలో జరిగింది. అసలు పోలీసు ఇంటెలిజెన్స్ ఉందా? ఇది టోటల్‌గా సర్కారు యొక్క ఫెయిల్యూర్.

(ఈ దశలో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రాలను సిపిఐ(ఎం) పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

హోమ్ మినిస్టర్‌గారిని చెప్పమనండి అసలు ఏమి జరిగిందో?

శ్రీ ఎం.ఏ. గఫూర్ : సార్, సుందరయ్య విజ్ఞాన భవన్ అంటే ఒక పార్టీ ఆఫీసు కాదు. అది అందరికీ సంబంధించినది. అదేమైనా పార్టీ ఆఫీసా?

శ్రీ చాడా వెంకట రెడ్డి : అన్ని పార్టీల వాళ్లు అక్కడకు వస్తారు, మీటింగులు పెట్టుకుంటారు. హైదరాబాద్ నడిబొడ్డునే ఈ విధంగా చేస్తే రాష్ట్రంలో ఇక ఎవరికి రక్షణ ఉంటుంది అధ్యక్షా?

(వామపక్షాల సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయమై, nobody is disputing it. The question is how and when to take up. దాని మీద మీతో మాట్లాడి, I will just find a way out.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : హోమ్ మినిస్టర్‌గారిని చెప్పమనండి అధ్యక్షా - what action the Government is taking అనేది.

MR. SPEAKER: Immediately after Question Hour, మీతో మాట్లాడి I will sort it out.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : గవర్నమెంట్ ఏమి యాక్షన్ తీసుకోబోతున్నదో సభకు చెప్పమనండి. రాష్ట్రంలో రక్షణ ఎవరికి ఉంటుంది ఇట్లా ఉంటే?

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ తర్వాత, మీతో మాట్లాడి I will take a decision.

(వామపక్షాల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎం.ఏ.గఫూర్ : దౌర్జన్యం చేసే గుండాల్ని పోలీసులు ఫ్రీగా విడిచిపెడుతున్నారు.

(ఈ దశలో వామపక్షాల సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు)

MR. SPEAKER: You please go back to your seats.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): ఇక రాష్ట్రంలో ఎవరికి రక్షణ ఉంటుంది సార్? సుందరయ్య విజ్ఞాన్ భవనం పార్టీ ఆఫీసు కాదు.

మిస్టర్ స్పీకర్ : అందులో రెండవ ఒపీనియన్ లేదు. మీరు లేవనెత్తిన అంశాన్ని ఏ పద్ధతిలో ఎప్పుడు చర్చించాలో మీతో మాట్లాడి, I will take a decision.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : ఎంత బరితెగిస్తున్నారు సార్? ఇటువంటి పరిస్థితి ఉంటే ఇక ప్రజలకు రక్షణ ఎక్కడిది?

(పోడియం దగ్గర నిలబడి వామపక్షాల సభ్యులు అంతరాయం కల్గిరచసాగారు)

MR. SPEAKER: Please go back to your seats.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, రాత్రి జరిగిన సంఘటన గురించి గాని, ఆ తర్వాత ఇప్పుడు అసెంబ్లీకి వస్తున్నప్పుడు జరిగిన సంఘటన గురించి గాని అన్ని విషయాల గురించి ప్రభుత్వానికి ఇన్‌ఫర్మేషన్ ఉంది. అవసరమైనటువంటి డిటేల్స్‌తో సహా సభ్యులందరికీ తెలియచేయడానికి నాకు సమయం ఇవ్వండి. ఆ తర్వాత ఇప్పుడు అక్కడ ఎటువంటి ఆందోళన లేదు. ప్రశాంతమైన పరిస్థితి ఉంది.....

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం కోసం మీరు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీ కె. జానారెడ్డి : జరిగిన సంఘటనకు బాధ్యులెవరు, వారిపైన ఎటువంటి చర్య తీసుకుంటున్నాము, ఎటువంటి కేసులు నమోదు చేశాము, నిన్న రాత్రి జరిగిన సంఘటన తర్వాత వచ్చిన పరంపరాలేమిటి మొదలైన విషయాలన్నీ పూర్తిగా గౌ.సభ్యులకు మీరు ఆదేశించిన విధంగా తెలియచేయడానికి నాకు సమయం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ నోముల నర్సింహయ్య : క్వశ్చన్ అవర్ తర్వాత ఇవ్వమనండి సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు ఈ విషయంపై ఎంతో ఆందోళనతో ఉన్నారు. జరిగిన సంఘటనను సభ దృష్టికి తీసుకుని రావాలని మీరు ప్రయత్నిస్తున్నారు. Government will make a statement. జరిగిన సంఘటన మీద వారు స్టేట్‌మెంట్ చేస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య : క్వశ్చన్ అవర్ తర్వాత ఇవ్వమనండి.

MR. SPEAKER: OK. I will fix up time after Question Hour. మినిస్టర్‌గారు ఏమి చెప్పారు -- నేను ఎప్పుడు ఫిక్స్ చేస్తే అప్పుడు అంటున్నారు. కాబట్టి నేను మీతో మాట్లాడి ఫిక్స్ చేస్తాను.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : క్వశ్చన్ అవర్ తర్వాత ఇవ్వమనండి. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అంతా ఆందోళనతో ఉన్నారు.

శ్రీ కె.జానారెడ్డి : డిటేల్స్ కొరకు నేను పంపించాను. జరిగిన సంఘటనకు సంబంధించిన డిటేల్స్ అన్నీ వచ్చిన తర్వాత, మీకు తెలియపరుస్తాను. ఈ రోజు మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో కాని రేపటికి కాని ఇస్తాను.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : గవర్నమెంట్‌కు ఇంత ఎస్టాబ్లిష్‌మెంట్ ఉంది. నిన్న రాత్రి జరిగిన సంఘటన గురించి డిటేల్స్ తెప్పించుకోవడానికి ఇంత సమయం కావాలా సార్? ఇది చేతకాని ప్రభుత్వం.

MR. SPEAKER: Yes. Alright. I understand. We will take it up today.

(పోడియం దగ్గర నిలబడి వామపక్షాల సభ్యులు ఇంకా అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

The Minister will make a Statement in the House. It is not a First Information Report which they have to lodge. Government has got full responsibility to the House. అందుకే నేను ఫిక్స్ అప్ చేస్తాను అన్నాను. కాని ఈరోజే టేకప్ చేద్దాము.

ఉ. 8 . 40

(INTERRUPTIONS)

MR. SPEAKER: You see, the best option is that the Minister will make a statement today. I will fix up time. Please go back to your seats. దయచేసి కోపరేట్ చేయండి . If you are serious, I am telling you, I will take it up.

శ్రీ జె . రంగారెడ్డి : ఇట్లా ఉంటే ఎవరికన్నా రక్షణ ఉంటుందా అధ్యక్షా ?

శ్రీ నోముల నర్సింహయ్య : రాష్ట్రమంతా ఈ విషయం మీద కలవరంగా ఉంది .

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, when the Minister makes a statement పూర్తి బాధ్యతతో స్టేట్‌మెంట్ చేయాలి . నిన్న రాత్రి సంఘటన జరిగింది . ఈ రోజు ఇన్సిడెంట్ కూడా అని మీరు అంటున్నారు . నిన్నటిది, ఈ రోజు జరిగింది పూర్తిగా, సమగ్రంగా వివరాలు సేకరించి he will submit to the House in the form of a Statement. అది ఈ రోజే జరుగుతుంది . Now, please go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ రోజు ఏమీ లేదు సార్ .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ఈ సంఘటనను అందరం ఖండిస్తున్నాము . ఇందులో అభిప్రాయ బేధాలు లేవు . సమస్య లేనిచోట సమస్య అవసరం లేదు . గవర్నమెంట్ దగ్గర ప్రాథమిక సమాచారం ఉంది . మంత్రిగారు మరికొన్ని యాంగిల్స్‌లో వివరాలు అడిగారు . అది 1, 2 గంటల తరువాత వస్తుంది . వచ్చిన తరువాత బిజినెస్ జరుగుతున్నా తమ అనుమతి తీసుకుని ఆయన స్టేట్‌మెంట్ చేస్తారు . మన కార్యక్రమం దానికోసం ఆగకుండా సాగించుకుంటే, సమాచారం రాగానే ఆయన స్టేట్‌మెంట్ చేస్తారు .

MR. SPEAKER: Yes, that is fine. Now Question Hour. నర్సింహయ్యగారూ, రామకృష్ణుడు గారూ, దయచేసి అర్థం చేసుకోండి .

శ్రీ కె.. రోశయ్య : స్టేట్‌మెంట్ ఇచ్చేప్పుడు బాధ్యతతో, సమగ్రమైన సమాచారం ఇవ్వాలి .

MR. SPEAKER: After Question Hour, if the Government comes forward with full information, I will fix up time. అంత పట్టింపు ఎందుకు ?

శ్రీ నోముల నర్సింహయ్య ః ఎప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తారనేది టైం సరిగా చెప్పండి .

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, ఇక్కడ రెండవ ఒపీనియన్ లేదు . అది అర్థం చేసుకోవాలి . క్వశ్చనవర్ పూర్తయే లోపల they will come up with full information. ప్రతిరోజూ రెండు మూడు ప్రశ్నలు పోతున్నాయి . దయచేసి కోపరేట్ చేయండి .

శ్రీ నోముల నర్సింహయ్య ః రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించబోతున్నారు సార్ .

మిస్టర్ స్పీకర్ ః ప్రశ్నోత్తరాలు ఐపోయిన తరువాత మినిస్టరుగారికి పూర్తి సమాచారం వస్తుంది . Immediately after Question Hour, we will try to take it up. ఒక్క పది నిముషాలలో సమాచారం వస్తుంది . రాజారావుగారూ, మీరు లేవనెత్తుతున్న అంశం గురించి నేను మినిస్టరుగారితో మాట్లాడి I will sort it out. మీరు టీ బ్రేక్‌లో నా ఛాంబర్స్‌లో కలవండి .

శ్రీ ఎల్ రాజారావు (పాడేరు)ః సి ఐ డి నివేదిక తెప్పించండి సార్ .

మిస్టర్ స్పీకర్ ః మీరు నా ఛాబర్స్‌లో కలిస్తే ఏ విధంగా చర్చించాలో చెబుతాను .

MR. SPEAKER: Question No. 9027 (161) has been postponed at the request of the Member.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఉమ్మడి శ్రేయోనిధి నుండి దేవాలయాలకు నిధుల మంజూరు

ప్రశ్న నెం . 162 (9419 )

సర్వశ్రీ /శ్రీమతి కె సుబ్బారాయుడు (నర్సాపూర్), పడాల అరుణ (గజపతినగరం ), ఎ ఉమా మాధవ రెడ్డి (భోన్‌గిర్), పి . సుజాత(ఆచంట) , పి నారాయణస్వామి నాయుడు (భోగాపురం), డి రమేష్ (మదనపల్లె) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ రాష్ట్రంలోని దేవాదాయ, ధర్మాదాయ చట్టంలో విధించిన నియమ, నిబంధనలను అనుసరించి గత నాలుగు సంవత్సరాలుగా దేవాలయాల ఆదాయం నుండి వసూలుచేసిన సర్వశ్రేయో నిధి ఎంత ? ఆ వివరాలు ఏమిటి ?

ఆ. శిధిలావస్థలో ఉన్న దేవాలయాలు, తక్కువ ఆదాయం గల దేవాలయాలకు సదరు సర్వశ్రేయో నిధి నుండి మంజూరుచేసిన మొత్తాల వివరాలు ఏమిటి ?

ఇ	గత నాలుగు సంవత్సరాలలో పునర్నిర్మించడానికి అనుమతినిచ్చిన దేవాలయాల సంఖ్య ఎంత ? అందుకు ఖర్చుచేసిన వ్యయం వివరాలు ఏమిటి ?

ఈ	వసూలుచేయవలసిన నిధులు ఏమైనా వున్నాయా ? అయితే ఆ వివరాలు ఏమిటి ?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ జె . రత్నాకర రావు ):**

అ	గత నాలుగు సంవత్సరాలలో రు .22 .00 కోట్ల మొత్తాన్ని వసూలు చేయడమయింది .

ఆ & ఇ 399 దేవాలయాల నవీకరణ కోసం రు .36 .00 కోట్లను మంజూరు చేయడమయింది . ఆ మొత్తం నుండి రు .13 .00 కోట్లను ఖర్చు చేయడమయింది .

ఈ	రు . 12 . 4 కోట్ల మొత్తాన్ని ఇంకా వసూలు చేయవలసి ఉంది .

శ్రీ కె . అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, గతప్రభుత్వంలో దేవాలయాల నిర్మాణానికి ఈ సిజిఎఫ్ నుండి భారీస్థాయిలో నిధులు విడుదల అయిన విషయం ఒకసారి సభదృష్టికి తెస్తున్నాను . ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలయింది . మంత్రిగారి సమాధానంలో రు . 22 కోట్లు మాత్రమే సిజిఎఫ్ కు రిలీజ్ చేశామని అన్నారు . అది కూడా అన్ని ప్రాంతాలకు ఇవ్వలేదు . వారికి కావలసిన వారికి, ముఖ్యమంత్రిగారి కడప జిల్లాలో పులివెందుల నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇచ్చారు తప్ప దేవుడి విషయంలో కూడా ఇంత పక్షపాత ధోరణి అవలంబించడం ప్రభుత్వానికి మంచిది కాదు . గతంలో ఎవరు అడిగినా ప్రభుత్వం నుండి వారు ఇంత మొత్తం ప్రభుత్వానికి చెల్లిస్తాము అంటే వెంటనే మంజూరు ఇచ్చిన పరిస్థితి ఉంది . మంత్రిగారు చెప్పినా, ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లినా కూడా ఇచ్చే పరిస్థితి లేదు . కేవలం కడప జిల్లాలో వారి నియోజకవర్గానికి తప్ప ఇంకొక దగ్గర ఈ పరిస్థితి లేదు . ఇంతవరకు రాష్ట్రం మొత్తం మీద ఎన్ని దేవాలయాల గురించి ప్రజల నుండి కంట్రిబ్యూషన్ మీ దగ్గరకు వచ్చింది ? ఎన్నింటికి మంజూరు చేశారు ? మంజూరు చేయకపోతే ఎన్ని రోజులలో మంజూరు చేసి నిర్మాణం చేయాలని అనుకుంటున్నారు ? గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మధ్యకాలంలో టిటిడి నుండి చాలా డబ్బులు డైవర్ట్ చేయడం జరిగింది . ఇంతవరకు టిటిడి నుండి ఈ సిజిఎఫ్ క్రింద ఏమన్నా నిధులు మళ్లించారా ? ఏ టెంపుల్‌కు ఆ నిధులు మళ్లించారనేది మంత్రిగారు చెప్పాలని అడుగుతున్నాను .

శ్రీమతి పి . అరుణ : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఈ నాలుగు సంవత్సరాలలో రు . 22 కోట్లు ఇచ్చామని చెప్పారు . పాత దేవాలయాలు ఏవయితే ఉన్నాయో వాటికి నిధులు ఎక్కడా మంజూరు చేయలేదు . అర్చక సంఘాలు డబ్బులు సరిపోవడంలేదు, చాలా ఇబ్బంది పడుతున్నాము, ధూపదీప నైవేద్యాలకు సరిపోవడంలేదనీ, వారిక కనీస సదుపాయాలు లేవని రిప్రజెంటేషన్ చేయడం జరిగింది . తెలుగుదేశం ప్రభుత్వంలో మేము కూడా శాసనసభ్యులముగా ఉన్నపుడు చాలా టెంపుల్స్‌కు ఆమోదించుకునే పరిస్థితి ఉండేది . ఈ రోజు రిప్రజెంటేషన్ ఇచ్చి నాలుగు సంవత్సరాలయినా కూడా ఒక్క టెంపుల్‌కు కూడా నిధులు మంజూరు చేయలేదు . ముఖ్యమంత్రిగారి పులివెందులకు తప్పించి ఎక్కడా కూడా లేవు .

శ్రీ జె . రత్నాకర రావు ః అధ్యక్షా, సిజిఎఫ్ దేవాలయాల నుండి 3 శాతం తీసుకుని, పార్షియల్‌గా కానీ, కొత్తగా నిర్మించే దేవాలయాలకు ఈ ఫండ్ నుండి 20, 40 శాతం గా ఇచ్చే సంప్రదాయం ఉంది . గత ప్రభుత్వం నుండి మా ప్రభుత్వం వచ్చేవరకు రు . 40 కోట్లు సిజిఎఫ్ నుండి ఇవ్వాలన్సిన డబ్బు బకాయి ఉంది . మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంకొక రు . 33 కోట్లు సిజిఎఫ్ వచ్చింది . దాదాపు రు . 73 కోట్లు సిజిఎఫ్ ఇవ్వాల్సిన డబ్బు ఉంది . దేవాలయాలు నుండి ఏదయితే 3 శాతం రావలసి ఉందో అది రు . 12 కోట్ల వరకు బకాయి ఉంది .
ఉ.8.50

ఎవరికి వ్రాసినా, అక్కడ వుండే అధ్యక్షుడు, అక్కడ వుంటే ట్రస్ట్ బోర్డు చైర్మన్, రేపు ఇస్తాము, ఎల్లుండి ఇస్తాము అని చెబుతున్నారు. ఇదే కాకుండా నేను అప్లికేషన్ ఇస్తూనే శాంక్షన్ చేసాననే మాట చెబుతున్నారు. నేను దేవాదాయ శాఖా మంత్రిగా నిజమైన మాట చెబుతున్నాను. మా ఊళ్లో రామాలయం కట్టాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు రు.2.40 లక్షలు కట్టి సుమారు 3 సంవత్సరాలు తిరిగిన తరువాత, మా గవర్నమెంట్ వచ్చిన తరువాత, నేను మంత్రి కావడానికి 3, 4 నెలలు ముందర వరకూ తిరిగితే మాకు సిజిఎఫ్ వచ్చింది.

పరిస్థితి ఏమిటంటే, కోరేవాళ్లు చాలా మంది వున్నారు, వున్న డబ్బు చాలా తక్కువ. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన డబ్బు మళ్లిస్తున్నామని అన్నారు. వారు వేరే క్వశ్చన్ వేస్తే నేను సమాధానం తెప్పించి జవాబు చెబుతాను. ఇంతకు ముందు ప్రభుత్వ హయాంలో ఎక్కడైనా ఒక చిన్న దేవాలయం కట్టుకోవాలంటే ఒక టైప్ డిజైన్ ఇచ్చి, రు.50000 ఇచ్చే స్కీమ్ వుండేది. మేము వచ్చిన తరువాత దానిని రు.1.00 లక్షకు పెంచాము. ఎవరైనా వస్తే కాన్‌స్టిట్యుయెన్సీ కోటా నుంచి ఇచ్చే ఆలోచన కూడా వుంది. వచ్చిన వారికి ఏదో ఒకటి ఇవ్వాలనే ఆలోచనలో వున్నాము. తప్పకుండా కొద్దో గొప్పో సహాయం చేస్తాము.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట): అధ్యక్షా, ఈ 4 సంవత్సరాలలో సిజిఎఫ్ నిధుల నుంచి ఎంత రిలీజ్ చేసారో, నియోజకవర్గాల వారీగా చెప్పమనండి. అదే విధంగా ఈ 4 సంవత్సరాల నుంచీ టెంపుల్ కట్టాలని డిపాజిట్ చేసిన మొత్తం ఎంత ? ఎన్ని మంజూరు చేసారు ? గత ప్రభుత్వంలో 20 శాతం డిపాజిట్ చేస్తే సీనియారిటీ ప్రకారం వారు మంజూరు చేసేవారు. మీరు ఎవరికి ఇచ్చారు ? పులివెందులకు, మీ నియోజకవర్గంలో ఇంపార్టెన్స్ వున్న చోట్ల ఇస్తున్నారనే విమర్శ వుంది. అది వాస్తవమా, కాదా ?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ): అధ్యక్షా, తిరుపతి తరువాత విజయవాడలో వున్న కనకదుర్గమ్మ దేవాలయం చాలా ముఖ్యమైనది. ఆ దేవాలయానికి చెందిన నిధులను వారి ఇష్టం వచ్చినట్లుగా మళ్లిస్తున్నారు. కనకదుర్గమ్మ దేవాలయానికి సంబంధించిన నిధులను రాష్ట్రంలో ఏ దేవాలయానికి ఎంతెంత ఇచ్చారనే వివరాలను చెప్పాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా భవానీ దీక్షల సందర్భంగా ఏడుగురు చనిపోయారు. మంత్రి గారు స్వయంగా కనకదుర్గమ్మ గుడికి వచ్చారు. సుబ్బారావు గారితో ఒక కమిటీని వేసారు, జాయింట్ కలెక్టర్ గారు విచారణ జరిపారు, పోలీసులు విచారణ జరిపారు. కాని ఏ రిపోర్టూ రాలేదు. మొన్న శివరాత్రి నాడు భక్తుల మీద లాఠీఛార్జ్ జరిగింది. మంత్రి గారిని కనకదుర్గమ్మ దేవాలయం గురించి పట్టించుకోమని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు : అధ్యక్షా, ఏ నియోజకవర్గానికి ఎంతెంత ఇచ్చారని అడిగారు, ఎంత సిజిఎఫ్ కట్టారని కూడా వారు వివరాలు అడిగారు. అది చాలా పెద్ద లిస్టు. అది నేను తెప్పించుకుని ఇస్తాను. వారు చెప్పినట్లుగా నియోజక వర్గాల వారీగా ఆ వివరాలను ఇస్తాను. విజయవాడ టెంపుల్ నుంచి డైవర్ట్ చేసారని అన్నారు. నేనైతే చేయలేదు, ఎక్కడా ఇవ్వలేదు. భవానీ దీక్షల సందర్భంగా అక్కడ దుర్ఘటన జరిగినపుడు నేను కరీంనగర్ జిల్లాలో వున్నాను. విషయం తెలిసిన వెంటనే నేను ఇమ్మీడియట్‌గా వెళ్లాను. అక్కడ గాయపడి ఆసుపత్రిలో వున్న పేషెంట్లకు ఒక్కొక్కరికి రు.10000 చొప్పున ఇచ్చాము, చనిపోయిన వారికి రు.1.5 లక్షల మొత్తాన్ని ఇళ్లకు తీసుకెళ్లి ఇచ్చాము. అక్కడ వున్న దేవాలయ కమిటీని రద్దు చేయడం జరిగింది. ఎంక్వైరీ కమిటీని సుబ్బారావు గారితోను, జె.సి. గారితోను వేయడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటాము.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అది చాలా పెద్ద లిస్టు, మీకు పంపిస్తానని చెప్పారు కదా.

( తిరిగి అంతరాయం )

He said he will circulate the copy.

శ్రీ జె. రత్నాకర రావు : రు. 73 కోట్లకు సంబంధించిన లిస్ట్ చాలా పెద్ద లిస్ట్. వారు నియోజక వర్గం వారీగా వివరాలను అడిగారు, తప్పకుండా పంపిస్తాను, మేము ఎక్కడా ఎటువంటి విచక్షణా చూపించలేదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Dayakara Rao garu, you will be provided with the list. Kindly cooperate.

( తిరిగి అంతరాయం )

చాలా క్లియర్‌గా, అడక్వేట్‌గా చెప్పారు. రు.73 కోట్ల నిధులకు సంబంధించిన లిస్ట్‌ను మీకు ప్రొవైడ్ చేస్తామని చెప్పారు. మొత్తం 294 నియోజక వర్గాల లిస్టు మీకు ఇస్తామని చెప్పారు కదా.

( తిరిగి అంతరాయం )

అది ఇస్తానని చెప్పారు. Don't dispute it. He said he will give you the information. ఆయన సమాచారం ఇస్తానని చెప్పిన తరువాత మీకు అభ్యంతరం ఏముంది ? You kindly understand and co-operate.

( తిరిగి అంతరాయవం )

## గాజువాక పురపాలక సంఘానికి రావలసిన వృత్తి పన్ను బకాయిలు

ప్రశ్న నెం.163(9455)

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి(పెందుర్తి) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) విశాఖపట్నం జిల్లాలో గాజువాక మునిసిపాలిటీకి ప్రభుత్వం నుండి అందవలసి వున్న వృత్తి పన్ను బకాయిలు పేరుకుపోతున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, సదరు మునిసిపాలిటీకి అందవలసి వున్న బకాయిల మొత్తం ఎంత ?

(ఇ) సదరు బకాయిలను గాజువాక మునిసిపాలిటీకి ఎప్పటిలోగా జమ చేస్తారు ?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు )ః**

(అ) అవునండి

(ఆ) గాజువాక మునిసిపాలిటీకి రు.26,76,31,660 మొత్తం బకాయి వుంది.

(ఇ) ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనమై ఇదివరకటి గాజువాక మునిసిపాలిటీకి చెల్లించాల్సిన వృత్తిపన్ను బకాయిల నిమిత్తం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌కు ఆ మొత్తాన్ని సర్దుబాటు చేసేందుకు చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి ః అధ్యక్షా, గాజువాక మునిసిపాలిటీకి సుమారు రు.100 కోట్లు రావలసి వుంది. ఆ పురపాలక సంఘ పరిధిలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, బిహెచ్‌పివి వంటి మేజర్ ఇండస్ట్రీలు వున్నాయి. ప్రభుత్వం చెల్లించవలసిన ప్రొఫెషనల్ టాక్స్‌ను పూర్తి స్థాయిలో చెల్లించలేదు. అదృష్టవశాత్తు గాజువాక పురపాలక సంఘాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం జరిగింది.

ాజువాక పురపాలక సంఘంలో పెద్ద పెద్ద ఇండస్ట్రీలు వుండడం వల్ల ఆదాయం పెరగకపోయిన పరిస్థితి వుంది. అక్కడ వున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ బడ్జెట్ గ్రాస్ మీద 2 శాతం చెల్లించింది. అందులో 1 శాతం నేరుగా కార్పొరేషన్‌కు ఇవ్వడానికి, 1 శాతం కార్పొరేషన్ మరియు పోర్ట్ ట్రస్ట్ కలిపి వర్క్ చేయడానికి అగ్రిమెంట్ వుంది. ఆ ప్రకారంగా రు.100 కోట్లు గాజువాక మునిసిపాలిటీకి, అంటే కార్పొరేషన్‌కు రావలసి వుంది. అసలు బకాయిలు రు.26 కోట్లు అనేది ఏ విధంగా అరైవ్ అయ్యారు, ఎప్పటి వరకూ వసూలు చేసారు, ఇంకా వసూలు చేయవలసింది ఎంత? వసూలు చేసిన మొత్తం పురపాలక సంఘానికి జమ చేసారా ?

ఉ.9.00

అధ్యక్షా, ఈ పురపాలక సంఘాలకు, స్థానిక సంస్థలకు ప్రొఫెషనల్ ట్యాక్స్ వసూలు చేసే అధికారం ఉందా? గతంలో వసూలు చేసిన అమౌంట్ పురపాలక సంఘాలు చెల్లించారా, ఎంత అమౌంట్ చెల్లించారు?

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఇందాకే మనవిచేసాను. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమై ఇదివరకటి గాజువాక మున్సిపాలిటికి చెల్లించవలసిన వృత్తి పన్ను, బకాయిల నిమిత్తం గ్రేటర్

విశాఖపట్నం మున్సిపలు కార్పొరేషన్‌కు ఆ మొత్తాని సర్దుబాటు చేసేందుకు చర్యలు తీసుకోవడమవుతున్నది. కానీ వారికి ఇవ్వవలసిన డబ్బు వృత్తి పన్ను మాత్రమే. వారు చెప్పింది ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్, వృత్తి పన్ను కలిపి అంత ఉండవచ్చు. వృత్తి పన్ను మీద మాత్రమే ఈ ప్రశ్న వేశారు కాబట్టి వృత్తి పన్నుకి సంబంధించి రు.26,76,31,660 మొత్తం బకాయి ఉంది. దీనికి గతంలో వసూలు చేసినప్పుడు రు.11 కోట్లు ఈ గాజువాక మున్సిపాలిటికి జమ చేయడం జరిగింది. ఇప్పుడు రావలసిన బకాయి ప్రభుత్వం దగ్గర ఉంది. కానీ, బకాయి అంటే వృత్తి పన్ను కట్టే వారి దగ్గర లేదు. ఇది కూడా త్వరలో వసూలు చేసి మున్సిపాలిటికి జమ చేయడానికి మా శాఖ చర్యలు తీసికుంటుంది. త్వరగా ఆ మిగతా డబ్బులు రు.26 కోట్ల చిల్లర వారికి జమ చేయడం జరుగుతుంది.

శ్రీ టి.గురుమూర్తి రెడ్డిః రు.11 కోట్లు చెల్లించారన్నారు, ఎప్పుడు చెల్లించారు? ఎప్పుడు చెల్లించారు. రు.26 కోట్ల చిల్లర ఎప్పటివరకూ బ్యాలెన్స్ ఉంది. ఏమయినా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లాగా డైరెక్ట్‌గా రెండు శాతం ఇచ్చే అవకాశం ఉందా? లేదా? ఈ పరిస్థితుల నుండి స్థానిక సంస్థలు వసూలు చేసుకునే అవకాశం ఉందా?

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, వారు జమ కట్టింది రు.11.96 కోట్ల చిల్లర తేదీ నా వద్ద లేదు. తరువాత వారికి తేదీ తెలియచేస్తాను. మా డిపార్ట్‌మెంట్ సమాచారం ప్రకారంగా 1990-91లో జమ కట్టారు. మిగతాది అతి త్వరలో జమ చేయడానికి చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు మార్చ్ 11వ తేది. హనుమంతరావుగారూ మీ పుట్టిన రోజు. సభ తరఫున మీకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ 1990-91లో రు.11 కోట్లు జమ చేశారన్నారు. అసలు మున్సిపాలిటి ఏర్పడింది 1992లో, ఎలా జమచేస్తారు?

శ్రీ కోనేరు రంగారావుః 1990-91 నుండి 2005 వరకూ జమ చేశాము.

## రాష్ట్రంలో విషజ్వరాలు

ప్రశ్న నెంః164 (9388)

సర్వశ్రీ/శ్రీమతి సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) నాగం జనార్ధన రెడ్డి(నాగర్‌కర్నూల్) సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), కె. కళా వెంకటరావు (వునుకూరు), సిహెచ్. బాబు రమేష్ (ఎల్లవరం), పడాల అరుణ (గజపతినగరం), జి. సాయన్న (సికిందరాబాద్ కంటోన్మెంట్), ఎ. శ్రీదేవి (అసీఫాబాద్) - గౌ.న ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో పారిశుధ్యం లోపం దృష్ట్యా ప్రజలు విష జ్వరాలతో మరణిస్తున్న విషయం వాస్తవమేనా

ఆ) గత నాలుగు సంవత్సరాలలో విష జ్వరాల వల్ల మరణించిన వ్యక్తుల సంఖ్య ఎంత

ఇ) డాక్టర్లు, మందుల కొరత మూలంగా సకాలంలో చికిత్స పొందలేకపోతున్నందున అనేక మంది వ్యక్తులు మరణిస్తున్న విషయం వాస్తవమేనా?
ఈ) ప్రజలకు మంచి వైద్య సేవలను అందించడం కోసం వైద్య రంగం ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రిగారు(శ్రీ ఎస్. చంద్రశేఖర్ ):**

అ) లేదండి
ఆ) విష జ్వరాల మూలంగా 23 మరణాలు సంభవించాయి
ఇ) లేదండి
ఈ) డాక్టర్ల ఖాళీలను భర్తీ చేయడమయింది. రాష్ట్ర, జోనల్, జిల్లా స్థాయిలో ఇతర పారా వైద్య సిబ్బందిని భర్తీ చేయడమవుతున్నది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులకు చాలినంత మందులను అందించడమయింది. అంటు వ్యాధులను నిరోధించడానికి మందులను అన్ని జిల్లాలకు పంపిణీ చేయడమయింది.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రతి గ్రామ పంచాయితీకి రూ 10,000 చొప్పున గ్రామ పారిశుద్ధ్యం కమిటీకి నిధులను విడుదల చేయడమయింది.

డా.సిహెచ్. సత్యనారాయణమూర్తి: విష జ్వరాలకు సంబంధించి 23 మరణాలు సంభవించాయన్నారు. చాలా హాస్టళ్లలో విష జ్వరాలు వచ్చాయని విన్నాము. అది ఎంతవరకూ ఉందో చెప్పాలని కోరుతున్నాను. ఫీవర్ హాస్పటల్‌లో వైరల్ ఫివర్ ఎక్కువగా వస్తోంది కాబట్టి ల్యాబ్ పెట్టాలనుకున్నాము. శంఖుస్థాపన అయింది. పనులు జరుగుతున్నాయి ఎప్పుడు పూర్తి కావాలి. అది ఏ స్టేజ్‌లో ఉంది ఎంత నిధులు మం జూరు చేశారు? (2) ప్రతీ జిల్లాలో మలేరియా సబ్ యూనిట్స్ ఉన్నాయి ఇంచుమించు ఒక చోట డాక్టర్లున్నా వారికి టిఏ బిల్లు చెల్లించలేదు. రు.1.00 లక్ష నుండి రు.1.50 లక్షల వరకూ బకాయిలు ఉన్నాయని విన్నాము. అది నిజమా? పారిశుద్ధ్యం సరిగ్గా లేకపోవడం వల్ల చాలా వరకు విష జ్వరాలు వచ్చేందుకు అవకాశం ఉంది మన దగ్గర స్కావెంజర్స్ ఉన్నా మేనేజ్ చేసుకోవడం లేదు. దానికిగాను సరైన ప్రణాళిక పెట్టుకుంటే బాగుంటుంది. ఆ విధంగా ప్రభుత్వం యోచిస్తుందా? కొన్ని నీటి గుంటలలో గంబోజియా చేపలు వేస్తే విష జ్వరాలు తగ్గే అవకాశం ఉంది. ఇన్‌ఫెక్షన్స్ వ్యాపించవుఅని విన్నాము. ఎంతవరకూ చేశారు? ఫిక్స్‌డ్ డే క్లీనిక్ పెట్టామన్నారు. దీని వల్ల గిరిజనులను రెగ్యులర్‌గా చూడడానికి ఏమయినా ఉపయోగపడుతుందా? నెలకు ఒకసారి అయినా వెళ్లడం జరుగుతుంది. అలా కండక్ట్ చేయాలంటే ఇబ్బంది ఉంది. వారికి ఏమయినా ఉపయోగం ఉంటుందా? గిరిజనులు దాదాపు 35 లక్షలకు పైగా ఉన్నారు. అది తెలపవలసిందిగా కోరుతున్నాను. ఇక ఖమ్మం జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులు 13 మంది విష జ్వరాలతో చనిపోయారు. దాని మీద నోట్ ఏమైనా వచ్చిందా? గిరిజన ప్రాంతాల్లో చాలా చోట్ల డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ లేరు. భర్తీ చేయడం కష్టం కాదు. క్వాలిఫైడ్ చాలా మంది ఉన్నారు. వారికి స్పెషల్ ఇన్సెంటివ్ ఇస్తే, తప్పకుండా వారు వచ్చి చేరుతారు. దాని గురించి ఆలోచిస్తున్నారా? హాస్టల్స్‌లో క్రితం సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మరణాలు తగ్గాయి, అందుకు నేను అభినందిస్తున్నాను. రెగ్యులర్ క్లీనిక్ ఆడిట్ పెడితే బాగుంటుంది. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో, పిహెచ్‌సి లెవెల్‌లో, కమ్యూనిటి హాస్టల్ లెవెల్‌లో,

స్టేట్ లెవెల్‌లో రెగ్యులర్‌గా జరిగితే తప్పకుండా ఈ మరణాలను నివారించవచ్చు. క్లినికల్ ఆడిట్ ఏమయినా ఆలోచిస్తున్నారా? మలేరియా రాకుండా ఉండేందుకుగాను అంటే వచ్చిన తరువాత మలేరియా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. అలాకాకుండా రాకుండా ఉండడానికి ప్రతి 15 రోజులకు రాకుండా ఉండడానికి ట్యాబ్‌లెట్స్ ఇస్తే కాపాడవచ్చు. చాలా తక్కువ ఖర్చు అవుతుంది. ఆ విషయంగా ఆలోచిస్తే బాగుంటుంది. ఈ విషయాలన్నింటి మీద మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్ః విష జ్వరాలు రాకుండా నివృత్తి చర్యలు ఈ విధంగా తీసుకుంటున్నాము. జిల్లా గ్రామ స్థాయిలో వ్యాధుల వారీగా కార్యచరణ ప్రణాళిక ముందస్తుగా తయారుచేసి వ్యాధి నివృత్తిని సమర్ధవంతంగా తగ్గించడం జరిగింది.

**ఉ. 9.10**

ప్రతి గ్రామంలో జ్వర బాధితులందరికీ రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్థారించి చికిత్సలు చేయడం జరుగుతుంది. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దానితో పాటు ante larvel spraying, vaccination చేయడం జరుగుతుంది. ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాల్లో మెడికల్‌క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. 3828 జ్వర చికిత్స కేంద్రాలు, 5480 మందుల పంపిణీ కేంద్రాల ద్వారా జ్వర బాధితులకు సకాలంలో చికిత్స, మందులు అందేవిధంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. అదే కాకుండా ప్రతి ఆదివారం ante larvel operation నిర్వహించడం జరుగుతుంది. 21 జిల్లాలలో మొదటివిడతగా indoor restodial spray చేయడం జరిగింది. 18 జిల్లాలలో రెండవ విడత కూడా పూర్తవుతున్నది. గిరిజన ప్రాంతాల్లో BPL కుటుంబాలకు 3.5 లక్షల దోమతెరలు సరఫరా చేయడం జరిగింది. సభ్యులడిగినట్లు 21.67 లక్షల గంభీషియా చేపలను సరఫరా చేయడం జరిగింది. IEC కార్యక్రమాలను కూడా అన్ని ప్రాంతాల్లో చేయడం జరిగింది. జిల్లాలవారీగా సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మెదడువాపు వ్యాధికి సంబంధించి 14 లక్షల JEU వ్యాక్సీన్ 12 ఎపిడిమిక్ జిల్లాలలో 6.20 లక్షల మంది పిల్లలకు ఇవ్వడం జరిగింది. అదే కాకుండా కేంద్ర ప్రభుత్వ సహాయంతో వరంగల్ జిల్లాలో 8.5 లక్షల చిన్నపిల్లలకు వ్యాక్సీన్ ఇవ్వడం జరిగింది. JEU డయాగ్నస్టిక్ కిట్స్ సరఫరా చేయడం జరిగింది. అదేవిధంగా డెంగీకి సంబంధించి IPM ను ప్రధాన లేబరేటరీగా గుర్తించడం జరిగింది. 104 డెంగీ కిట్స్‌ను, 14 చికున్ గున్యా కిట్స్‌ను బోధనాసుపత్రులకు, వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులకు పంపించడం జరిగింది. 57 వైద్య ఆసుపత్రులకు ఎలీషా రీడర్స్ సరఫరా చేయడం జరిగింది. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు, టీచింగ్ ఆసుపత్రులకు ప్రత్యేకంగా డెంగీ, చికున్ గున్యా వార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. సభ్యులుకోరినట్లు ఫీవర్ ఆసుపత్రిలో వైరాలజీ లేబరేటరి పూర్తయ్యే దశకు చేరుకుంది కాబట్టి దానిని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుంది. ఆదిలాబాదు జిల్లాలోని హాస్టళ్లలో ట్రైబల్‌స్టూడెంట్స్‌కు జ్వరాలొచ్చినప్పుడు ఇళ్లకు పంపవద్దని ఉత్తర్వులివ్వడం జరిగింది. రానున్న కాలంలో అన్ని ట్రైబల్ హాస్టళ్లలోనూ దోమతెరలు సరఫరా చేయడం జరుగుతుందని సవినయంగా తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, ఈ హౌస్‌లో ఆరోగ్య శాఖామంత్రి గారు తప్పుడు సమాధానం ఇవ్వడం బాధాకరం. మేమడిగిన క్వశ్చనేమిటంటే గత నాలుగు సంవత్సరాలలో విషజ్వరాల బారినపడి చనిపోయిన వారి సంఖ్య ఎంత అంటే కేవలం 23 మంది అన్నారు. ఇవ్వాళ మనం రికార్డులు చూస్తే ఒక్క విశాఖపట్నం జిల్లాలోని ఏజన్సీ ప్రాంతంలో 1100 మంది గిరిజనులు మలేరియా వంటి విషజ్వరాలతో

చనిపోయారని రికార్డులు చెబుతున్నాయి. మంత్రి గారు తప్పుడు సమాధానంతో సభను తప్పు దోవ పట్టించడం బాధ్యతారాహిత్యమని నాకనిపిస్తున్నది. 2006లో కోటిన్నరమంది విషజ్వరాల బారినపడినట్లు రిపోర్టులు తెలియజేస్తున్నాయి. అదేవిధంగా మూడు లక్షల మంది మలేరియా, డెంగీ బారిన పడి చనిపోయినట్లు అధికారిక రిపోర్టులున్నాయి. అదేవిధంగా చికున్‌గున్యావల్ల 551 మంది మరణించారు. రికార్డులు ఈవిధంగా వుంటే మంత్రి గారు మేము అన్నీ సరఫరా చేశాము, అన్ని చర్యలూ తీసుకున్నాము అని సమాధానం చెప్పడం మంచిది కాదు. రెండు సంవత్సరాల వరకు ఈ శాఖకు మంత్రి గారే లేరు. ఆ తరువాత ముఖ్యమంత్రి గారు దీనిని మూడు శాఖలుగా విభజించి ముగ్గురు మంత్రులకు ఉపాధి కల్పించారు. ముగ్గురు మంత్రుల మధ్య సమన్వయ లోపం వల్ల గిరిజనులు విషజ్వరాల బారిన పడి అధిక సంఖ్యలో మరణిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల.........(మైకు కట్ అయింది)

మిస్టర్ స్పీకర్ః అయ్యన్నపాత్రుడు గారూ, ఇదిక్వశ్చనవర్...... మీరు అడగాల్సిన ప్రశ్నలు సూటిగా అడగండి........ మీరు మీ ప్రశ్నను సూటిగా అడిగి త్వరగా కంప్లీట్‌చేయండి.........

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, అధికారిక రికార్డులు చూసినట్లయితే ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం అర్థమవుతుంది. ఆసుపత్రుల్లో నమోదైన కేసుల సంఖ్య ఒకసారి చూసినట్లయితే డయేరియా వల్ల 720 మంది, అతిసార వ్యాధి వల్ల 840 మంది, కామెర్ల మూలంగా 13 వేల మంది, మలేరియా మూలంగా 1810 మంది, డెంగీ వల్ల వంద మంది చనిపోయారు. నీలోఫర్ ఆసుపత్రిలో చూసుకుంటే గత జనవరి,ఫిబ్రవరి నెలల్లో కొన్ని వందల మంది మరణించారు. కాని మంత్రి గారు మేం అన్నీ చేస్తున్నాం, ఎన్నో నిధులిస్తున్నాం, ఎన్నో మందులిస్తున్నాం అంటే ఎక్కడ ఇస్తున్నారు?

MR. SPEAKER : Will you please sit down. You see, you have given some information. Let the Minister respond to it. I will come back to you again.

శ్రీ సిహెచ్.బాబు రమేశ్ః స్పీకర్ సార్, మంత్రి గారు సమాధానం చెబుతూ ఏజన్సీ ప్రాంతాల్లో కాని, బైటి ప్రాంతాల్లో కాని దోమ తెరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎక్కడ పంపిణీ చేశారో తెలియదు. లోతట్టు ప్రాంతాల్లో అయితే పంపిణీ జరగలేదు. ఇంతవరకు ఏజన్సీ ప్రాంతాల్లో తరచుగా గిరిజనుల మరణాలు యధేచ్చగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లోని PHCలకు కాని CHCలకు కాని తగిన సంఖ్యలో డాక్టర్లు లేకపోవటం చేత, కేవలం ఒక్క డాక్టరే రెండు మూడు పిహెచ్‌సిలకు ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్న పరిస్థితి వుంది. అట్లాగే ANMపోస్టులు చాలా ఖాళీగా వున్నందువల్ల కూడా ఒక్క ANM మూడు, నాలుగు పంచాయతీలకు పని చేయటం జరుగుతున్నది. ఏజన్సీ ప్రాంతాల్లో తరచూ విషజ్వరాలు, మలేరియా, డెంగీ, చికున్‌గున్యా తదితర వ్యాధులు ప్రబలుతున్నా సరైన వైద్య సౌకర్యాలు లేవు. అట్లాగే ఏజన్సీ ప్రాంతాలలోని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కూడా లేవు. ఒక్కొక్క సిహెచ్‌సిలో 12 మంది చొప్పున, పిహెచ్‌సిలో 7 మంది చొప్పున డాక్టర్లు వుండవలసినప్పటికీ డాక్టర్ల కొరత వల్ల ఎక్కడ కూడా ఒక్కరో ఇద్దరో డాక్టర్లు మాత్రమే వుంటున్నారు. ఆ డాక్టర్లు కూడా సక్రమంగా సకాలంలో విధులకు రాకపోవటం వల్ల అత్యవసర సమయాల్లో రోగులను వంద, 200 కిలోమీటర్ల దూరంలో వున్న జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయటం జరుగుతున్నది. వారికి సరియైన అంబులెన్స్ సదుపాయాలు లేకపోటం వల్ల చాలామంది చనిపోతున్నారు. అయినా ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవటం లేదు. మరొక ముఖ్య విషయం ఏజన్సీ ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాలలోని సిహెచ్‌సి, పిహెచ్‌సిల నుండి అత్యవసర పరిస్థితులలో రోగులను తరలించాలంటే అంబులెన్స్ సదుపాయం అవసరం. కొన్ని చోట్ల అంబులెన్స్‌లున్నా వాటికి ఫ్యూయల్ ఛార్జీలు, మెయింటెనెన్స్ ఛార్జీలు ఇవ్వటం లేదు.

ఏజన్సీ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవటం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయి.(మైకు కట్ అయింది)

మిస్టర్ స్పీకర్‌ః మీరు ఉపన్యాసాలిస్తానంటే కుదరదు........ మీరు అంబులెన్స్ సౌకర్యం, మౌలిక సదుపాయాల గురించి అడిగారు. మినిస్టర్‌గారు దాని గురించి చెబుతారు లెండి.

ఉ. 9.20

శ్రీమతి ఎ. శ్రీదేవి ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ఏజన్సీ ప్రాంతాలలో ఈ వ్యాధుల మూలంగా మరణాలు లేవని చెబుతున్నారు. ఆదిలాబాదు జిల్లాలో ఏజన్సీ ప్రాంతంలో మూడు వందల మంది చనిపోవడం జరిగింది. ఆ సందర్భంగా మినిష్టర్స్ బృందాలుగా రావడం, ముఖ్యమంత్రిగారు అక్కడికి రావడం జరిగింది. కానీ మంత్రిగారు సమాధానం ఆవిధంగా చెప్పడం చాలా బాధాకరం . ఉట్నూరు ఏజన్సీ ప్రాంతంలో గానీ, ఆదిలాబాదు జిల్లా మిగతా ప్రాంతాలలో గానీ విషజ్వరాలు అధికంగా వున్నాయి. అక్కడ మెడి కల్ క్యాంపులు నిర్వహించలేదు, డాక్టర్స్, మందుల కొరత ఎక్కువగా వుంది. ప్రతి డిడిఆర్‌సి మీటింగులో ఈ విషయాలపై మేము అడగడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం . ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించకపోవడం చాలా దురదృష్టకరం . అక్కడ అవగాహన సద స్సులు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. సియం గారు రావడం హామీల ఇవ్వడం, క్యాంపులు ఏర్పాటు చేస్తామని కూడా చెప్పడం జరిగింది. అయితే ఏవీ కూడా అమలుకు నోచుకోలేదు, చెప్పినవన్నీ అప్పటివరకే వాస్తవమా? ఏజన్సీ ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా ఏవైనా ప్రయత్నాలు చేస్తారా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రకంగా నిర్లక్ష్యం వహించకుండా, ఏజన్సీ ప్రాంతంలో డాక్టర్స్‌ను నియమించి, అవసర మైన మందులు సరఫరా చేసి, అవసరమైన వైద్య సదుపాయాలన్నీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు ః అధ్యక్షా, ఈ విష జ్వరాలన్నవి నిన్న, మొన్నటి నుంచి వస్తున్నవి కాదు. చాలా కాలం నుంచి వస్తున్నవే. సత్యనారాయణ మూర్తిగారు చెప్పినట్లు , గతంలో కంటే ఇప్పుడు కొంచెం తగ్గుముఖం పట్టిన మాట నిజమే. అయితే ఈ విష జ్వరాలు వచ్చినపుడు మనమందరమూ మెడికల్ అండ్ హెల్త్ డిపార్టు మెంట్ మీదే పడుతున్నాం . రకరకాల కారణాల వల్ల రకరకాల జ్వరాలు వస్తున్నాయి. మంచినీళ్ల మూలంగా వస్తాయి, దానికి బాధ్యులెవరు? ఆర్‌డబ్ల్యుయస్ డిపార్టుమెంట్ . జ్వరం వచ్చినపుడు చికిత్స కోసం ఎక్కడికైనా వెళ్లాలంటే రోడ్డు వుండాలి, అక్కడ రోడ్లు లేవు, దానికి బాధ్యులు పిఆర్ లేదా ఆర్ అండ్ బి డిపార్టు మెంట్లు, ఒకచోట ఆర్‌డబ్ల్యుయస్, మరొక చోట ఆర్ అండ్ బి ఈవిధంగా పలు డిపార్టుమెంట్లు కారణమవు తున్నాయి. ఈ జ్వరాలన్నీ సీజనల్ జ్వరాలే. ఎక్కడ వస్తున్నాయి, ఎప్పుడు వస్తున్నాయనే విషయం డిపార్టు మెంటుకు తెలుసు . అలాంటపుడు అదనపు సిబ్బందిని ఆయా ప్రాంతాలలో సకాలంలో నియమించినట్లయితే పూర్తిగా జ్వరాలను తగ్గించడానికి అవకాశం ఉంటుంది.

హెల్త్ వర్కర్స్ విషయానికి వస్తే – ఏజన్సీ ప్రాంతంలో జన సాంద్రత తక్కువ, ఏరియా ఎక్కువ . అటు వంటి ప్రాంతాలలో ఒక్క ఎయన్‌యం విధులు నిర్వహించడం సాధ్యం కాని పని . ఇద్దరిని నియమిస్తే అది సాధ్యమవుతుంది. మైదాన ప్రాంతానికి ఏజన్సీ ప్రాంతానికి బోర్డర్‌లో ట్రైబల్ గ్రామాలు గానీ నాన్ ట్రైబల్ గ్రామాలుగానీ వున్నాయి. విశాఖపట్నం జిల్లాలో ఏజన్సీ ప్రాంతం లో తగ్గాయనుకుంటే మైదాన ప్రాంతంలో

ఎక్కువ అవుతున్నాయి. అలాంటి ప్రాంతాలలో డాక్టర్లను అప్రమత్తం చేస్తే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు . మంత్రిగారు ఒక మాట అన్నారు. హాస్టిటల్స్‌కు డాక్టర్లను, మందులను ఇస్తున్నామన్నారు. నర్సీపట్నం హెడ్ క్వార్టర్‌లో గల ఏరియా ఆసుపత్రితో సహా నా నియోజకవర్గంలో కూడా మూడు ఆసుపత్రులకు, రెండు ఆసుపత్రులకు కలిపి ఒక్కొక్క డాక్టర్ మాత్రమే ఉంటున్నారు. ఈవిధంగా ఖాళీగా వున్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తారా లేదా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యల్ . రాజారావు : ప్రభుత్వం వ్యవస్థాగత మైన మార్పుల కోసం ఆలోచించకుండా , మౌలిక సదుపాయాలు కల్పించకుండా వైద్య సదుపాయాలు అందజేయడం సాధ్యం కాదు. ఇది మేము అనుభవంతో చెబుతున్నాం . చాలా చోట్ల ప్యారా మెడికల్ సిబ్బంది కొరత వుంది. ఎయన్‌యం పోస్టులు చాలా చోట్ల ఖాళీగా వున్నాయి. సబ్‌సెంటర్ల సంఖ్య పెంచమని ఈ సభ ద్వారా గతంలో ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాం . సంబంధిత మంత్రిగారిని కూడా ఈ విషయంపై మేము కలవడం జరిగింది. కాని వాటికి సంబంధించిన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఇప్పుడు కొత్తగా పిహెచ్‌సి లను ఏర్పాటు చేశారు గానీ డాక్టర్స్ లేరక్కడ . స్టాఫ్ నర్సులు లేరు. ట్రైబల్ మహిళల కోసం విశాఖపట్నంలో బియస్‌సి నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తే స్టాఫ్ నర్సుల కొరతను అధిగమించవచ్చు . ఎందుకంటే ఆ ప్రాంతంలో వుండే ట్రైబల్ మహిళలు ఆ కోర్సులో ట్రెయినింగ్ అవుతారు, పైగా ఆ ప్రాంతీయులే కాబట్టి ఆ ప్రాంతంలోనే పని చేసే అవకాశం ఉంటుంది. కావున విశాఖపట్నంలో బియస్‌సి నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తారా లేదా?

ఇక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల విషయానికి వస్తే – విశాఖపట్నం నుంచి పాడేరుకు 110 కిలోమీటర్లు, విశాఖపట్నం నుంచి చింతపల్లికి 200 కిలోమీటర్ల దూరం వుంటుంది. అక్కడెక్కడా కూడా అనుభవం వున్న డాక్టర్లు లేరు. డిసిహెచ్ పోస్టులు కూడా భర్తీ చేయడం లేదు. సిహెచ్‌సిలో ఎవరైతే యంబిబియస్ క్వాలిఫై అయిన వారుంటున్నారో, అదే యంబిబియస్ క్వాలిఫై అయిన వాళ్లు పిహెచ్‌సి లలో కూడా వుంటున్నారు. పిహెచ్‌సి కి వచ్చిన కేసును సిహెచ్‌సి కు రెఫర్ చేస్తున్నారు, సిహె చ్‌సి లో అదే క్వాలిఫికేషన్ వున్న డాక్టర్లు వుంటారు కాబట్టి ఆ కేసును మరొక ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. అంటే వీటిల్లో వైద్యం అన్నది ఎక్కడా కూడా అందుబాటులో లేదు .

శ్రీ సంభాని చంద్రశేఖర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. అయ్యన్నపాత్రుడుగారు సభకు చాలా తప్పుడు సమాచారం ఇచ్చారు. గత సంవత్సరం మొత్తం 27707 పాజిటివ్ కేసులు వస్తే, అవన్నీ కూడా చావుకు దారి తీయవనే విషయం తమరికి తెలుసు . వారు చెబుతున్నది సభకు తప్పుడు సమాచారం ఇచ్చేదిగా వుందని సవినయంగా మనవి చేస్తున్నాను. డయోరియాకు సంబంధించిన ప్రశ్నలు కూడా గౌరవ సభ్యులు అడిగారు, కానీ ప్రస్తుత ప్రశ్న మాత్రం విష జ్వరాలకు సంబంధించింది కాబట్టి, దానికి పరిమితమై మాట్లాడవలసిన అవసరం వుంది. డయోరియాకు సంబంధించిన ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం కాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, రోగానికి ఒక ప్రశ్న వేయమంటారా? విష జ్వరాలంటే మిగతా వాటి గురించి కూడా చెప్పాలి కదా . ఏ రోగానికి ఆ ప్రశ్న వేయమంటారా? ఏమిటిది?

శ్రీ సంభాని చంద్రశేఖర్ : మస్కిటో నెట్స్ ఎక్కడెక్కడ పంచారని అడిగారు. జిల్లాల వారీగా సమాచారం వుంది నా దగ్గర . శ్రీకాకుళం - 27500, విజయనగరం - 27500, విశాఖపట్నం - 60000, తూర్పు గోదావరి -48వేలు, పశ్చిమ గోదావరి-7వేలు, ఆదిలాబాదు-66050, వరంగల్-21వేలు, ఖమ్మం -31900, గుంటూరు-4వేలు, కర్నూలు-8వేలు, మహబూబ్‌నగర్-11వేలు, కృష్ణా-4వేలు, కడప-13వేలు, ప్రకాశం -9వేలు, అనంతపూర్-8వేలు, ఈవిధంగా మొత్తం 3.55 లక్షల మస్కిటో నెట్స్‌ను పంచడం జరిగింది. ముఖ్యంగా రిక్రూట్‌మెంట్స్ గురించి అడిగారు. 1999 నుంచి 2004 వరకు వైద్యాధికారుల నియామకాలు 1450 జరిగితే, 2004 నుంచి 2008 వరకు 3077 మంది వైద్యాధికారులను నియమించడం జరిగింది. మొట్టమొదటిసారిగా 2200 మంది దంత వైద్యాధికారులను ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఈవిధంగా ఎప్పుడూ చేయలేదు. వైద్యాధికారుల్లో 200 మంది స్పెషలిస్టులు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో, 24 గంటలు పని చేసే ఆసుపత్రుల్లో వున్నారని తెలియజేస్తున్నాను. స్టాఫ్ నర్సులు 1999 నుంచి 2004 వరకు 1324 మంది వుంటే, ఇప్పుడు మేము నియమించింది 22069 మందిని. ప్యారా మెడికల్ సిబ్బంది గతంలో 901 మంది వుంటే ఇప్పుడు 1128 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. అదే విధంగా ఎయన్‌యం లు 1550 మంది వుంటే ఇప్పుడు 60570 మంది వున్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ 1999 నుంచి 2004 వరకు 8వేల మంది ట్రైబల్ ఏరియాస్‌లో వుంటే, ఇప్పుడు రాష్ట్ర మొత్తం మీద 70700 మందిని నియమించడం జరిగింది.

డ్రగ్స్ గురించి కూడా గౌరవ సభ్యులు ఒక ప్రశ్న అడిగారు. 2007-08 సంవత్సరంలో రాష్ట్ర బడ్జెటులో డ్రగ్స్‌కు సంబంధించి కేటాయించింది రూ. 145 కోట్లయితే, యన్ఆర్‌హెచ్‌యం క్రింద వచ్చింది రూ. 35 కోట్లు, మొత్తం రూ. 180 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 2008-09 లో రాష్ట్ర బడ్జెటులో ప్రతిపాదించింది దరిదాపుగా రూ. 163 కోట్లయితే, యన్ఆర్‌హెచ్‌యం క్రింద రూ. 45 కోట్లు, డియఫ్ఐడి క్రింద రూ. 15 కోట్లు, ఫిక్స్‌డ్ డే క్లినిక్ క్రింద రూ. 89 కోట్లు, మొత్తం రూ. 312 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

ఉ. 9.30

మందుల పంపిణీ వ్యవస్థను ఆధునీకీకరణ చేయడం జరుగుతుంది. మందుల కొనుగోలు విషయంలో పారదర్శకతను, పోటీని పెంచడం ద్వారా, వీలైనంత తక్కువ ధరకు మందులను కొనుగోలు చేయడం ద్వారా పి.హెచ్.సిలలో ఎక్కువ మందులను ఉంచడం జరుగుతోంది. ప్రభుత్వం వైద్య రంగానికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వడానికి, ఎక్కడ వేకెన్సీలున్నా ఫిలప్ చేస్తాము. ఇవ్వాళ 1015 డాక్టర్లను రిక్రూట్ చేసుకోవడం జరిగింది. అందరూ దరిదాపు జాయిన్ అయ్యారు. వైద్య విధాన పరిషత్తులో కూడా రిక్రూట్‌మెంట్ జరుగుతుంది. మంచి ప్రొఫెసర్స్‌ను తీసుకొచ్చి వైద్య సేవలు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే 104 ద్వారా గ్రామాలలో అందరికీ మందులిచ్చే కార్యక్రమం చేయడం జరుగుతోంది. నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఈ రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సార్ ఇది చాలా దురదృష్టకరం. రాష్ట్రంలోని విషజ్వరాల గురించి ప్రశ్నే కాకుండా, చాలా సందర్భాలలో ఇదే శాసనసభలో చర్చ జరిగింది. ఏజెన్సీ ప్రాంతాలలోని పేద ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్నారు. విషజ్వరాలతో చాలా మంది చనిపోతున్నారని ప్రచార సాధనాల ద్వారా మనకు తెలుస్తుంది. రాజకీయ పార్టీలు కూడా బృందాలుగా ఆ ప్రాంతాలకు వెళ్లి సందర్శించాయి. 1100 మందికి పైగా

చనిపోయారు, లక్షలాది మంది విషజ్వరాలతో బాధపడుతున్నారన్నా ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ డిపార్ట్‌మెంట్‌కు ముఖ్యమంత్రి గారు, ముగ్గురు మంత్రులను పెట్టారు. రేపు ఒకొక్క రోగానికి ఒకొక్క మంత్రిని పెడతారేమో తెలియదు. ప్రివెంటీవ్ మెడిసిన్స్‌ని పూర్తిగా పక్కకు పెట్టారు. రిలీఫ్ ఫండ్ ఇస్తున్నాము, ఆరోగ్య శ్రీ పథకం వర్తింపచేస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారు. వీటికోసం కోట్లాది రూపాయల డబ్బు అవుతుంది. ప్రపంచంలో ఎక్కడైనా మలేరియా వ్యాధితో ఎవరైనా చనిపోతున్నారా? మన ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది మలేరియా వ్యాధితో చనిపోతున్నారు. పి.హెచ్.సిలలో మందులు లేవు, డాక్టర్లు లేరు, నర్సులు లేరు, ఎవ్వరూ లేరు. ప్రజారోగ్యాన్ని పక్కన పెట్టారు. రోగం ముదిరిన తరువాత మేము సహాయం చేస్తాము, ఎవరికైనా యాక్సిడెంట్ జరిగిన తరువాత మేము హాస్పిటల్‌కి తీసుకెళ్తాము అని చెబుతున్నారు. ప్రాథమిక దశలో లక్షల మంది రోగులుంటే వారికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది. ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికి వదిలేశారు. ఈ ప్రభుత్వ నిరక్ష్యానికి మేము నిరసన తెలియజేస్తున్నాము.

## హైదరాబాద్ నగర పోలీసులచే శ్వాస విశ్లేషణ పరికరాల వినియోగం

ప్రశ్న నెం. 165(9115)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి, (మలక్‌పేట) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. హైదరాబాదు నగరంలో ఆల్కహాల్ వినియోగ విశ్లేషణ కోసం వాహనం నడిపేవారి పై ట్రాఫిక్ పోలీసులు తరచుగా శుభ్రపరచని బ్రీత్ ఎనిలైజర్లను ఉపయోగిస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ. శుభ్రపరచని ఎనలైజర్లను తరచూ ఉపయోగిస్తున్నందున ప్రజలు ఇన్ఫెక్షన్ పొందే అవకాశం ఉన్న విషయం కూడా వాస్తవమేనా,

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)** ః

అ. లేదండీ. హైదరాబాదు ట్రాఫిక్ పోలీసులు శుభ్రపరచని ఎనలైజర్లను ఉపయోగిస్తున్నారన్న విషయం వాస్తవం కాదు. టెస్టింగుకు డిస్పోజబుల్ మౌత్ పీసులను (ఫిల్టర్ల) ను మాత్రమే ఉపయోగిస్తున్నారు. ప్రతి వ్యక్తికి మౌత్ పీసును మార్చడమవుతుంది.

ఆ. ఇప్పటివరకూ అటువంటి కేసులు నమోదు కాలేదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో రాత్రి పూట రోడ్ల మీద వెళ్తున్న ప్రజలను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. హైదరాబాదులో శుభ్రపరచనటువంటి ఎనలైజర్స్ ఉపయోగిస్తున్నారని మాకు చాలా మంది చెబుతున్నారు. అసలు ఎన్ని పరికరాలు కొన్నారు, ఎంత మంది పై కేసులు బుక్ చేశారు? వాడిన పరికరాలను పడేయకుండా వాడుతున్న మాట వాస్తవమా, కదా? ఒక పరికరాన్ని తీసుకొని వంద మందికి వాడుతున్నారు. దాని వల్ల అంటురోగాలు వస్తున్నాయి. ఉన్న రోగాలు చాలక అంటురోగాలు వస్తే

మరొక సమస్య ఏర్పడుతుంది. హోంమినిస్టర్ గారు లేదని చెబుతున్నారు, ఆ విధంగానే జరుగుతుంది, అది వాస్తవం.

మిస్టర్ స్పీకర్ : అది వాస్తవం అంటున్నారు, మీకేమైనా అనభవం ఉందా ఏమిటి?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : సార్, మాకు చాలా మంది చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఏ సమస్య ఏర్పడినా ప్రజలు మాకు చెబుతారు. ఆ విధంగా జరగడం లేదంటే, ఆల్కహాల్ వినియోగ విశ్లేషణ కోసం వాహనం నడిపేవారిని ఏ విధంగా గుర్తిస్తున్నారో మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, కేసులు ఎన్ని అని సభ్యులు అడిగారు. హైదరాబాద్‌లో గత సంవత్సరం 20,611 , ఈ సంవత్సరం 4254 కేసులను గుర్తించాము. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో గత సంవత్సరం 8026 , ఈ సంవత్సరం 1202 కేసులను గుర్తించాము. ఎనలైజర్స్‌ను శుభ్రపరచకుండా పదేపదే వాడుతున్నారని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. మా దగ్గర చిన్న మిషన్ ఉంది. మీరు అనుమతిస్తే ఏ విధంగా సప్లై చేస్తున్నామో చూపిస్తాము.

స్ట్రా ఉపయోగించి దానితో శ్వాస తీసుకున్నతరువాత డిస్పోజ్ చేస్తాము. ఇది అయిదు పైసలో, పది పైసలో ఉంటుంది. ఇట్లా కట్టలు ,కట్టలు తెప్పిస్తాము. ఆ మెషీన్ కూడా చూపిస్తాము. మీరు పర్మిషన్ ఇస్తే చూపిస్తాను.

(ఈ దశలో గౌరవనీయ హోంశాఖ మంత్రి బ్రీత్ ఎనలైజర్ ఏ విధంగా ఉపయోగిస్తారో సభకు తెలియజేశారు)

మిస్టర్ స్పీకర్ : టెక్నికల్‌గా, ప్రాక్టికల్‌గా మినిస్టర్ గారు చూపించారు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : హోంమినిస్టర్ గారు టెక్నికల్‌గా చూపించారు. అక్కడ ఆ విధంగా జరగడం లేదు. మేము తాగి ఉన్నామని పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని హైదరాబాద్‌లో చాలా మంది చెబుతున్నారు. హోంమినిస్టర్ గారు చెప్పారు, అది కరెక్ట్ కాదు.

శ్రీ కె. జానారెడ్డి : కేవలం తాగి వాహనాలను నడపకుండా ఉండేందుకు, వారిపై చెక్ ఉండడానికి, వారిని కంట్రోల్ లో ఉంచడానికి మాత్రమే చేస్తున్నాము. క్లీన్డ్ పరికరాలను మాత్రమే సప్లై చేస్తామని గౌరవసభ్యులకి తెలియజేస్తున్నాను.

ఉ.9.40

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః అధ్యక్షా, ఒకవేళ మద్యం సేవించి రోడ్లమీదకు వస్తున్న వాహనదారులను నిరోధించడానికి వారిని నడిరోడ్ల మీద మీరు చెక్ చేసే బదులు మద్యం సేవించ్ బార్ అండ్ రెస్టారెంట్ల ముందే చెక్ చేస్తే బాగుంటుంది

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, వారు చెప్పిన సలహామీద కూడా దృష్టి కేంద్రీకరిస్తున్నాం. వారు చెప్పిన సలహా ఆచరణలో ఎంత సాధ్యమనేది పరిశీలిస్తామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.166(8881) has been postponed at the request of the Member and Question No.167(9090) has been also postponed at the request of the Member. Now, all single supplimentaries. Now, the Question No.9428 Minister for Revenue.

## కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలు

ప్రశ్న నెంబరు.168(9428)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి, జి.దేముడు (చింతపల్లి), పి.వెంకట్‌రెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలి (విజయవాడ వెస్ట్), ఆర్.రవీంద్రకుమార్ (దేవరకొండ), పి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) భూములపై కోనేరు రంగారావు కమిటీ చేసిన సిఫారసులను అమలుపరచటానికి ప్రత్యేక కమీషనరును నియమించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆయనకు అప్పగించిన అధికారాలు, విధుల వివరాలు ఏమిటి, కమీషనరు అతని విధులను ఎప్పటినుంచి నిర్వహించడం జరుగుతుంది;

ఇ) వివరాలను సభా సమక్షంలో వుంచుతారా?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండి. 5.9.2007 తేదీగల రెవిన్యూ (అసైన్.పిఓటి) శాఖ జి.ఓ.ఎం .ఎస్.నం .1176లో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ భూపరిపాలన ప్రధాన కమీషనరు కార్యాలయంలో ప్రత్యేక కమీషనరును నియమించడమయింది.

ఆ) శ్రీ కోనేరు రంగారావు కమిటీ చేసిన సిఫారసుల అమలును, 5.9.2007 తేదీగల రెవిన్యూ (అసైన్.పిఓటి) శాఖ జీ.ఓ.ఎం.ఎస్.నం.1176 ప్రకారం ప్రత్యేక కమీషనరు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి. అవసరమైనప్పుడు అనేకసార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించడంకోసం జిల్లా కలెక్టర్లు, శాఖాధిపతులందరితో కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలును ఆయన సమీక్షించాలి. ప్రత్యేక కమీషనరు 7.9.2007 తేదీ ఉదయం ఛార్జ్ తీసుకున్నారు.

ఇ) 5.9.2007 తేదీగల రెవిన్యూ (అసైన్.పిఓటి) శాఖ జీ.ఓ.ఎం.ఎస్.నం.1176 ప్రతిని సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం నోటిలో వేలుపెట్టుకొని చప్పరించినట్లుగా ఉంది. సారం లేని సమాధానంగా ఉంది. ప్రధానంగా ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలైన తర్వాత ఆ ఉత్తర్వులకు సంబంధించి కాగితాలకే పరిమితమయింది. ఇప్పటివరకు కమీషనరుకు కావలసిన సిబ్బంది లేరు. కమీషనర్ కార్యాలయానికి వెళితే వారి నేమ్ బోర్డు కూడా కనిపించడంలేదు. వామపక్షాలు రాష్ట్రంలో పెద్దఎత్తున భూపోరాటాలు నిర్వహిస్తే రాష్ట్రం అంతా బడుగు, బలహీన వర్గాల ప్రజలు పోరాటాలు నిర్వహించారు. ఖమ్మం జిల్లాలోని ముదిగొండలో ఏడుగురిని బలిగొన్న ఉద్యమం జరిగితే, రాష్ట్రంలో పెద్దఎత్తున ఆందోళన చేసిన తరువాత ప్రత్యేక కమీషనర్‌ను నియమిస్తే వారి పరిస్థితి ఎంతో దారుణంగా ఉంది.

ఇప్పటివరకు కమీషనరుగారు ఎన్ని జిల్లాలు పర్యటించి, ఎన్ని సమీక్షా సమావేశాలు జరిపారో, అసలు ఆయన ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇక రెండో విషయం, కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులకు సంబంధించి ప్రత్యేక కమీషనర్ పరిశీలనకు ఎన్ని ఫిర్యాదులు అందాయి? అలాగే వామపక్షాలకు సంబంధించి భూఆక్రమణ కేసులు ప్రభుత్వ భూములకు సంబంధించి గానీ, మిగులు భూములకు సంబంధించి కానీ, దేవాలయ భూములకు సంబంధించి గానీ ఎన్ని ఫిర్యాదులు ఇప్పటివరకు అందాయి? అందినవాటిలో ఇప్పటివరకు ఆ ఫిర్యాధులమీద తీసుకున్న చర్యలేమిటి? వీటికి స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, కోనేరు రంగారావు కమిటీ పూర్వాపరాల గురించి నేను గౌరవమిత్రులకు అనగా వెంకటరెడ్డిగారితో సహా సభ్యులందరికీ చెప్పదలచుకున్నాను. రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటిరోజునే మిగులు భూముల్ని గానీ, ఇతర అసైన్డ్ భూములన్నింటినీ పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకొన్న విషయం తమరికి కూడా తెలుసు. మీ జిల్లాలో కూడా పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టి చేశాం. ఇలా కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో చాలా ఎక్కువ విస్తీర్ణంలో లక్షా అరవై వేల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగింది. తరువాత కొన్ని వర్గాలనుంచి విజ్ఞాపనలు అందాయి. ఈ ప్రభుత్వం ఎలాగూ భూమికి సంబంధించిన సమస్యలను పెద్దఎత్తున పరిష్కరించాలని అనుకొంటుంది కావున మరింత సమర్ధవంతమైన, మరి కొన్ని ప్రయోజనాలు కలిగించే నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని, దీనికోసం పోరాటం చేస్తున్న రాజకీయ పార్టీలు గానీ, శ్రేయోభిలాషులైన ప్రతినిధులు గానీ, కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు ప్రభుత్వాన్ని కోరితే ముఖ్యమంత్రిగారు శ్రీ కోనేరు రంగారావుగారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు.

చాలామంది గౌరవసభ్యులు మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ ప్రభుత్వానికి అతీతమైనదిగా మాట్లాడుతున్నారు. శ్రీ కోనేరు రంగారావుగారు చాలా సీనియర్ రాజకీయవేత్త. పేదప్రజలకు సంబంధించిన సమస్యలమీద వారికి పూర్తి అవగాహన ఉంది. బలహీనవర్గాలకు చెందిన వ్యక్తిగావున ఆయనను అధ్యక్షులుగా ముఖ్యమంత్రిగారు ఒక కమిటీని నియమించారు. చాలామందిలో ఉన్న అపోహ ఏమంటే కోనేరు రంగారావు కమిటీతో ప్రభుత్వానికి సంబంధం లేదు, వారు సిఫార్సు చేశారు కాబట్టి మీరు యాక్ట్ చేస్తున్నారని అనుకుంటున్నారు. ఇది కరెక్టు కాదు. ఈ కమిటీలో గిరిజన శాఖమంత్రిగారు శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్‌గారు కూడా సభ్యులు. వారు గిరిజన తెగకు సంబంధించినవారు. అలాగే సమాజంలో భూ సమస్యల మీద చేస్తున్న పోరాటాల మీద అవగాహన ఉన్న పెద్దలను తీసుకొని, వారి సూచనల ప్రకారం రాష్ట్రమంతా మరింత మేలు చేయడానికి నివేదికను కోరడం జరిగింది. ఆ నివేదికలో కమిటీ ప్రభుత్వానికి 104 సిఫార్సులను చేసింది. అందులో 90 సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

గౌరవసభ్యులు మాట్లాడుతూ ఎన్ని విజ్ఞాపన పత్రాలు కమీషనరుకు వస్తే వాటిలో ఎన్నింటి మీద చర్య తీసుకున్నారని ప్రశ్నించారు. ఎన్ని పరిష్కరించారనేది ఇక్కడ ముఖ్యం కాదు. విశాల దృక్పథంతో ఈ సిఫార్సులను అమలుచేస్తే నేటికి మాత్రమే కాదు, ఇకముందు అనేక దశాబ్దాలు మరిన్ని విస్తృత ప్రయోజనాలు పేదలకు లభించే సిఫార్సులు చేశారు.. వాటిలో ఎన్ని మీరు పరిష్కరించారనేది కూడా ఇక్కడ ముఖ్యం కాదు. ఇటువంటి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను, నిబంధనలను, చట్టాలను సడలించి తద్వారా విస్తృతమైన ప్రయోజనాలు ఉంటాయి. కావున ఈ విషయాలను తక్కువచేసి మాట్లాడవద్దు.

అందుకోసం సాంబశివరావుగారిని ప్రత్యేక కమీషనర్‌గా పోస్టింగ్ ఇచ్చాం. సీసీఎల్‌ఏ ఆఫీసు సమగ్రంగా చేసే పని ఇది. వారికి సిబ్బంది లేరు, నిధులు లేవని అనడం కరెక్ట్ కాదు. ఇప్పటికే కోనేరు రంగారావు భూకమిటీ చేసిన సిఫార్సులలో తొంభై అంగీకరించాం. అందులో నలభై రికమెండేషన్స్‌లో ఇప్పటికే ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీచేయడం జరిగింది. సవరించవలసిన చట్టాలకు ఈ సభలో ఇప్పటికే ప్రతిపాదనలు ఉంచడం జరిగింది. రేపో, మాపో సాయంకాల సమావేశాల్లో వాటిని ఆమోదించే కార్యక్రమం జరుగుతుంది.

తెలంగాణ టెనెన్సీ యాక్టును కూడా అమెండ్‌మెంట్‌చేసి పెద్దఎత్తున భూములను పంపిణీ చేసే కార్యక్రమం ఉంది. ఆ సవరణ కూడా రేపో, ఎల్లుండో సభ ముందుకు వస్తుంది. ఇంత వేగంగా జరుగుతున్న పనులను జరగడంలేదనడం, మీరు నిర్లక్ష్యం వహిస్తున్నారనడం భావ్యం కాదని మనవిచేస్తున్నాను. కమీషనర్ ఇప్పటివరకు ఎక్కడికి వెళ్లారు, ఎన్ని జిల్లాలలో పర్యటించారని అంటున్నారు. ప్రత్యేక కమీషనర్‌గారు జరిపిన పర్యటనల్లో నేను కూడా వెళ్లాను. విశాఖపట్నంలో, విజయవాడలో, తిరుపతిలో, హైదరాబాదులో ప్రత్యేకంగా కొన్ని శ్యాంపిల్ సర్వేలు కొన్ని ప్రాంతాలలో చేయించడం జరిగింది. నల్గొండ జిల్లాలో ఉన్న తక్కువ సిబ్బందితో కాంప్రెహెన్సివ్ సర్వే చేయించడం జరిగింది. అనేక విషయాలు తీసుకొని, అందుకనుగుణంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ఇచ్చే కార్యాక్రమం జరుగుతున్నా, ఎటువంటి కార్యక్రమాలు జరగలేదనడం వాస్తవం కాదు. ఈ కార్యక్రమం చాలా సమర్థవంతంగా పురోగమిస్తున్నది. ఈ కార్యక్రమం కొన్ని పార్టీల సలహామేరకు జరిగిందనే ప్రచారం ఎవరూ చేయవద్దని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీలో ఇది ఒక భాగం.

పేదలకు భూపంపిణీ కార్యక్రమాలు చేయాలని, పేదలకు సంబంధించిన భూప్రయోజనాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకొనడంలో కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదు. దానికి ఉదాహరణే మేం పంపిణీ చేసిన ఆరు లక్షల ఎకరాల భూమి. రాష్ట్రంలో ఉండే 80 లక్షల మందికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సమకూర్చాలనేదే మా ప్రయత్నం. గడచిన యాభై సంవత్సరాలలో అసైన్ చేసిన భూమి ఎవరి దగ్గర ఉందో సమగ్రంగా సర్వే చేసి, అనర్హులనుంచి తీసుకొని అవసరమైన వారికి అసైన్డ్ చట్టంలోని Prohibition of Transfer నిబంధన కింద నోటీసు ఇచ్చి తీసుకొనే కార్యక్రమాన్ని చేస్తున్నాం. ఇది కాక భూకమిటీ సిఫార్సులవల్ల ఏమి చేయగలమో ప్రభుత్వం అధ్యయనం చేసి, ఆ కార్యక్రమాలు కూడా చేస్తుంది. దీని పట్ల ప్రభుత్వానికి శ్రద్ధ లేదని గానీ, అప్రధానమైన కార్యక్రమం అని గానీ ప్రచారం చేయడానికి ప్రయత్నం వద్దని కోరుతున్నాను.

ఉ.9.50

గతంలో సిపిఐ మిత్రులు ఉన్నారు, సిపిఎమ్ మిత్రులు ఉన్నారు. 5 సంవత్సరములు ఆనాటి ప్రభుత్వంలో మిత్రులుగా ఉన్నారు. ఒక్క భూమికి సంబంధించిన సమస్యలో ఆనాటి ప్రభుత్వాన్ని మీరు ఒప్పించగలిగారా? తరువాత శత్రువులుగా 5 సంవత్సరములు ఉన్నారు, శాసనసభలో పోరాటం చేశారు. భూములకు సంబంధించిన ఒక్క సమస్యకు సంబంధించి ఆనాటి ప్రభుత్వాన్ని మీరు ఒప్పించగలిగారా? అంటే ఈ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఐడియాలజీలో భాగమే కనుక ఈ కార్యక్రమం జరిగిందే తప్ప కేవలం మనం ఒత్తిడి చేయడం వలన జరిగిందని ప్రొజెక్షన్ ఇవ్వడం కరెక్ట్ కాదు. మీ సిఫారసులను, మీ అభిప్రాయాలను గౌరవించే ప్రభుత్వం ఇది. మీరు బీదల తరపున నిలబడి పని చేస్తే దాన్ని గౌరవిస్తాం, మీ సిఫారసులలోఆమోదయోగ్యమైనవన్నీ బీద ప్రజలకు ప్రయోజనం కలిగితే అంగీకరిస్తాం. దానికి ముఖ్యమంత్రి గారు పెద్ద యెత్తున ఈ కార్యక్రమం టేకప్ చేశారు. అందులో భాగమే ఈ కమిటీ గానీ, రికమెండేషన్లు గానీ, నేడు జరిగిన భూ సమస్యలకు పరిష్కారం గానీ. కాబట్టి దీంట్లో ప్రభుత్వాన్ని ఎట్లాంటి తప్పు పట్టడానికి గానీ,

ఇది అప్రధానమైన కార్యక్రమం అని గానీ చెప్పడానికి ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. పైగా సిపిఎమ్, సిపిఐ లాంటి పార్టీలు దీన్ని అభినందించాల్సి ఉంది. మీరు అభినందించక పోగా ఇలాంటి ప్రయత్నం చేయడం సబబు కాదని నా అభిప్రాయం.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడింది ఎట్లా ఉందంటే మొగణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కినట్లుంది. తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో మేము మిత్రులుగా ఉన్నప్పుడు ఏమీ పంచలేదని చెప్పారు. ఎన్టీ రామారావు గారి కాలంలో చల్లపల్లి రాజా మిగులు భూములు 40 సంవత్సరాల పోరాటం సిపిఐకు సంబంధించి నలుగురు, అయిదుగురు పోరాటంలో హత్యల పాలైనప్పటికీ కూడా మరక్కడ ఎన్టీ రామారావు గారు తెలుగు మాగాణి సమారాధన పేరుతో నిజామాబాదులో భూములు పంచిన పరిస్థితి ఉంది. ఇంకా చాలా చోట్ల కూడా భూములు పంచడం జరిగింది. 1946 నుంచి దున్నేవాడికే భూమి నినాదంతో కమ్యూనిస్టు పార్టీలు ఆనాటి నుంచి ఈనాటి వరకు పోరాటం చేస్తున్నాయి. ఇవాళ కోనేరు రంగారావు కమిటీ సిఫారసుకు సంబంధించి మేము అడుగుతున్నాము. ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకొన్నది, సిపిఐ, సిపిఎమ్ పార్టీలతోటే కాదు, ఇతర లెఫ్ట్ పార్టీలతోటే కాదు, మావోయిస్టులతో కూడా చర్చ జరిపింది. మేము భూములు పంచుతామని చెప్పింది. అందుకని పంచమని చెబుతున్నాం. ఆ భూములను పంచడం లోకూడా కోనేరు రంగారావు సిఫారసులలో 104 లో మేము 90 ఆమోదించాము, 41కి కలెక్టరుకి ఉత్తర్వులు ఇచ్చామని చెబుతున్నారు. కానీ మీ ఉత్తర్వులు కాగితాలకే పరిమితమైనాయి తప్ప అమలు కావడం లేదని మేము అడుగుతున్నాము. మేము 6 లక్షలు పంచమంటే మీరు ఎక్కడ అమలు చేశారు? అవన్నీ కూడా నిజంగా చెప్పాలంటే మీరు రెగ్యులరైజ్ చేశారు. దానికి మీరు మంచి పని చేశారని చెప్పాము. మేము వ్యతిరేకంగా మాట్లాడలేదు కదా!

నేను చెప్పదలచుకుంది ఏమిటంటే మీరు, మేము సొంత డబ్బా కొట్టుకోవడం కాదు. అసలు పేదవారికి, బడుగు వర్గాల వారికి, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న బలహీన వర్గాల వారికి, అసలు భూములు లేనటువంటి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. భూములు ఇవ్వాలి. అదీ మన కాన్సెప్ట్. మన ప్రజాస్వామ్యంలో అంతరాలు పెరిగి పోతున్నాయి, అందువలన వారికి భూములు సమకూర్చాలి. దానికి సంబంధించిన విషయంలో మేము తమ ద్వారా మనవి చేయదలచుకున్నది ఏమిటంటే ఇవాళ కాగితాల వరకే పరిమితం కాకూడదు. కాగితాల వరకే పరిమితమైన పరిస్థితి నేడు ఉన్నది. మిగులు భూములకు సంబంధించి కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేయాలి. కోర్టు లిటిగేషన్లు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : ఫిజికల్‌గా భూమిని హ్యాండోవర్ చేయాలని అంటున్నారు అంతేనా?

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, సుప్రీంకోర్టు, హైకోర్టు లిటిగేషన్లు చాలా ఉన్నాయి. వాటన్నిటికీ ప్రత్యేకమైన ట్రిబ్యునల్ పెట్టలేదు ఇంకా. వారు, మేము ఆలోచనలో ఉన్నామని చెబుతున్నారు. కానీ మీ ప్రయత్నంలో నాలుగు సంవత్సరాలు అయిపోయింది. ఇంక మీకు టైము లేదు. కమీషనర్ సాంబశివరావు గారు బాగా తిరుగుతున్నారని అంటే ఎక్కడ తిరిగారు? ఆయన ఏమి తిరిగింది లేదు. జిల్లాలకు పోయింది లేదు, రివ్యూలు చేసింది లేదు.

MR.SPEAKER : What is your suggestion? దీనిపైన మీ సలహా చెప్పండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి : సలహా చెబుతాను. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే ఈ సిఫారసులు అమలు కావాలంటే దీనికి సంబంధించి ప్రభుత్వానికి మొట్టమొదట చిత్తశుద్ధి కావాలి. అసలు CCLA లో ఎంత నిర్లక్ష్యం సాగుతున్నదంటే ఈ అమలులో అసలు ఫైళ్లు కదలడం లేదు. గతంలో కూడా నేను చెప్పాను, CCLA మొద్దు నిద్రలో ఉన్నది, అసలు ఏమీ పని చేయదు, చాలా కష్టం అక్కడ ఫైళ్లు కదలడం, ఈ కమీషనర్ గారు ప్రత్యేకమైన పద్ధతుల్లో అక్కడ ఫైళ్లు కదిలిస్తే తప్ప. సిబ్బంది లేరు, అనేక సమస్యలు ఉన్నాయని చెప్పాము. అందువలన వాటికి సంబంధించిన విషయంలో ప్రతి జిల్లాలో రెవ్యూ మీటింగులు పెట్టాలి. పొలిటికల్ పార్టీలను భాగస్వాములను చేయాలి. అందులో మేము ఐడెంటిఫై చేసిన భూములు, ప్రభుత్వ భూములు, అలాగే మిగులు భూములు, దేవాదాయ భూములు వీటిన్నిటి పైన అన్యాక్రాంతమైన భూములకు సంబంధించి వారు చెబుతున్నారు, మేము చాలా స్వచ్ఛంగా పని చేస్తున్నాము, పేదల పక్షంగా పని చేస్తున్నామని చెబుతున్నారు. అసలు భూకబ్జాదారులు ఎవరు? ఎవరు భూకబ్జాలు చేస్తున్నారో వారికి తెలియదా? మేము చెప్పాలా? భూకబ్జాదారుల కొమ్ము కాస్తున్నది ఎవరని నేను అడుగుతున్నాను. కాబట్టి ప్రభుత్వం ఈ రకంగా భూపంపిణీ చేయకుండా, మేము భూపంపిణీ అమలు చేస్తున్నామని చెప్పుకుంటే ప్రజలు నమ్మరు.

MR.SPEAKER : You wanted physical implementation. ok, Minister garu.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవనీయులైన వెంకటరెడ్డి గారి అభిప్రాయాలతో నేను ఒక పార్టు అంగీకరిస్తున్నాను. భూమికి సంబంధించి సమస్యల పరిష్కారం, సవరణలు ఇలాంటివన్నీ చాలా విస్తృత స్థాయిలో పెద్దయెత్తున జరగాల్సిన అవసరం ఉంది. అందుచేతనే కమిటీ రికమెండేషన్లను ప్రభుత్వం ఒప్పుకొంది. ఒక ప్రభుత్వం ఇలాంటి రికమెండేషన్లను ఒప్పుకొన్నప్పుడే ఆ ప్రభుత్వం తాలూకు విధానం ఏమిటో, దాని పట్ల ఆ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుంది. నాలుగవ విడత భూపంపిణీ జరిగింది. 5 వ విడత భూపంపిణీకి డేట్ ఫిక్స్ చేశాము. డేట్ ఫిక్స్ చేసి పెద్దయెత్తున పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకొన్నాము. దాంట్లో ఈ రికమెండేషన్ల ద్వారా వచ్చిన మిగులు భూములకు టైటిల్స్ ఇచ్చి అందరికీ హోదా కల్పించే కార్యక్రమం జరుగుతున్నది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకు వచ్చింది. తద్వారా ఫారెస్ట్ ల్యాండ్స్‌పై ట్రైబల్స్‌కు హక్కులు ఇచ్చే అవకాశం ఉంది. అది కూడా పెద్దయెత్తున ఎక్సర్‌సైజ్ రాష్ట్రంలో జరుగుతున్నది.

గడచిన కాలంలో ఎన్నడూ లేని విధంగా భూమికి సంబంధించి పేద వాళ్లకు సంబంధించిన అంశాలు టేకప్ చేసినటువంటిది రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వమే అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది మీరు డైల్యూట్ చేయాలనే ప్రయత్నం చేస్తారు. చేస్తే అది దురదృష్టం అని మేము భావిస్తాం తప్ప, ఫలితాలు అందుకున్న ప్రజలకు స్పష్టంగా తెలుసు. ఎక్జిక్యూటివ్ ఇన్‌స్ట్రక్షన్స్ గానీ, అవసరమైన రూల్స్ గానీ తీసుకు వస్తాం, అవి అమలు చేయడంలో జిల్లా స్థాయిలో రెవ్యూ చేస్తాం. చాలా ఫాస్టుగా చేస్తాం. ఇది మా ఎజెండా. ఇది మా కార్యక్రమం. మీరే అంటున్నారు, మీ ఎజెండాలో ఉన్నదని. అవును, ఇది మా ప్రణాళికల్లో ఉన్నది. ఇది మాకు చాలా ప్రాధాన్యతతో కూడుకున్న ఎజెండా. అందుకే ఈ కార్యక్రమాన్ని మేము చేయదలచాం. చేస్తాం, కొనసాగిస్తాం, ప్రజలందరి ఆమోదం పొందుతాం. వెంకటరెడ్డి గారు టైము అయిపోయిందని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ దేశంలో టైము అయిపోవడమేమిటి వెంకటరెడ్డి గారూ? కాంగ్రెస్ పార్టీకి టైము అయిపోతుందా? మీరు చెప్పండి. ఈ ప్రభుత్వం కొనసాగుతూ ఉంటుంది. మళ్లీ మరికొన్ని సంస్కరణలు తీసుకు వస్తుంది. ఆ సంస్కరణల ద్వారా వేలాది మంది, లక్షలాది మంది బీదలకు హోదా కల్పిస్తుంది.

MR.SPEAKER : Question No.9315, Minister for Major Industries.

(సభ్యులు శ్రీ చాడ వెంకటరెడ్డిచే సభకు అంతరాయం)

that's enough. ఇప్పుడు చెప్పారు కదా! If you want to register your protest, please proceed. Ultimately it has lead to that, so let' go through that.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చట్టాలు బ్రహ్మాండంగా చేస్తున్నామని చెప్పారు. చట్టాలు ఇప్పుడు కాదు, గతంలో కూడా చేయడం జరిగింది. కానీ చట్టాలు ఉన్నవాళ్ల చుట్టాలుగా మారి పోయినాయి. చట్టుబండలు అయిపోయినాయి, అమలు కావడం లేదు. సీలింగ్ చట్టం 1973 లో వచ్చింది, కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు. 1973 నుంచి 2008వ సంవత్సరానికి వచ్చాం అంటే 35 సంవత్సరాలు గడచినా కానీ కూడా చట్టాలు కాగితాలకే పరిమితమైన పరిస్థితి ఉన్నది. అలాగే ప్రభుత్వం చేస్తున్నవి అమలు కావాలని కోరుకుంటున్నాము. అనేక పత్రాల్లో ......

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డి గారూ, మంత్రిగారు అమలు చేయడానికి కొన్ని చర్యలు తీసుకొంటామని చెప్పారు. మీరు దానితో సంతృప్తిగా లేరు. అందుకు మీరు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏ అంశంపై నిరసన వ్యక్తం చేస్తున్నారో చెప్పి ముగించండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, కోనేరు రంగారావు కమిటీ సిఫారసులకు సంబంధించి ఏ కమీషనర్‌ను నియమించారో, ఆ కమీషనర్‌కు బడ్జెట్ కేటాయించలేదు. విధులు, బాధ్యతలకు సంబంధించి గవర్నర్ ప్రసంగంలో గానీ బడ్జెట్‌లో గానీ ఏమీ కేటాయింపులు చేయలేదు. అంటే దానికి ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. అలాగే మేము భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా చేసిన అనేక సంఘటనల్లో తూర్పుగోదావరి జిల్లాలో రాజవరం అనే భూపోరాటంలో, ఇళ్ల స్థలాలకు సంబంధించిన దాంట్లో మా రాష్ట్ర కార్యదర్శి నారాయణ గారి పైన కూడా రాజద్రోహం కేసు పెట్టడం అలాగే ఏ భూములైతే పేదలకు దక్కాలని భావించామో వారికి సంబంధించి, వంశపారంపర్యంగా మోసం జరిగింది, ప్రభుత్వం సాధించడంలో విఫలమైందని చెప్పి నిరవధిక దీక్ష చేస్తూ ఉంటే, ప్రభుత్వం వైపు నుంచి హామీ ఇచ్చి, ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పి, ఈనాటికీ స్వాధీనం చేసుకోకుండా ఇప్పటికీ పెండింగులో పెడుతూ భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న పరిస్థితి సాగుతూ ఉంది. కోర్టులో లిటిగేషన్ పేరుతో పెండింగులో ఉంటే ప్రభుత్వం మౌన పాత్ర వహిస్తున్నది,ప్రేక్షక పాత్ర వహిస్తున్నది ఈనాటికి కూడా అన్యాక్రాంతం అయినా పట్టించుకోవడం లేదు, కొత్తకొత్తగా భవనాలు అక్కడ వెలుస్తున్నాయి. అది వేల కోట్ల విలువైన భూమి కాబట్టి దానికి నిరసనగా, అలాగే చిన్నగంజాంలో 525 ఎకరాల భూములు గతంలో కూడా ఈ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా స్వాధీనం చేసుకుంటామని చెప్పి మాట ఇచ్చి కూడా, ఈనాటికి కూడా 525 ఎకరాల భూములను పేదలకు పంచడంలో విఫలమైన దానికి నిరసనగా అలాగే కరీంనగర్ జిల్లాలో IML కంపెనీ పేరుతో, కంపెనీ యాక్టు క్రింద భూములు కొనుక్కొని వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, మరలా తిరిగి రియల్ ఎస్టేట్‌కు అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తూ, సీలింగ్ నోటీసులు ఇచ్చి కూడా స్వాధీనం చేసుకోవడంలో విఫలమవుతున్న పరిస్థితి ఉంది. అలాగే ఈ భూఆక్రమణ సందర్భంగా అనేకమంది పైన కేసులు పెట్టి నానా ఇబ్బందులపాలు చేస్తున్నారు. అలాగే భూ ఆక్రమణల సందర్భంగా అనేకమంది పైన కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ప్రభుత్వం మేము భూమిని పంచడానికి కట్టుబడికి ఉన్నామని చెబుతున్నారు. భూపోరాటంలో పాల్గొన్న వారిపైన పెట్టిన కేసులు ఎత్తివేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినదానికి నిరసనగా సిపిఐ పార్టీనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

ఉ. 10.00

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారిది అంతా " మాటలలో మాధుర్యం చేతలలో చేదుదనం''. సిఫారసు వారే చేయించారట, కోనేరు రంగారావు కమిటీ వారే వేయించారట, నిజమే సార్ మేమేమన్నా కాదన్నామా? మేము అడిగాము, మీరు వేశారు. ఆరునెలల్లో బయట పెడతామన్నారు, రెండు సంవత్సరాలదాకా వారే దాచుకున్నారు. రంగారావు కమిటీ 104 సిఫారసులు చేస్తే అందులో 90 అంశాలే అమలు చేస్తామని అంటున్నారు. అయ్యా, ఉపయోగపడే అంశాలని పక్కన పెడితే అది మీ మంత్రిగారినే మీరు అవమానించినట్లు కాదా? రెండవది ఏమంటే ఆత్మస్తుతి పరనింద, లాభాపేక్ష లేని వెధవకు రూపాయా, నాకు రూపాయా అని ఇద్దరు మునులు వెళ్లారట. అంటే ఆ మాటలతోనే అర్థమయింది. వారు లాభాపేక్ష లేనివారట, భూములివ్వటం వారి కమిట్‌మెంట్ అట. పేదవాళ్లకు భూములు చేరవేస్తున్నారట. ఎంత మధురమైన మాట మంత్రిగారు. భూములు చేరవేస్తున్నారా? లాక్కుంటున్నారా? ఒక్కసారి మీరు సీలింగ్ తీసినటువంటి భూములుగానీ , ఇతర భూముల రిపోర్టుతీసి చూడండి. ఇది అత్యంత బాధాకరం, ప్రజలను మరొకసారి ఈ సభ ద్వారా మోసం చెయ్యడమే. ఆరు లక్షల ఎకరాలు మేము రెగ్యులరైజ్ చేశామని చెబుతున్నారు కానీ వాస్తవంగా 40 నుంచి 50లక్షల ఎకరాలు భూములున్నాయి అని ఆ పెద్దమనిషే తేల్చి చెప్పారు. మీకు వాటి జోలికి వెళ్లడానికి మీకు భయమేస్తోందో లేక పెద్దలకు దక్కిస్తున్నారో దీన్ని బట్టి అర్థమవుతోంది. మేమనేది ఒకటే మీరు వేసినటువంటి కమీషన్ శాస్త్రీయంగా పని చేయడం లేదు. వాస్తవ విషయాలలో లోతుకు వెళ్లడం లేదు. అన్ని రకాలుగా సమీక్షించవలసిన ప్రభుత్వం గాఢనిద్రలో ఉంది అని చెబితే పట్టించుకోలేదు. ఆరుగురిని కాల్చి చంపారు. ఏడు మాసాల పోరాటంలో ఒక్కరోజైనా తప్పులున్నాయి మేము సరిదిద్దుకుంటామని చెప్పలేదు. గ్రామ స్థాయి నుండి పై దాకా కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలను కేసులు పెట్టి జైళ్లలో పెట్టడమే కార్యక్రమంగా నిర్ణయించుకున్నారు. కమ్యూనిస్టులు సొమ్ము చేసుకుంటున్నారు అని అంటున్నారు. అధ్యక్షా, మా ధర్మాన ప్రసాదరావు గారు ఉత్తరాంధ్ర కాబట్టి తెలీదేమో గానీ , తెలంగాణా వాళ్లను, మా జానారెడ్డిగారు పక్కన ఉంటే తరువాత అడిగి తెలుసుకోమనండి . అనేక ఉద్యమాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచినటువంటి చరిత్రగల పార్టీ మాది. వీరోచిత పోరాటంలో నాలుగు వేల మంది రక్తంతో ఈ తెలంగాణా నేలను కడిగినటువంటి పార్టీ వారసత్వం మాది. అది మర్చిపోయి మేమేదో ప్రచారం చేసుకుంటున్నామంటే గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ వారి వ్యవహారం . నేను చెప్పదల్చుకున్నది ఒకటే మీరు భూస్వాముల కొమ్ములు కాపాడుతున్నారు. భూస్వాములకు సంబంధించిన భూములు కాపాడుతున్నారు. కోనేరు రంగారావుగారి కమిటీ సిఫారసులను శాస్త్రీయంగా అమలు చెయ్యడంలో మీరు విఫలమయ్యారు. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన రివ్యూ చేస్తామన్నారు. అది ఇంతవరకు చెయ్యలేదు. ఇది మండల స్థాయిలో అమలు కావాలి. ఒక్క ఎమ్.ఆర్.ఓ ఆఫీసు స్థాయిలో మీరు అమలు చేశామని చెబితే మీరు ఏది చెబితే అది విని తలవంచుకు వెళ్లిపోతామా? ఇంకా ఎన్నాళ్లు ఈ ప్రభుత్వం చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటారు? కనీసం ఎన్నికల సమయంలో ఇప్పుడైనా భూముల విషయంలో వాస్తవాలు చెబుతారనుకున్నాను. కానీ, ఇప్పుడు కూడా ఆడరాని అసత్యాలు నిండు సభలో మాట్లాడుతుంటే గాంధీగారి సత్యనిరతికి మీరు వ్యతిరేకులే తప్ప, అనుకూలురు కాదు. సిపియం, వామ పక్షాలు పదే పదే చెబుతున్నాయి – భూములకు సంబంధించి భూ యజ్ఞం కాదయ్యా, భూ స్వాహా యజ్ఞం చేస్తున్నారని చెబితే పట్టించుకోవడం లేదు. మేము చేస్తున్న పోరాటాలని అన్ని రకాలుగా తక్కువ చేసి చూస్తున్నారు. అంతేకాదు మంత్రిగారు

నోటితో మాట్లాడి, చేతలతో వెక్కిరిస్తున్నట్లు చేస్తున్నారు. కోనేరు రంగారావు సిఫారసుల అమలులో ఏనుగు దంతాలు పైకి అగుపడేది ఒకటి లోపల మేసేది ఒకటి అన్న చందంగా పెద్దలకు భూములను ఇస్తూ సిఫారసులను నీరు గారుస్తున్నందుకు ఖచ్చితంగా ప్రజలు మీకు ప్రజాక్షేత్రంలో, ప్రజా న్యాయస్థానంలో తగిన గుణపాఠం చెబుతారు. రంగారావుగారి సిఫారసులను అమలు చెయ్యడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసిస్తూ సిపిఎం పార్టీ వాళ్లం వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఎం పార్టీ వారు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, పెద్దలు నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు చెప్పిన విషయాలలో రెండు అంశాలు ఉన్నాయి. ఎందుకు మీరు రికమండేషన్స్‌ను రిజెక్టు చేస్తున్నారు? ఇది వారిని అవమానించడం కాదా అన్నారు. కానీ అధ్యక్షా, కమిటీ రికమండేషన్స్‌ను అన్నీ గవర్నమెంట్ accept చెయ్యాలని లేదు. రికమండేషన్స్ వచ్చిన తరువాత గవర్నమెంట్ కాబినెట్ సబ్‌కమిటీని వేసింది. సబ్‌కమిటీ experts తో చాలా డిటైల్డ్‌గా డిస్కస్ చేసింది. ఉదాహరణకు ఒక రికమండేషన్ ఇచ్చారు అది – The landless poor persons shall be redefined as one who own no land or the persons who owns land not more than Ac. 1-00 of wet land or Ac. 2-00 of dry land. దేశ వ్యాప్తంగా స్మాల్ ఫార్మర్‌కి, మార్జినల్ ఫార్మర్‌కి ఒక డెఫినిషన్ ఉంది. తద్వారా ప్లానింగ్ కమీషన్‌లో గానీ, వివిధ సందర్భాలలో అంటే రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం సహాయం చేస్తున్నటువంటి సందర్భాలలో గానీ redeifne చేస్తే మన ప్రయోజనాలు దెబ్బతింటాయి. వైడర్ రేంజ్‌లో ఒక కమిటీ ఇచ్చిన రికమండేషన్స్‌ను ఇతర ప్రయోజనాలు దెబ్బ తినకుండా ఉండే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇలాంటి 12 రికమండేషన్స్‌ను ప్రభుత్వం రిజెక్ట్ చేసింది. అదుచేత దీనిని అవమానించడం అంటారా? విశాల ప్రయోజనాల కోసం ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించిందని అంటారా? ఈ వాదన కరక్ట్ కాదు అధ్యక్షా. తరువాత వారు 10 లక్షల ఎకరాలభూములను పంచడం గురించి మాట్లాడారు. 1952వ సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఈ దేశంలో వచ్చినటువంటి చట్టాలలో బీదలకు సంబంధించి, భూమికి సంబంధించి ఏ ఒక్క చట్టమైనా కాంగ్రెసేతర ప్రభుత్వం తెచ్చి ఉంటే చెప్పమనండి. మీరు భూమి పంచడానికి యాజిటేషన్ చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాల పరిధిలోనే చెయ్యమని చెప్పారు తప్ప ఇంకోటి కాదు. అందువల్ల ఈ క్రెడిట్ చట్టం తీసుకువచ్చిన ప్రభుత్వానికి లేకుండా ఇతరులకి వెడుతుందా? మీరుకూడా దానిని చెయ్యమని డిమాండ్ చెయ్యవచ్చు. కానీ చట్టాన్ని తీసుకువచ్చి ఆ చట్టం క్రింద అమలు చెయ్యమని అడిగే అవకాశం కల్పించింది ప్రభుత్వం . ఇతర ప్రభుత్వాలు పేదలకు సంబంధించి, భూమికి సంబంధించి ఏ చట్టం తీసుకువచ్చాయో చూపించండి. ఈ రాష్ట్రంలో కూడా 17 సంవత్సరాలు ఇతర ప్రభుత్వాలు వచ్చాయి. పేదల భూములకు సంబంధించి ఏ చట్టం వచ్చిందో చూపించమనండి. ఈ దేశంలో కాంగ్రెస్‌పార్టీకి కాకుండా ఇటువంటి గౌరవం ఇంకొకరకు వస్తుందా? ఇప్పుడు కూడా మా కమిట్‌మెంట్ ఇదే. దీనిని మేము నూటికి నూరు పాళ్లు చేసి తీరతాము. విస్తృతమైన ప్రయోజనాలు బీదలకు కల్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఇప్పటికే మూడు కమిటీలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సిసిఎల్ఏ అధ్యక్షతన ఒక కమిటీ ఉంటుంది. ప్రతి నెలా రెవ్యూ చేస్తుంది. మంత్రి స్థాయిలో ఒక రివ్యూ కమిటీ ఉంది. సీనియర్ ఆఫీసర్స్ అందరూ అందులో సభ్యులుగా ఉన్నారు.రెవెన్యూ మినిస్టర్ స్థాయిలో మరికొంతమంది మంత్రులతో కలిపి రిలేటెడ్ స్థాయిలో మరొక కమిటీ ఉంది. ఇది రెండు మాసాలకొకసారి రివ్యూ చేస్తుంది. ఈ సమస్యను విడిచిపెట్టే ప్రశ్నే లేదు. ప్రభుత్వం ఈ సమస్యను చాలా సీరియస్‌గా అమలు చేస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తుకుంటున్నాను.

MR.SPEAKER : Question No. 9315, Minister for Major Industries.

## చక్కెర కర్మాగారాలలో అనుబంధ పర్కిశమల ఏర్పాటు

ప్రశ్న నం . 169 (9315)

శ్రీ కె. ధర్మశ్రీ, (మాడుగుల) – గౌరవనీయులైన భారీపరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చక్కెర ఫ్యాక్టరీలు (సహకార సంఘాల క్రింద ) నష్టాలకు గురి అవుతున్న విషయం వాస్తవమేనా ;

ఆ) నష్టాల బారి నుండి వాటిని కాపాడేందుకు అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ;

ఇ) కో– జనరేషన్, ఇథనాల్ పరిశ్రమల వంటి అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లేమిటి ;

ఈ) ఇంతవరకు అభివృద్ధికర ప్రణాళికలను అమలు చేస్తున్నట్టి చక్కెర ఫ్యాక్టరీల వివరాలేమిటి;

ఉ) ఇతర ఫ్యాక్టరీలలో అట్టి ప్రణాళికలను అమలు పరచడం జరుగుతున్నదా?

**భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖా మంత్రిగారు (డా. జె. గీతారెడ్డి)ః**

అ ) సహకార రంగంలో 11 చక్కెర ఫ్యాక్టరీలు వున్నాయి. వాటిలో చోడవరం, ఏటికొప్పాక, తాండవ లోని ఫ్యాక్టరీలు మాత్రమే నిరంతరం లాభాలను ఆర్జిస్తున్నాయి. పునరుద్ధరించిన తరువాత, 2005–06 సంవత్సరంలో మిగిలిన 8 ఫ్యాక్టరీలకు రూ. 31.26 కోట్ల మేరకు లాభాలు వచ్చాయి. జాతీయ స్థాయిలో చక్కెర ధరలు పడిపోతున్న కారణంగా, పునరుద్ధరించిన ఈ 8 సహకార చక్కెర ఫ్యాక్టరీలలో నష్టాలు సంభవించాయన్న విషయం వాస్తవం .

ఆ,ఇ,ఈ) అవునండీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 ఆగస్టులో 8 సహకార చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరించింది. దశలవారీగా వాణిజ్య పరంగా లాభాలను ఆర్జించే విధంగా సహకార చక్కెర ఫ్యాక్టరీలను నిర్వహించడానికి ప్రస్తుతమున్న వాటి సామర్థ్యాన్ని 2500 టిసిడిలకు విస్తరించడంతోబాటు కో–జనరేషన్ వంటి అనుబంధ కార్యకలాపాలను చేపట్టాలని కూడా నిర్ణయించడమయింది.

మొదటి దశలో ఈ క్రింది తెలిపిన 4 సహకార చక్కెర ఫ్యాక్టరీలను రూ. 109.60 కోట్ల మొత్తం ప్రాజెక్టు వ్యయంతో కో–జనరేషన్ కార్యక్రమంలో ఆధునీకరణ/విస్తరణ చేయాలని ప్రతిపాదించడమయింది.

1) తాండవ సహకార చక్కెర ఫ్యాక్టరీ.
2) చోడవరం సహకార చక్కెర ఫ్యాక్టరీ.
3) కోవూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ.
4) శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర ఫ్యాక్టరీ.

అమలు ప్రక్రియ జరుగుతున్నది.

ఉ)	అవునండీ.

మిగిలిన అన్ని సహకార చక్కెర ఫ్యాక్టరీలలో కో-జనరేషన్ కార్యక్రమంలో ఆధునీకరణ, విస్తరణ కార్యక్రమాలను 2 వ దశలో చేపట్టడమవుతుంది.

శ్రీ కరణం ధర్మశ్రీ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో గత ప్రభుత్వం ఎన్ని చక్కెర ఫ్యాక్టరీలు అమ్మేసారు? ఇంకా ఎన్ని వున్నాయి? వాటికి ఎంతెంత నష్టాలు వచ్చాయి? వీటిలో కనీస ఆధునీకరణకు ఎంత ఏఏ ఫ్యాక్టరీలకు కేటాయించడం జరిగింది అనేది చెప్పవలసిన అవసరముంది. తరువాత ఫస్ట్ ఫేజ్‌లో 4 ఫ్యాక్టరీల ఆధునీకరణకు రు. 109 కోట్లు కేటాయించామని చెప్పడం జరిగింది. కానీ ఒక్కొక్క ఫ్యాక్టరీకి ఎంత అనేది మాత్రం అందులో చూపించలేదు. సెకండ్ ఫేజ్ ప్రాజెక్టు కాస్ట్ ఎంత అనేది కూడా మంత్రి గారు చెప్పవలసిన అవసరముంది. విశాఖ జిల్లాలో చోడవరం, తాండవ, ఏటికొప్పాక, అనకాపల్లి, భీమసింగ్ 5 ఫ్యాక్టరీలు ప్రధానంగా గతంలో నష్టాల్లో వున్నప్పటికీ, ఇప్పుడున్న ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల ఆ ఫ్యాక్టరీలు లాభాల్లో నడుస్తున్నాయి. వీటిన్నింటికి కలిపి ఏదైనా ఒక షుగర్ కాంప్లెక్స్ పెట్టే ఆలోచన వుందా? అది కూడా చెప్పాలి. ఇక నష్టాలు వచ్చిన ఫ్యాక్టరీల్లో గత ఏడాది చెరకు సప్లై నిమిత్తం ఏఏ ఫ్యాక్టరీలకు ఎంతెంత ఇన్సెంటివ్ ఇచ్చారో అది కూడా చెప్పాల్సిన అవసరముంది. ఈ సంవత్సరం కనీస లాభాలు వచ్చిన ఫ్యాక్టరీలకు చెరకు ఒక్కింటికి ఎందుకంటే ఏవైతే లాభాలు వస్తున్నాయో, ఆ లాభాలు వస్తున్న ఫ్యాక్టరీలకు కనీస మద్దతు ధర రైతుకు టన్ను ఒక్కింటికి ఎంతో కొంత మద్దతు ధర ఒక వంద రూపాయలు అయినా సరే, యాభై రూపాయలైనా సరే ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరముంది. దానికి ఏదైనా ప్రోత్సాహాన్నిచ్చే ఆలోచన వుందా? అని చెప్పవలసిన అవసరముంది. ఇక చివరిగా నష్టాల్లో వున్నటువంటి ఫ్యాక్టరీలకు అనుబంధ సంస్థలైన కో-జనరేషన్, ఇథనాల్ ఇండస్ట్రీల ఏర్పాటుకు ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన ఏదైనా ప్రభుత్వం చేస్తుందా? అన్నది చెప్పవలసిన అవసరమున్నది.

డా. జె. గీతారెడ్డి : సార్, ఇలాంటి ప్రశ్న వేసినందుకు గౌరవ సభ్యులను నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే బహుశా చరిత్రలోనే చెరకు రైతులకు గాని, ప్రభుత్వ ఆధీనంలో వున్నటువంటి చక్కెర కర్మాగారాలకు గాని ఇంత సహకారం చేసిన ప్రభుత్వం ఏదీ, ఎప్పుడూ లేదు. గత ప్రభుత్వం అన్నీ ప్రైవేటీకరిస్తే, అమ్మేస్తే, వాటిని మేము మళ్లా పునరుద్దరించి ఈ రోజు....

(అంతరాయం)

సార్, నిజంగా వారు ప్రశ్న వేసారు కాబట్టి చెప్పాల్సిన అవసరం కూడా వుంది. వారు అమ్మినవి, మేము అధికారంలోకి వచ్చినపుడు వాస్తవంగా మనకు 18 ప్రభుత్వ చక్కెర కర్మాగారాలు వుంటే, గత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసి, నిర్వీర్యం చేయడమే కాదు, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, 7 ఫ్యాక్టరీలను వాళ్లు చాలాచాలా చౌకధరలకు అమ్మివేయడం జరిగింది. ఆ 7 ఫ్యాక్టరీలు ఏమిటని వారు అడిగారు. శ్రీ హనుమాన్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, ఏఎస్ఎమ్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, నాగార్జున కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, నంద్యాల కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, పాలేరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, వెస్ట్ గోదావరి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, ఏడవది ఆముదాలవలస షుగర్ ఫ్యాక్టరీ. కానీ దీని విషయం కోర్టులో వుంది. ఎంత ధరకు ఈ షుగర్ ఫ్యాక్టరీలను అమ్మారంటే మీరు ఆశ్చర్యపోతారు సార్. ఏఎస్ఎమ్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ రు. 3 కోట్లు, నాగార్జున కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ రు. 5 కోట్లు, నంద్యాల రు. 6 కోట్లు, పాలేరు రు. 9 కోట్లు, ఒక్క ఆముదాలవలస రు. 6 కోట్లు, హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ రు. 11 కోట్లైతే, ఒక్క వెస్ట్ గోదావరి కోపరేటివ్ షుగర్

ఫ్యాక్టరీ మాత్రం రు. 36 కోట్లకు అమ్మడం జరిగింది. ఇంత దయనీయమైన పరిస్థితి వుంటే, మా ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు మరి చెరకు రైతులు 4 లక్షల మంది వున్నారు, 30 లక్షల మంది చెరకు రైతు కూలీలున్నారు, ఇంతమందినీ ఆదుకోవాలని వారు మొరపెట్టుకుంటే ఎన్నికలు అవ్వగానే మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఆగష్టు 2004 లోనే, 8 కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించిన ఘనత ఈ ఒక్క రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వానికే చెందుతుందని నేను గట్టిగా చెప్పగలుగుతున్నాను.

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

సార్, వాళ్లకు మాట్లాడే హక్కు లేదండీ. మీరు మధ్యలో మాట్లాడవద్దు, ప్లీజ్... జస్ట్ గమ్మున వినండి, అంతే. సార్, ఇన్ని ఫ్యాక్టరీలు మేము తెరిపించాము సార్. ఈ ఫ్యాక్టరీలకు...

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

సార్, తరువాత గౌరవ సభ్యులు అడిగిన విధంగా మేము ఎంత ఖర్చు పెట్టామో కూడా చెప్పదలుచుకున్నాను. మేము మొత్తం ఈ మూడు సంవత్సరాలలో we started revival in 2004 August, part of 2004, 2005, 2006 and 2007 కు వచ్చేసరికి ఇవి నిలదొక్కుకోలేవని మాకు తెలుసు సార్. ఈ బక్కచిక్కిన చెరకు రైతు నిలదొక్కుకోలేడు కాబట్టి, ఏదోవిధంగా ఆదుకొన్నవిధంగా వుండాలని చెప్పి, వీళ్లకి 9 సంవత్సరాల పాలనలో ఆ ఆలోచన రాలేదు. మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వెళ్లి ఆధునీకీకరణకు, విస్తరణకు, కో-జనరేషన్‌కు రు. 266 కోట్లు మేము కేంద్రం నుంచి మంజూరు చేయించుకోవడం జరిగింది. అందులో కూడా కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డి గారి చొరవ వల్ల Government of Andhra Pradesh has stood guarantee to Rs. 122 crore. పర్చేజ్ ట్యాక్స్ కూడా వాళ్లకు కట్టడం జరుగుతూ వుంది. ప్రతి ఏటా రు. 100 కోట్లు పర్చేజ్ ట్యాక్స్ కూడా రైతులకే వచ్చేటట్లు చూస్తున్నాము. అలాగే ఈక్విటీ క్రింద కొన్నింటికి పాజిటివ్ నెట్‌వర్త్ లేకపోతే ఈక్విటీ క్రింద రు. 79 కోట్లు షేర్ క్యాపిటల్ క్రింద మేము పెట్టడం జరిగింది. అలాగే బకాయిలు కూడా కట్టలేని పరిస్థితిలో వుంటే రు. 62 కోట్లు మేము వాళ్లకు cane price dues కొరకు కట్టడం జరిగింది. అలాగే non-agreemented cane గత సంవత్సరం చాలామంది వేసుకొని దయనీయ స్థితికి దిగజారుతున్నారని చెప్పి రు. 6 కోట్ల 50 లక్షలు sugar recovery loss క్రింద మేము యాజమాన్యాలకు ఇవ్వడం జరిగింది. మెదక్ జిల్లాలో ట్రాన్స్‌పోర్టేషన్‌కు కూడా రు. 1.10 లక్షలు ఇవ్వడం జరిగింది. అక్కడికి పోయి ఎన్.డి.ఎస్.ఎల్ అమ్మేసిన తరువాత మెదక్‌కు నీళ్లంతా పోయి దర్నా పెట్టడం నిజంగా హాస్యాస్పదంగా వుందని మా సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు ః చెరకు రైతులకు మద్దతు ధర గురించి చెప్పండి.

డాక్టర్ జె. గీతారెడ్డి ః మీరేం ఇచ్చారో మీరు చెప్పాలి ముందు. అసలు మీరు అడిగే అవకాశం ఇవ్వకూడదు మీకు. అడిషనల్ ప్రైసెస్ కూడా మేము రు. 20 కోట్లకు చెల్లించాము. అలాగే బెల్లం కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ద్వారా రు. 2.50 కోట్లు చెల్లించాము. అంటే సార్, ఈ ప్రభుత్వం రు. 400 కోట్లు ఈ మూడున్నర సంవత్సరాలలో ఖర్చు పెట్టిందని చెబుతున్నాను. ఆ ప్రభుత్వం అన్నీ అమ్మివేస్తే, మేము పునరుద్ధరించడమే కాకుండా expansion, co-generation, modernisation క్రింద మన గవర్నమెంట్ రు. 400 కోట్లు ఖర్చు పెట్టింది. అందులో భాగంగా రు. 266 కోట్లు Government of India ఇస్తుందంటే మొత్తంగా ఇక్కడ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిధులు కలిపి రు. 660 కోట్లు మేము ఖర్చు పెట్టడం జరిగింది.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Yes, Minister garu...

DR. J. GEETHA REDDY: Sir, I have lot of other information please.

(అంతరాయం)

సార్ ఆయన అడిగారు. ఇప్పుడు ఫస్ట్ ఫేజ్‌లో ఈ చోడవరం మొదలైన ఫ్యాక్టరీలకు ఒక్కొక్క ఫ్యాక్టరీకి మీరు ఎంత ఇస్తున్నారని అడగడం జరిగింది. ఈ మొదటి దశలో వచ్చిన ఫ్యాక్టరీలకు చోడవరం ఫ్యాక్టరీకి రు. 24.46 కోట్లు ఇస్తున్నాము. అలాగే వెంకటేశ్వర కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి రు. 34.25 కోట్లు, తాండవకు రు. 30 కోట్లు, కొవ్వూరుకు రు. 20.85 కోట్లు, మొత్తంగా రు. 109.60 కోట్లు మేము ఇస్తున్నాము. ఇవన్నీ ఫస్ట్ ఫేజ్‌లోనే ఇస్తున్నాము. అలాగే ఆయన అడిగారు.

ఉ.10.20

ఈ షుగర్ ఫ్యాక్టరీస్‌లో కాంప్లెక్సులు ఏమైనా పెడతారా అని అడిగారు. మేము ప్రయత్నం చేసేది ఏమంటే ఏమైనా ప్రయివేటు సంస్థలు ముందుకు వచ్చి ఎథినాల్ కాని డిస్టలరీస్ కాని పెడితే మంచిదని చెప్పి హెచ్‌పిసిఎల్‌తో మేము సమాలోచనలు చేస్తున్నాము. వాళ్లు నిర్ణయించుకుంటే విశాఖపట్టణం జిల్లాలో 4, విజయనగరం జిల్లాలో ఒకటి, ఒక డిస్టలరీ క్రింద, అలాగే చిత్తూరులో ఉన్న రెండు, నెల్లూరులో వున్న ఒకటి, కడపలోవున్న ఒకటి కలిపి ఇంకో డిస్టిలరీ క్రింద వాళ్లు తీసుకుంటే, రేపు వాళ్లకి ఇలాంటి సమస్య వస్తే తట్టుకొనే శక్తి వస్తుందని చెప్పి ఈ ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచన చేసి చెరకు రైతును ఆదుకుంటుంది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ఇంతవరకు ఎవరు చేయలేదు చెరకు రైతుకి. వాళ్లు చెరకు రైతును విస్మరించారు, వాళ్లు ఫ్యాక్టరీలను అమ్మేసి రైతులను రోడ్లకు ఈడ్చారు. ఈ రోజు చెరకు రైతును ఆదుకుంది అంటే ఈ ప్రభుత్వం అని చెప్పి మరొకసారి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## లోకాయుక్త తీర్పుల అమలు

ప్రశ్న నెం . 170 (9488)

శ్రీ జి.కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్) - గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉన్నత స్థాయిలో అవినీతిని అరికట్టేందుకు రాష్ట్రంలో లోకాయుక్తను ఏర్పాటు చేసి ఎన్ని సంవత్సరాలు గడిచింది?

ఆ) ఇంతవరకు లోకాయుక్తలో రిజిస్టరు అయిన కేసులు ఎన్ని, వాటిలో తీర్పు ఇచ్చిన కేసులు ఎన్ని?

ఇ) ఆ తీర్పులను ఎంత మేరకు అమలు చేయడం జరిగింది?

ఈ) లోకాయుక్త లక్ష్యాలు ఏ మేరకు సాధించడమయింది?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (ముఖ్యమంత్రిగారి తరుపున)(శ్రీ డి.శ్రీనివాస్):**

అ) ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ 15-11-1983 నుండి పనిచేయడం ప్రారంభించింది 24 సంవత్సరాలు పూర్తి అయ్యాయి

ఆ) 1-3-2008 నాటికి లోకాయుక్తలో రిజిస్టరు అయిన కేసులు మొత్తం 51,199. 49,897 కేసులలో ఉత్తర్వులు, ఆదేశాలను ఇవ్వడంమయింది. 1,302 కేసులు పెండింగ్‌లో వున్నాయి.

ఇ) ప్రభుత్వం తీసుకోవలసిన అవసరమయిన తదుపరి చర్యలను సూచిస్తూ ఆ సంవత్సరంలో గౌరవ లోకాయుక్త సరిష్కరించిన ముఖ్యమయిన కేసులను పేర్కొంటూ, సదరు చట్టం క్రింద నిర్వహించిన పని గురించి వార్షికంగా ఒక సమగ్ర నివేదికను లోకాయుక్త గవర్నరుగారికి సమర్పిస్తుంది. 1995 వరకు లోకాయుక్త అందజేసిన వార్షిక నివేదికలను, ఆ కేసులలో లోకాయుక్త వెలిబుచ్చిన అభిప్రాయాలకు సంబంధించి తీసుకున్న చర్య నివేదికలపై, వివరణాత్మక వివరణతోపాటు వార్షిక నివేదికలను శాసన సభకు సమర్పించడమయింది. సచివాలయంలోని వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదికలు అందవలసి వున్నందున, 1996 నుండి 2006 సంవత్సరాల వరకు లోకాయుక్త అందజేసిన వార్షిక నివేదికలను శాసనసభ సమక్షంలో వుంచవలసి వుంది.

ఈ) లోకాయుక్తను ఏర్పాటు చేయడానికి గల ముఖ్య ఉద్దేశాలను సాధించడమయింది.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు మన దేశంలో, మన రాష్ట్రంలో విపరీతంగా చర్చ జరుగుతున్న అవినీతి, ఉన్నతస్థాయిలో ఉన్నటువంటి అవినీతిని అరకట్టవలసిన అవసరం వుందని చెప్పి ఈ రోజు అన్ని రాజకీయ పార్టీల ముందు, సంస్థల ముందు ప్రధానమైన ఎజండా ఉన్నటువంటి ఈ పరిస్థితులలో ఉన్నత స్థాయిలో అవినీతిని అరికట్టేందుకు మన రాష్ట్రంలో ఏర్పడినటువంటి లోకాయుక్త ఏ రకంగా పనిచేస్తుందో ఈ రోజు మంత్రిగారి సమాధానం అద్దం పడుతుంది. ప్రతి సంవత్సరం లోకాయుక్త వార్షిక నివేదిక గవర్నరుగారికి ఇస్తుంది. ఆ సంవత్సరంలో చేసిన కార్యక్రమాలు అన్ని కూడా చట్టబద్దంగా గవర్నరు గారికి నివేదిక ఇస్తారు. గవర్నరుగారు, ప్రభుత్వం ద్వారా శాసన సభకు ఆ రిపోర్ట్సు ప్రవేశ పెట్టాలి. దురదృష్టం, 13 సంవత్సరాలుగా శాసన సభకు లోకాయుక్త ఇచ్చిన నివేదికలను వరుసగా ప్రవేశపెట్టకపోవడం అన్నది ఉన్నత స్థాయిలో అవినీతిని అరికట్టడం కోసం ఏ రకంగా చర్యలు తీసుకుంటాము అనేది పూర్తిగా అద్దంపడుతుంది. ఇంతకంటే దురదృష్టకరం ఈ శాసనసభ యొక్క గౌరవాన్ని శాసనసభయొక్క ప్రాముఖ్యతను లోకాయుక్త ప్రధానమైన ఉద్దేశ్యాలను ఏ రకంగా మనం నిర్వీర్యం చేస్తున్నామో మీరు ఆలోచన చేయవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. ఈ రోజు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక ప్రధానమైన పవిత్రమైన ఆలోచనతోటి లోకాయుక్తను ఏర్పాటు చేస్తే 13 సంవత్సరాలుగా రిపోర్ట్సు మన అసెంబ్లీలో పెట్టడం లేదు. నివేదిక ఇచ్చిన కూడా ఉపయోగం లేకుండా పోయింది. ఈ రోజు సెక్రటేరియట్‌కు పంపించామని మంత్రిగారు చెప్పారు. బ్యూరోక్రసి చట్ట సభలను ఏ రకంగా డామినేట్ చేస్తున్నదో చట్ట సభలను ఏ రకంగా నిర్వీర్యం చేస్తున్నదో దీని కంటే వేరే నివేదిక అవసరం లేదు. 1995 నుంచి అంటే 19 సంవత్సరాల నుంచి నివేదికలు సెక్రటేరియట్‌లో వివిధ అధికారుల దగ్గర వుంటే ఈ రోజువరకు కూడా శాసన సభకు రాకపోవడం అనేది స్పీకర్‌గారు, మన శాసన సభ, అందరు ఆలోచన చేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ రోజు 49,897 కేసులు అసెంబ్లీకి సమర్పించవలసి ఉన్నాయి. అందులో ఎన్ని సమర్పించారు, ఇంకా ఎన్ని సమర్పించాలి? లోకాయుక్త పెట్టి 24 సంవత్సరాలు అయితే అందులో 13 సంవత్సరాలు నివేదికలు రాలేదు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను 2003-04లో మన శాసన సభ్యురాలు శ్రీమతి పిల్లి అనంతలక్ష్మి గారికి సంబంధించి సెప్టెంబరులోలోకాయుక్త ఒక నివేదిక స్పీకర్‌గారికి ఇవ్వడం జరిగింది. శాసన సభ్యురాలుపైన వచ్చిన ఆరోపణలు దర్యాప్తు చేసి మేము నివేదిక ఇచ్చాము దాని గురించి ఈ రోజువరకు అతిగతిలేదు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎల్లంపల్లిపైన కూడా వచ్చిన ఆరోపణలపైన లోకాయుక్త నివేదిక ఇచ్చారు. నివేదిక ఇచ్చిన తరువాత కూడా ఈరోజువరకు అతిగతిలేదు. ఎల్లంపల్లిపైన నివేదిక లోకాయుక్త రిజిస్ట్రార్ దగ్గర వున్నది. హైకోర్టు కూడా

డైరక్షన్ ఇచ్చినా కాని ఎల్లంపల్లి నివేదిక రావడం లేదు. పవిత్రమైన ఆలోచనతోటి లోకాయుక్త ఏర్పాటు చేశారు. ఎప్పటిలోపల అసెంబ్లీకి ఈ నివేదికలు ఇస్తారు? ఎల్లంపల్లిపైన యాక్షన్ టేకెన్ రిపోర్టు ఎప్పుడు ఇస్తారో చెప్పవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, వాస్తవంగా లోకాయుక్త ఒక చక్కని ఉద్దేశ్యంతో 1983లో ప్రారంభించడం జరిగింది. వాస్తవంగా లోకాయుక్తకు కేసులను బట్టి 49 వేల పైచిలుకు కేసులపై యాక్షన్ తీసుకోవడమే కాకుండా వాళ్లు ఇచ్చిన రిపోర్ట్సును బట్టి డిపార్టుమెంటుకు యాక్షన్ తీసుకోవలసిందిగా పంపడం, లోకాయుక్త ఒక నిర్ణయం తీసుకున్న తరువాత unlike A.C.B. and other things-- దానిని మార్చే అధికారం ప్రభుత్వానికి వుండదు. కనుక దానిని ఖచ్చితంగా అమలు చేయవలసిందే అదే జరుగుతావున్నది. నేను వారితో ఒక విషయంలో ఏకీభవిస్తాను. 1996 నుంచి ఇప్పటివరకు నివేదికలు సమర్పించకపోవడం వాస్తవంగా పొరపాటు . దానికి కారణాలు కూ డా రెవ్యూ మీటింగ్సులో తెలుసుకోవడం జరిగింది. ఇప్పుడు 2003-04 వరకు ఆల్‌మోస్టు రిపోర్ట్సు అన్నీ రెడీగా ఉన్నాయి. ఈయొక్క బడ్జెటు సెషన్ అయ్యే లోపల 2003 వరకు నివేదికలు అన్నిటిని కూడా అసెంబ్లీకి సమర్పించడం జరుగుతుంది. నేను ఒకటే అధికారులకు ఆదేశించాను. ఏ కేసు అయినా పెండింగ్‌లో వుంటే పెండిన్సీని మీరు దృష్టిలో పెట్టుకొని నివేదికలు సమర్పించకపోవడం కరెక్టు కాదు. ఒక సంవత్సరం సమర్పించకపోతే తక్కినవి ఇవ్వవచ్చు కాని పెడింగ్ పెట్టడం మంచిది కాదు. 1996లో సింహచలం భూములకు సంబంధించిన రిపోర్టు అన్నది క్లారిటితో రానందువల్ల వేరేవి పెడింగ్ పెట్టడం కరెక్టు కానే కాదు అనే మాట నేను చెప్పడం జరిగింది. 2003వరకు అసెంబ్లీ సెషన్ ఎండింగ్ లోపల నివేదికలు పెడతామనే మాట నేను సభకు తెలియచేస్తున్నాను. శ్రీమతి పిల్లి అనంతలక్ష్మీ గారి ఇష్యూ ఆ నాడు ఉన్న గౌరవ స్పీకర్‌గారికి అది సమర్పించడం జరిగింది. వారి పైన తీసుకోవలసిన యాక్షన్ దానిపైన వారు చేసిన రికమెండేషన్సు, యాక్షన్ అనేది స్పీకర్‌గారి పరిధిలోకి వచ్చేది కనుక అది లెజిస్లేచర్ సెక్రటరీగారికి రిఫర్ చేయడం జరిగింది.

ఉ.10:30

కనుక ఈ రిపోర్టు మట్టుకు ఖచ్చితంగా ఈ శాసన సభ ముగిసేలోపు శాసన సభలో పెడుతాము.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ 49, 897 కేసుల ఉత్తర్వులు వచ్చాయి. ఆదేశాలు ఇచ్చారు. 49, 897 కేసులలో ఎన్ని అమలు అయ్యాయి? అందులో పిల్లి అనంత లక్ష్మి గారి కేసు, ఎల్లంపల్లి కేసు వున్నది. కాబట్టి అందులో ఎన్ని అమలు అయ్యాయి ఎన్ని అమలు కాలేదు అనేది చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

MR. SPEAKER: The Minister has said that he will table the report in the House.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, సాధారణంగా గవర్నమెంటుకు రెఫర్ చేసిన కేసులు అన్ని అమలు జరుగుతాయి. ఏదేట్లా వున్నప్పటికి కూడా కేవలం 5 కేసులు ఇంత వరకు అమలు జరుగలేదు. లోకాయుక్త వారు కూడా 35 కేసులు పెండింగులో వున్నట్లుగా 1996 నుంచి 2004 వరకు ఐడెంటిఫై చేశారు. దాన్ని రెవ్యూ చేసిన తర్వాత దానిని ఫాలో ఆప్ చేసిన తర్వాత 30 దాంట్లో అమలు చేయడం జరిగింది. కేవలం 5 కేసులు అమలు జరుగలేదు. అవి పెండింగ్‌లో వున్నాయి. వీటికి సంబంధించి కూడా త్వరలో చర్యలు తీసుకునేట్లు ఆదేశాలు ఇస్తాము.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I have to close it. Do you want to raise anything specific Kishan Reddy garu?

శ్రీ జి. కిషన్ రెడ్డిః నేను ఒకటే అడుగుతున్నాను. ఎల్లంపల్లి కేసుకు సంబంధించి లోకాయుక్త రిజిస్ట్రార్‌కు నివేదిక యిచ్చారా? లేదా? ఆ నివేదిక ఇవ్వాలని హై కోర్టు ఆదేశాలు ఇచ్చిందా? లేదా? ఇచ్చిన తర్వాత ఆ నివేదికను ఎందుకు పెట్టడం లేదు. నేను రెండు కేసుల గురించి అడిగాను. ఒకటి చెప్పారు. రెండవ కేసు చెప్పకుండా ఆపుకుంటే ఎట్లా? తెలుగు దేశం పార్టీది చెప్పారు. కాంగ్రెసు పార్టీ రూలింగ్ వున్నది చెప్పాలి కదా?

MR. SPEAKER: Do you want to add anything Minister garu?

SRI D. SRINIVAS: అధ్యక్షా, 1983వ సంవత్సరం నుండి 2008వ సంవత్సరంలో వున్నాము. 25 సంవత్సరాలు అవుతుంది. ఈ రిపోర్టు మాత్రం ఏదైతే వుందో, The report is under the examination of the Irrigation Department. అదైన తర్వాత సబ్‌మిట్ చేయడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః చాలా పవిత్రమైనటువంటి ఉద్దేశాలతో లోకాయుక్త పెడితే, ఈ రోజు ఈ యొక్క లోకాయుక్తను నిర్వీర్యము చేస్తున్నారు. అవినీతిని ఆరికట్టే విషయంలో అనేక ప్రభుత్వాలు కూడా వచ్చినప్పటికి కూడా ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు. 13 సంవత్సరాలుగా నివేదికలు అసెంబ్లీకి ఇవ్వకపోవడం, ఈ రోజు ఎల్లంపల్లికి సంబంధించిన కేసు చాలా స్పష్టంగా లోకాయుక్త నివేదిక ఇచ్చినప్పటికి కూడా ఇంకా అది ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఎగ్జామినేషన్‌కు వుందని చెప్పడం, పరిశీలిస్తున్నదని, చెప్పడం ప్రజలను తప్పు దారి పట్టించే విధంగా వుంది. వందల కోట్ల రూపాయలకు సంబంధించినటువంటి ఈ కేసు విషయంలో గాని, ఈ రోజు పవిత్రమైన లక్ష్యంతో లోకాయుక్త ఏర్పాటు చేస్తే, ఉన్నత స్థాయిలో అవినీతిని అరికట్టుటకు ఏర్పాటు చేస్తే, ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేసి, లోకాయుక్తను ఎందుకు పెట్టారు? లోకాయుక్తను రద్దు చేసుకోండి. ఈ అసెంబ్లీకి నివేదిక ఇవ్వకపోతే, అసెంబ్లీకి ఆ నివేదిక అవసరం లేదా? ఈ పవిత్రమైనటువంటి సభ ఆలోచన చేయాలి. 13 సంవత్సరాల నుంచి నివేదిక రాకుండా, ఈ రోజు నివేదిక వచ్చిన తర్వాత కూడా ఈ ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహారిస్తున్నది. ఈ రోజు ఎల్లంపల్లికి సంబంధించి, లోకాయుక్తకు సంబంధించి కేసు నివేదికను అసెంబ్లీలో పెట్టనందుకు నిరసనగా నేను ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(బిజెపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

(INTERRUPTIONS)

MR. SPEAKER: Now, I have to close it. The Minister has said that the Government will table the report in the House.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఈ రోజు చాలా ప్రధానమైనటువంటి ప్రశ్న చివరి ప్రశ్న రావడం చాలా దురదృష్టకరం. ఇదే ప్రశ్నకు ఎల్లంపల్లికి చివరి ప్రశ్న రావడం ఏమి సంబంధమో గాని, అప్పుడు కూడా ఇది చివరి ప్రశ్నే వచ్చింది. దయతో తమరు కొంత సమయం కేటాయించడంతో, చాలా మట్టుకు 14 నుంచి

17రోజులు ఇదే ఎల్లంపల్లిపైన డిబేట్ జరిగింది. శాసన సభలో మేము ఆ రోజు అనేకమైన పత్రాలు కూడా పెట్టాము. అయిన ఆ రోజు మంద బలంతో, ప్రభుత్వం ఏ విధంగా ప్రవర్తించిదో, ఆ రోజు అందరం కూడా చూశాము. తర్వాత కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గారు, ఎల్లంపల్లిలో మేము ఏదైతే, తెలుగు దేశం పార్టీ ఆనాడు పత్రాలు సమర్పించినామో, నూటికి నూరుపాళ్లు కరెక్టు అని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, తన యొక్క రిపోర్టులో చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చినాడు. ఒక రాజ్యాంగబద్ధమైన సంస్థ మొత్తం అడిట్ చేసిన తర్వాత, రికార్డులని పరిశీలించిన తర్వాత, అవును. ఈ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకపోయిందని, కాంట్రాక్టర్‌కు లాభం చేకూర్చిందని చెప్పి ఈ యొక్క సిఏజి రిపోర్టును మన శాసన సభలో పెట్టింది. దాని పైన ఎటువంటి యాక్షన్ తీసుకున్నా పాపాన పోలేదు. తర్వాత లోకాయుక్తకు పోయింది. సుమోటో క్రింద లోకాయుక్తలో కేసు వేయడం జరిగింది. అధికారులను అంత పిలిపించడం జరిగింది. ఫైలు అన్ని కూడా అక్కడికి తెచ్చుకున్నారు. సాక్షాత్తు మంత్రిని పిలిపించి విచారణ జరిపించిన తర్వాత ఆ రిపోర్టు కూడా తయారైన సందర్భంలో సీతాపతి ఎవరైతే మహానుబావుడు వున్నారో, ఎవరైతే పూర్తిగా ఈ ప్రభుత్వానికి వారదిగా ఏజెంటుగా పనిచేస్తున్నారో, అతను హై కోర్టుకు వెళ్లి, నేను పబ్లిక్ సర్వెంట్‌ను కాను. నేను ప్రభుత్వానికి అడ్వైజరును మాత్రమే అని చెప్పి, ఒక కుంటిసాకుతో, ఆ రిపోర్టు ఇవ్వకూడదని చెప్పి, హై కోర్టులో వ్యాజ్యం వేశాడు. దాని పైన హై కోర్టు వారు 70 రోజులు అవుతుంది. 70 రోజుల నుంచి చెప్పి, ఖచ్చితంగా ఈ యొక్క రిపోర్టులో ఆ పేరా కూడా చదువుతాను.

(INTERRUPTIONS)

(At that juncture, the mike was withdrawn by the Hon'ble Speaker)

MR. SPEAKER: This is on protest, please. I have to stop you. The question relates to Lok Ayukta.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఒక నిమిషం ఆలస్యం చేయకుండా, forthwith reportను మీరు submit చేయండని, చెప్పి 70 రోజులు అవుతుంటే ఈ ప్రభుత్వం ఇప్పుడేమో, మంత్రి గారు చెబుతున్నారు. ఇంకా ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో అక్కడ పరిశీలన జరుగుతున్నదని చెబుతున్నారు. ఇది పూర్తిగా ఏదో రకంగా సమయాన్ని లాగి, ఈ రిపోర్టును బయట వేయకుండా చేస్తున్నటువంటి కుట్ర. ఒక ప్రాజెక్టుపైన శాసన సభలో చర్చ జరుగుతుంది. ఆ తర్వాత లోకాయుక్త దానిని confirm చేస్తుంది కనుక నేను సూటిగా డిమాండ్ చేస్తున్నాను. It is the most important project. ఈనాడు ఇప్పటికి రూ. 30,000 కోట్లు తెచ్చారు.

MR. SPEAKER: Will you please complete it now?

ఉ.10.40

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

I am sorry! I have to close it. Now, your protest is registered. That is enough.

(INTERRUPTIONS)

What is this? You are a senior member. If you want specific answer from the Minister, you come under different form.

సభలో నార్మల్ ప్రాక్టీస్ ఏమిటంటే, ఎవరయితే ప్రశ్న వేశారో వారు అసంతృప్తిగా వుంటారు కాబట్టి, we are giving them opportunity. క్రొత్తగా ఎవరయితే ప్రశ్న వేయలేదో, వారికి కూడా నిరసన తెలిపే అవకాశాన్ని కల్పిస్తున్నాం. నిరసన తెలిపే సమయంలో if you raise an important matter, which is of

utmost importance for you and your party, I will not dispute it. But ఇది ఒక డిబేట్‌లా అవుతుంది. Definitely, you will be given an opportunity but not through this form. ఈ విధంగా మీరు మాట్లాడితే ప్రభుత్వానికి సమాధానం చెప్పే అవకాశం ఉండదు. అప్పుడు సమాచారం కూడా పూర్తిస్థాయిలో రాదు. ఈ పద్దతిలో మీరు మాట్లాడితే ఈ అంశం పూర్తి కాదు. You can register your protest and complete.

(INTERRUPTIONS)

There are forty thousand cases pending in Lok Adalat. The Minister has said that the report will be tabled by the end of this session.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, ఇది లోక్ అదాలత్ కాదు. లోకాయుక్తకు సంబంధించిన విషయం.

MR. SPEAKER: I am sorry. When so much of pressure comes, I may slip. I stand corrected. It is Lok Ayuktha.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, హౌస్ ప్రొసీడింగ్స్‌తో నేను నూటికి నూరు శాతం తమతో ఏకీభవిస్తాను. కానీ, ఒక అపోజిషన్ పార్టీగా మా బాధల గురించి కూడా తమరు ఆలోచన చేయండి. ఇది అతి కీలకమైన అంశం. ప్రభుత్వ అధికారులు రూ.359 కోట్లు తిన్నారని కాగ్ కూడా కన్‌ఫర్మ్ చేసింది.

మిస్టర్ స్పీకర్‌: దేవేందర్‌గౌడ్ గారూ, మీరు నిరసనలో ఈ విధంగా మాట్లాడితే, సబ్జెక్ట్‌కు ఎంత వరకు న్యాయం చేయగలుగుతారు? మీరే ఆలోచించండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, ఈ అంశం మీద సభలో 17 రోజులు చర్చ జరిగి, కాగ్ రిపోర్ట్ వచ్చిన తర్వాత కూడా ఇప్పటివరకూ ప్రభుత్వం స్పందించలేదు. ఛైర్మన్ గారు ప్రతిపక్ష పార్టీలో వుండి, లోకాయుక్తలో ఫైళ్లు ఉన్నా, లేవని చెపుతున్నారు. ఇది ఎంత అన్యాయం? ప్రభుత్వం అవినీతి, అక్రమాలను పాల్పడుచున్నదని, రాజ్యాంగ బద్దమైన సంస్థలన్నీ చెప్పిన తర్వాత కూడా, ఈ ప్రభుత్వం శాసనసభలో ఆ రిపోర్టు పెట్టడం అన్యాయమా? కాదా? తమరే చెప్పండి. శాసనసభ్యులుగా ఈ రిపోర్టును తెలుసుకునే హక్కు మాకు లేదా? అదే విషయాన్ని ఈరోజు మేము ప్రశ్నిస్తున్నాం. పట్టపగలే ఈ ప్రభుత్వం దోచుకుతింటోందని, మేము అనేక ఆరోపణలు చేశాం. ప్రసార సాధనాల్లో వస్తున్నాయి. రాజ్యాంగ సంస్థలు, కాగ్, లోకాయుక్త కూడా కన్‌ఫర్మ్ చేసిన రిపోర్టును సభలో పెట్టమని మంత్రిగారిని మేము డిమాండ్ చేస్తున్నాం. డిపార్ట్‌మెంట్ రివ్యూలో వుంది అనే కుంటి సాకుతో, సుప్రీంకోర్టు నుండి స్టే తెచ్చుకునే ప్రయత్నంలో ప్రభుత్వ అధికారులు వున్నారు. ఇది ఎంత అన్యాయం? వందల కోట్లు తిన్నారని చెప్పిన తర్వాత కూడా ఈ సభలో రిపోర్టు పెట్టకపోవడం చాలా అన్యాయం. మేము సభ నుంచి వాక్ అవుట్ చేస్తే ఈ సమస్య తీరదు. మేము వాక్ అవుట్ చేస్తే దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా, వారు రెండు నిముషాలు ఆ అంశం మీద మాట్లాడి వెళ్లిపోతారు. తమ పని తాము చేసుకుంటూ పోతారు. అవినీతి, అక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తమరు ఇమీడియట్‌గా, గౌరవ మంత్రిగారు లోకాయుక్త రిపోర్ట్ ఎప్పుడు సభ ముందుంచుతారో, I want straight answer from the Minister. లోకాయుక్త మీద కాగ్ ఇచ్చిన రిపోర్ట్, కాగ్ రిపోర్ట్ మీద ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను, సభలో ఎప్పుడు పెడతారో, ఖచ్చితమైన అభయాన్ని తమరు ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER: This is not correct. I have made it very clear.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, లోకాయుక్తకు సంబంధించి, 1995 నుంచి ఇప్పటివరకు రిపోర్ట్‌లు రాలేదని మేమంటే, అవినీతి అంతం మాకు పంతం, అని పెద్దలందరూ అధికారంలోకి వచ్చారు. ఇదంతా ఎవరి కోసం? వారు తినటానికా? తినిపించడానికా? లోకాయుక్త రిపోర్ట్‌ను పెట్టలేని పరిస్థితులలో ఈ ప్రభుత్వం వుంది. ఈ అంశానికి సమాధానం ముఖ్యమంత్రిగారు లేక మంత్రివర్గం కలెక్టివ్‌గా చెప్పాలి. ఒక్క మంత్రి శ్రీ డి.శ్రీనివాస్ సమాధానం చెపితే ఈ అంశం పూర్తి కాదు. లోకాయుక్తకు మాన్‌డేటరీ పవర్స్ వున్నాయి. మాన్‌డేటరీ పవర్స్ ఉపయోగపడకుండా, మాన్‌డేటరీ బాడీతో వున్నటువంటి ఫంక్షనింగ్ లేకుండా అది డిఫంక్ట్ అయ్యిందా అంటే 1995 నుంచి ఇప్పటివరకూ అది కూడా కాలేదు. దానిని డిఫంక్ట్ చేయండి. లేక సిఫారసు చేయండి. లేదా, తాము అవినీతితోనే పని చేయదలచుకున్నాం, తమని ఎవ్వరూ చూడవలసిన పని లేదు, మేము చెప్పిందే వేదం అని చెప్పండి. పాకిస్తాన్‌లో ముషారఫ్‌కు పట్టిన గతే మీకూ పడుతుంది. లోకాయుక్త ఇచ్చినటువంటి ఫైండింగ్స్ ఏవీ గమనించకపోవడం వల్లనే ఈ రోజు ఎవ్వరూ చేతుల్లో లేరు. మితిమీరిపోతున్నారు. రాష్ట్రంలో ఈ విధంగా రాజకీయ అవినీతి పెరిగిపోతోంది. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మా దగ్గర ఒక సామెత చెపుతారు, ఆవు పోయి చేను మధ్యలో మేస్తే దూడ వచ్చి మారుకు మేస్తుందా? అది ఇంకా నడిచేనులోకి పోతుంది. పాలించే పాలకులే ఈ విధంగా ఉంటే ఈ రాష్ట్రం ఎటుపోతుందో? ఎల్లంపల్లి ప్రాజక్టు విషయంలో జరిగిన అవినీతి గురించి లోకాయుక్త విచారణ చేసింది. దాని గురించి ఎవ రూ పట్టించుకోలేదు. పొన్నాల లక్ష్మయ్య గారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామిన్ చేస్తున్నామన్నారు. ఎగ్జామినేషన్ అంటే ఏమిటి? ఇది ప్రభుత్వం నిర్లక్ష్య భావాన్ని, బాధ్యతా రాహిత్యాన్ని తెలుపుతోంది. అనంతలక్ష్మికి సంబంధించిన అంశం గురించి మిత్రులు శ్రీ కిషన్‌రెడ్డిగారు పదే పదే చెప్పారు. తప్పు చేసినవాడు తన్నులు తింటాడు. ప్రభుత్వం పరోక్షంగా అవినీతిని ప్రోత్సహిస్తున్నారు, కాబట్టి సీపీఎమ్ పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తు న్నాం.

MR. SPEAKER: After registering the protest, the matter will be closed.

శ్రీ చాడ వెంకటరెడ్డి: అధ్యక్షా, లోకాయుక్తలో 51,199 కేసులు రిజిష్టర్ అయితే, అందులో 49,897 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అర్థమవుతోంది. అంటే అవినీతికి అద్దం పట్టే రీతిలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఉందని వాటి తీరుతెన్నులనుబట్టి తెలుస్తోంది. లోకాయుక్తకు సంబంధించిన విషయంలో ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టులో జరిగిన విషయాలపై ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామిన్ చేస్తున్నామని మంత్రిగారు తెలిపారు. పీఏసీ తరపు నుంచి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులను రివ్యూకి పిలిస్తే వారు ఫైళ్లన్నీ లోకాయుక్తలోనే పెండింగ్ వున్నాయని, లోకాయుక్త నుండి తమకు పేపర్లు రావడం లేదని ఆ అధికారులు తెలిపారు. నిన్న పేపర్లో చూస్తే సీతాపతిరావు సుప్రీంకోర్టుకు వెళ్లి లోకాయుక్తలోనే పెండింగ్ ఉన్నట్లుగా స్టే తెచ్చుకున్నట్లుగా వుంది. అంటే ఈ అంశంలో అవినీతి బట్టబయలు కాకుండా స్టే తెచ్చుకొన్నట్లుగా వుంది. రాజకీయ నాయకులు పూర్తిగా అవినీతితో భ్రష్టు పట్టిస్తున్నారని ప్రజలు ఇప్పటికే అనుకుంటున్నారు. బడ్జెట్ సెషన్‌లో రిపోర్టు పెడతామని మంత్రిగారు అన్నారు కానీ, ఏ రోజు దానిని ప్రవేశపెడతారో చెప్పలేని పరిస్థితిలో వారున్నారు. అందుకే సీపీఐ పార్టీ తరపున మేం నిరసన తెలియచేస్తున్నాను.

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

MR. SPEAKER: The matter is closed. I am very categorical on this. What is this? Minister garu! Do you want to add anything?
ఉ.10.50

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ఆందోళన వ్యక్తం చేశారు.....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఎల్లంపల్లి మీద .....

శ్రీ డి. శ్రీనివాస్ : ఎల్లంపల్లే కాదు, ఇంకా చాలా ఉన్నాయి. వారి ఆందోళనతో నేను ఏకీభవిస్తున్నాను. నేను ఇంతకు ముందు జవాబు చెప్పేటప్పుడే అన్నాను ఏళ్ల తరబడి నివేదికలు సమర్పించలేదు, అది మంచిది కాదు అని. అది ఏ ప్రభుత్వంలో జరిగినా. 1996 సం. నుండి సింహాచలం స్కాండల్ విషయం పెండింగులో ఉంది. I don't approve of it. I don't appreciate it. కాని అది జరిగింది. గతంలో ఎల్లంపల్లి ప్రాజక్టు ఇష్యూపైన 17 రోజులు మాట్లాడమన్నారు. As far as Lok Ayukta is concerned, నేను క్లారిటీతో నాకు ఉన్న సమాచారాన్ని బట్టి చెపుతున్నాను. కాని ఈవేళ ఒక అంశాన్ని పట్టుకుని, పాత చరిత్ర అంతా వదిలివేసి, ఇప్పుడు ఉన్న ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కరెక్టు కాదు. గతంలో సింహాచలం స్కాండల్ విషయం ఎందుకు పెండింగులో ఉంది? దానిపైన ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? ఆ ఇష్యూ పెండింగులో ఉండటంతో, ఆ సంవత్సరం నుండి పెండింగు పెండింగు ఇప్పటి వరకు కొనసాగింది. అయితే మీరు ఇప్పుడు ప్రస్థావిస్తున్న ఎల్లంపల్లి ఇష్యూ గురించి you come in a different way. Kindly take permission of the Speaker and then have a discussion. దానికి సంబంధిత మంత్రిగారు జవాబు చెపుతారు. అయితే లోకాయుక్త సంస్థకు సంబంధించినంతవరకు నేను చెప్పాను. పిల్లి అనంతలక్ష్మి కేసుకు సంబంధించినంతవరకు, లోకాయుక్త రెఫర్ చేసిన తరువాత, దాన్ని గవర్నమెంటుకు పంపించిన తరువాత, that has been referred to the Secretary, Legislature. అది స్పీకర్ పరిధిలోకి వస్తుంది కాబట్టి, Government has referred to the Secretary, Legislature. We are very specific. అయితే ఇన్ని సంవత్సరాల పాటు నివేదికలు సమర్పించని విషయంలో జరిగిన డిలేను నేను కండోన్ చేయమని చెప్పడం లేదు. అది మంచిది అని కూడ అనడం లేదు. మమ్మల్ని ఏం చేయమంటారు అధ్యక్షా, అది మా ఖర్మ. We have inherited from them. We are trying to rise to the occasion. So, help us.

(తెలుగుదేశం పక్షం నుండి అంతరాయం)

MR. SPEAKER: That is enough. Now, the matter is closed.

(అంతరాయం)

ఇంకా ఫర్దర్‌గా కొత్త పద్ధతులుండవండీ !

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

This is not a practice at all. మీరు నిరశన తెలుపుతామన్నారు తెలిపారు. You can't continue like this. ఇంకొక 15 రోజులు తీసుకుంటారు ఈ సబ్జెకు మీద? What is this?

(లోకాయుక్త ఫైల్స్ సభ ముందు పెట్టాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

## స్వల్పవ్యవధి ప్రశ్నలు (అనుబంధము-1)
## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-2)

MR. SPEAKER: Both the Short Notice Questions are deemed to have been answered.

MR. SPEAKER: Now, Tea Break for ten minutes.

(The House then adjourned at 10.54 AM for Tea)

**(After the tea break, the House re-assembled at 11.18 a.m with the Hon'ble Speaker in the Chair)**

## సభాసమక్షము నందు ఉంచబడిన పత్రములు

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

1. "A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2006-2007, in compliance with Sections 617,619, 619-A and 619-B of the Companies Act, 1956.
2. "A copy of the Notification issued in G.O.Rt.No.166, Transport, Roads & Buildings (TR,1) Department, dated 31st January, 2008, as required under Section 9(2) of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

SRI M.A.GAFFOOR: Zero hour Sir.

MR.SPEAKER: All the issues are closed. Now, we will take up demands. No, Zero hour today. We will take up demands. CPI and CPI(M) wanted a Statement. Even TDP wanted a Statement. That will be done. First let us take up Bills.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT: Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

(At that stage, Members belonging to TDP rushed to the podium)

ఉ. 11.10

( పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇవన్నీ ఏమిటండీ కొత్త సాంప్రదాయాలు ? They are just introducing the Bills. What are the new practices you wanted to do? It is not good. Please go back. Bills are being introduced. Please go back to your seats. It is not proper.

## 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (రెండవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT: Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## సభా కార్యక్రమం

## ఎల్లంపల్లిపై లోకాయుక్త నివేదికను హౌస్‌లో వుంచడం గురించి

*( ' ఎల్లంపల్లిపై నివేదికను – సభలో పెట్టాలి ' అని స్పీకర్ పోడియం వద్ద నున్న తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేసారు )*

దయచేసి ఒక్క నిమిషం మీ సీట్లలోకి వెళ్లండి. For a minute. I want to set the records straight. Please go to your seats. అసలు ఇక్కడకెందుకు వచ్చారో మీకు అర్థమైందా ? Kindly go back to your seats. There is a total confusion. What is this? You please go back to your seats. For a minute you please go back to your seats.

( పోడియం వద్ద నున్న సభ్యులచే తిరిగి అంతరాయం )

( ' హై కోర్టు ఆదేశాలను అమలు చేయాలి ' అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేసారు)

This kind of behaviour is not good. I am advising the Hon'ble Members to please go back to their seats.

( ‘ అవినీతిపై నివేదికను సభలో పెట్టాలి ’ అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేసారు )

మీరు దీనిపై మాట్లాడాలంటే వే రే రూపంలో రండి. కాని వేరే అంశాన్ని తీసుకొచ్చి ఇందులో పెడతామంటే కష్టం .

( తిరిగి అంతరాయం )

మీరు నాకు వేరే మార్గం లేకుండా చేస్తున్నారు. This matter does not relate to that issue at all. The issue before the House is demands. Please go back to your seats now.

(INTERRUPTIONS CONTINUED)

I am requesting the Members to go back to their seats. This is not good.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

You are compelling the Chair to name you. This way the House cannot run. Please go back.

(INTERRUPTIONS FROM DR.N.JANARDHANA REDDY)

Janardhana Reddy Garu, is this the way the House should function? On Lok Akyukta question, you have already registered your protest. Even though you are not a signatory, I have allowed you. After 9.30 a.m., it is single supplementaries. In spite of that, I have allowed everybody. It will not be allowed any more. Please.......

(INTERRUPTIONS CONTINUED)

My last and final appeal to the Members is to go back to their seats. I am appealing to all the Hon'ble Members who have come to the podium not to disrupt the House. Please go back to your seats.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

Yes, Minister for Legislative Affairs, there is no other option but to name them.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, చాలా ఓపిగ్గా సభను నడిపించడానికి తమరు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. దురదృష్టవశాత్తు ప్రధాన ప్రతిపక్షం సభా కార్యక్రమాలు సవ్యంగా నడవడానికి ఏ మాత్రమూ దోహదపడడం లేదు. ప్రతి సంఘటనలోనూ కూడా తమరు కొంచం సర్దుబాటు అవుతుందనే మంచి ఉద్దేశ్యంతో సందర్భం లేకపోయినా కూడా కొన్ని మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నారు. దాంతో తృప్తి పడకుండా సభా కార్యక్రమాలకు విఘాతం కల్పించడం వారికి నిత్యకృత్యమైపోయింది. కాబట్టి తమరి ఆదేశం ప్రకారం మనసు చంపుకుని, బాధాకరమైనా కూడా వారిని బయటకు పంపించవలసి వస్తోంది.

## ప్రభుత్వ తీర్మానం

### తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి

Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri N. Amarnatha Reddy
Smt.Padala Aruna
Sri K.Atchannaidu
Sri Ch.Ayyannapatrudu
Sri Ch.Babu Ramesh
Sri Karanam Balarama Krishna Murthy
Sri Nara Chandrababu Naidu
Sri Errabelli Dayakar Rao
Sri T.Devender Goud
Sri M.Govinda Reddy
Sri B.C.Govindappa
Sri K.Harishwar Reddy
Dr.N.Janardhan Reddy
Sri K.Jogulu
Sri K. Kala Venkata Rao
Sri P.Keshav
Smt. L. Lalitha Kumari
Sri A.S.Manohar
Sri K.Mohana Rao
Sri P.Narayanaswami Naidu
Sri Vem Narender Reddy
Sri D.Narendra Kumar
Sri Yanamala Ramakrishnudu
Sri D.Ramesh
Sri Ch.Satyanarayana Murty
Smt.A.Sridevi
Sri Kothapalli Subbarayudu
Smt.P.Sujatha
Sri G.Syam Sunder Sivaji
Smt.A.Uma Madhava Reddy
Sri D.Uma Maheswara Rao
Sri Ch.Venkata Rao

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri N. Amarnatha Reddy
Smt.Padala Aruna
Sri K.Atchannaidu
Sri Ch.Ayyannapatrudu
Sri Ch.Babu Ramesh
Sri Karanam Balarama Krishna Murthy
Sri Nara Chandrababu Naidu
Sri Errabelli Dayakar Rao
Sri T.Devender Goud
Sri M.Govinda Reddy
Sri B.C.Govindappa
Sri K.Harishwar Reddy
Dr.N.Janardhan Reddy
Sri K.Jogulu
Sri K. Kala Venkata Rao
Sri P.Keshav
Smt. L. Lalitha Kumari
Sri A.S.Manohar
Sri K.Mohana Rao
Sri P.Narayanaswami Naidu
Sri Vem Narender Reddy
Sri D.Narendra Kumar
Sri Yanamala Ramakrishnudu
Sri D.Ramesh
Sri Ch.Satyanarayana Murty
Smt.A.Sridevi
Sri Kothapalli Subbarayudu
Smt.P.Sujatha
Sri G.Syam Sunder Sivaji
Smt.A.Uma Madhava Reddy
Sri D.Uma Maheswara Rao
Sri Ch.Venkata Rao

(Pause)

The motion was adopted and the Members named were suspended from the service of the House for today, the 11th March, 2008.

MR.SPEAKER: The Members suspended may kindly leave the House.

(MEMBERS BELONGING TO TDP WERE STILL RAISING SLOGANS LIKE “IDEMI RAJYAM, IDEMI RAJYAM, DOPIDI RAJYAM, DONGALA RAJYAM)

(Marshals entered the House and took the Members suspended from out of the House)

ఉ.11.20

## ప్రకటన

## మార్చ్12న చర్చకు తీసుకొనబడు బిల్స్‌కు ఎమెండ్‌మెంట్స్ యిచ్చు గడువు గురించి

MR.SPEAKER : I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Wednesday, the 12th March, 2008 and the amendments to the Bills will be received up to 1.00 P.M. on 12th March, 2008.

1. The Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property ) Bill, 2008 (L.A.Bill No.2 of 2008)

2. The Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 (L.A. Bill No. 4 of 2008)

3. The Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 (L.A.Bill No.5 of 2008).

4. The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (L.A.Bill No.6 of 2008)

5. The Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (L.A.Bill No.9 of 2008)

6. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Amendment) Bill, 2008 (L.A. Bill No. 1 of 2008)

7. The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 (L.A.Bill No.3 of 2008)

8. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.7 of 2008)

9. The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 (L.A.Bill No.8 of 2008)

10. The Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas (Development) (Second Amendment) Bill, 2008 (L.A.Bill No.10 of 2008).

## 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XXVII** | **(27)** | - | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. **XXVIII** | **(28)** | - | పశు సంవర్థనం, మత్స్యాగారం |
| అభ్యర్థన నెం. **XXX** | **(30)** | - | సహకారం |
| అభ్యర్థన నెం. **XXXVIII** | **(38)** | - | పౌరసరఫరాల నిర్వహణ |

(ప్రతిపాదించబడినవి)

SRI N. RAGHUVEERA REDDY : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 2106,80,14,000/- under Demand No. XXVII (27) - Agriculture."

SRI MANDALI BUDDHA PRASAD : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 829,88,72,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries."

SRI FAREEDUDDIN MOHAMMED : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 358,66,08,000/- under Demand No. XXX (30) - Cooperation."

SRI KASU VENKATA KRISHNA REDDY : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 2129,02,04,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration."

MR. SPEAKER : Demands moved. Cut Motion Nos.513 to 606 are deemed to have been moved. Now we will take up the demands.

( గౌరవ సిపిఐ., సిపిఎం., పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి స్టేట్‌మెంట్ ఇప్పించండి, ఇప్పించండి అని అనసాగారు )

మిస్టర్ స్పీకర్: స్టేట్‌మెంట్ అడిగారు. అటూ, ఇటూ కొంచెం అవుతుంది. The Minister is aware of it. He will come. The moment he comes we will take it up. Today itself we will take it up.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఉదయం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి తయారుగా ఉన్నారు. రోశయ్యగారు అమెండ్‌మెంట్ అని అన్నారు.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు వచ్చాక తీసుకుందాము. అప్పటి వరకుడిమాండ్స్ తీసుకుందాము.

డా.కె. రోశయ్య: వారు అనుమతి ఇస్తే మ.1.00 కు స్టేట్‌మెంట్ చేద్దాము.

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూలు): ఏమైనా ముహూర్తమా? మ.1.00కి అని 1.30కి అడ్జర్న్ చేస్తారు.

మిస్టర్ స్పీకర్ : మనం స్టేట్‌మెంట్ తీసుకుందాము. The minute the Minister comes, we will take it up. మంత్రిగారు సమాచారం తీసుకొని వస్తారు. అంతకన్నా ముందు వస్తే ముందుగానే స్టేట్‌మెంట్ తీసుకుందాము.

( అంతరాయం )

లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ చెప్పారు. ఇప్పటికిప్పుడు బ్రేక్ ఇచ్చి చెప్పలేముకదా.

డా. కె. రోశయ్య: ప్రభుత్వానికి వేరే అభిప్రాయం ఉంది కానీ, స్టేట్‌మెంట్ చేయకుండా ఉండాలని కాదు. మొట్టమొదట చెప్పేదేమంటే దీనిలో అభిప్రాయబేధాలు లేవు. జరిగిన సంఘటనను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. వివరాలతో కూడిన స్టేట్‌మెంట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఒంటి గంటకు అంటే, మరో అర గంటలో కార్యక్రమాలు మారుతాయని ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇవ్వండి అంటే ఎలా? సభలో అజెండా ఉంది. దానిని ప్రక్కన పెట్టి ఇది అవసరమైన సమస్యఅనే ఉద్ధేశ్యంతో ఆందోళన పడుతున్న సమస్య కాబట్టి ఒంటి గంటకు చేస్తామన్నాము. దీనికి అంగీకరించకుండా ఇప్పుడే పిలిపించండి అంటే సభను ఎలా నడిపేది?

( శ్రీ గాదె వెంకటరెడ్డి గారు ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇప్పించండిఅని అనసాగారు )

వెంకటరెడ్డిగారికి అజెండా అవసరం లేదు అంటే వారు చెప్పినట్లు చేస్తాము. ఇక అజెండా ఎందుకు?

మిస్టర్ స్పీకర్: ఒంటి గంటకు అన్నారు. చేద్దాము. ఒకవేళ ముందుగానే మంత్రిగారు వస్తే స్టేట్‌మెంట్ ముందుగానే తీసుకుందాము.

## 2008-09 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై ఏడవ రోజు ఓటింగ్

డా.ఎస్. శైలజానాథ్ (సింగనమల): అధ్యక్షా, సంక్షేమ డిమాండ్ మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. 2008-09 సంక్షేమ డిమాండ్ మీద లోతుపాతులకు పోయే ముందు ఒక్కసారి సంక్షేమాన్ని, సంక్షేమ రంగాన్ని చూసుకోవలసిన అవసరం ఉంది. ఈ మధ్య చాలా వాదనలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఈ దేశ రాజ్యాంగం రచించిన, దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన పెద్దలు,

ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని తలచుకునే అవసరం గుర్తు చేస్తున్నాను. బేసిక్‌గా భారత రాజ్యం శ్రేయో రాజ్యం. రాజ్యాంగపరంగా వెల్‌ఫేర్ స్టేట్. ఒక రాజ్యం ప్రధాన బాధ్యత, రాజ్యంలో ఉన్న పౌరుల సంక్షేమాన్ని చూడడం. ఆ సంక్షేమానికి కృషి చేయడం ప్రధానమైన బాధ్యతగా ఉంటుంది.

**ఉ.11.40**

**(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

ఉదాహరణకు రకరకాల ప్రభుత్వ వ్యవస్థలున్నాయి. చట్ట సభలు కావచ్చు, శాసనసభ కావచ్చు, పరిపాలనా వ్యవస్థ కావచ్చు. సైనిక, పోలీసు మొదలైన విభాగాల వంటివి ఏవైనా కావచ్చు. ప్రభుత్వ వ్యవస్థలేవైనా పౌరుల సంక్షేమాన్ని చేపట్టడం కోసం మాత్రమే ఉపయోగపడాలన్న కాన్సెప్ట్‌ను మనం మరచిపోకూడదు. ఎన్నో మాటలు మాట్లాడుతున్నాము. స్థూలంగా ప్రజల జీవన ప్రమాణాల్ని, ప్రజల జీవన మనో వికాసాన్ని పెంచడానికి ఉపయోగపడేదే సంక్షేమమని మనం భావిస్తుంటాము. నా ఉద్దేశం ప్రకారం సంక్షేమం రెండు రకాలుగా వుంటుంది. మొదటిది ఆ రాజ్యంలోని , ఆ సమాజంలోని మొత్తం పౌరుల యొక్క సంక్షేమ కార్యక్రమాలు కొన్ని. అంతేకాకుండా ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సినవి కొన్ని.అంటే అణగారిన వర్గాల వారికి ప్రత్యేకమైన వెసులుబాటు కాంక్షించి, చేయూతనిచ్చి పైకి లాక్కోవడానికి చేపట్టే కార్యక్రమాలు రెండవది. ఉదాహరణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, మహిళా,శిశు,వికలాంగుల సంక్షేమం మొదలైనవి. ఇక్కడ ఒక విషయాన్ని అత్యంత స్పష్టంగా గుర్తు చేయదలచుకున్నాను. ఏ విభాగమైనా సరే మొత్తం సంక్షేమంలో ఒక భాగంగా వుంటాయనే విషయాన్ని మనం మరచిపోకూడదు. ఈ మధ్యరెండు మూడు పోస్టర్లు చూశాను. మన వాటా కోసం పోరాడదాం రండి అని..... ఇలా ఎవరికి వారు వాళ్ల వాటాల కోసం పోరాడితే అప్పుడు వెయ్యో రెండు వేలో వాటాలు వేయవలసివస్తుంది. కాని మన దగ్గర వంద కంటే ఎక్కువ వాటాలకు అవకాశం లేదు. గవర్నమెంటు తమ తమ ప్రాధాన్యతలను, అవసరాలను బట్టి, తమ తమ ప్రజలకు తాము సమాజాన్ని ఏవిధంగా మార్చాలనుకుంటున్నామో, తమ రాష్ట్రాన్ని ఏవిధంగా సంక్షేమ రాజ్యంగా చేయాలనుకుంటున్నామో లేక సైనిక రాజ్యంగానో లేక ఇంకొన్ని కేవలం వ్యాపార రాజ్యాలుగా కూడా మార్చాలనుకోవచ్చు. ఏదైనా సరే పార్టీల పరిపాలన ఉండొచ్చు. లేదా వ్యక్తుల పరిపాలన కావచ్చు. బేసిక్‌గా ఒక స్టేట్‌కి ఈ లక్షణాలు కలిసివుంటాయి. ఈ రోజున మనం పరిశీలిస్తే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అనేక కార్యక్రమాలు స్థూలంగానూ, సూక్ష్మంగానూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజాబాహుళ్యం యొక్క సంక్షేమాన్ని ఉద్దేశించి వారి యొక్క జీవన ప్రమాణాలను పెంచడానికి, వారి యొక్క జీవన మనో వికాసాన్ని కలిగించడానికేనని నేను స్పష్టంగా గుర్తు చేయదలచుకున్నాను. ఇదేమీ కొత్తది కాదు. అది కాంగ్రెస్ పార్టీకి తరతరాలుగా అందివచ్చిన వారసత్వ సంపద. కాంగ్రెస్ పార్టీకి వున్న ఒక ఫిలాసఫీ. భారత రాజ్యాంగం కావచ్చు అట్లాగే కాంగ్రెస్ పార్టీ భావజాలం కావచ్చు వీటన్నిటినీ కలిపి ఈ భారతదేశంలో దేశ సంక్షేమాన్ని మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని రెండింటినీ రెండు కళ్లుగా భావించి ప్రజల ఆశలను నెరవేర్చి ఈ దేశాన్ని ఒక సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దిన విషయాన్ని మనం గుర్తుకు తెచ్చుకుందాము. ఎవరైనా బయట మాట్లాడవచ్చు. కాని వారు లోపల ఒకసారి అంతరంగాన్ని ప్రశ్నించుకుంటే ఈ రోజు జరుగుతున్న కార్యక్రమాలు జలయజ్ఞం కాని, ఇందిరమ్మ ప్రోగ్రాం కాని, మహిళలకు ఇస్తున్న లేక ఇంతవరకు ఇచ్చిన ఏడు వేల కోట్ల రూపాయల పైచిలుకు అప్పులు కాని లేకపోతే ఈ రోజు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతాంగ సంక్షేమ కార్యక్రమాలు కాని , వారికి రద్దు పరచిన అప్పులు కాని ఇలా ఏవైనా కావచ్చు స్థూలంగా పరిశీలించుకుంటే ఇవన్నీ కూడా వెరసి ఈ ఆంధ్రప్రదేశ్‌ప్రజాబాహుళ్యం యొక్క , ఆంధ్రప్రదేశ్‌లోని

పౌరుల యొక్క సంక్షేమాన్ని పెంచి, వారి ఆర్థిక వనరుల్ని, ఆదాయాన్ని తద్వారా వారి యొక్క జీవన ప్రమాణాల్ని మెరుగుపరచి వారు మరింతగా ముందుకు పోయేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా మనం గుర్తుంచుకోవాలి.

అధ్యక్షా, ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరచడమే ప్రభుత్వం యొక్క లక్షణం అయినప్పుడు టాప్ ప్రయారిటీ అనేది సంక్షేమానికే. కాబట్టి ఎక్కడ వెతికినా సంక్షేమ రాజ్యానికి సంబంధించిన వాసనలు, మూలాలు కనిపిస్తాయి. చాలామంది చాలా మాటలు చెప్పారు. దురదృష్టమో లేక కొత్త ఆలోచనా విధానమో నాకయితే అర్థం కావడం లేదు. చాలా మంది ముఖ్యంగా విపక్షాలవారందరు కూడా వృత్తులవారీగా, కులాలవారీగా వయసులవారీగా లింగభేదంవారీగా మా హక్కులేంటి? మా వాటా లేమిటనే వాదన ఒకటి ఈ మధ్య బయలుదేరింది. బహుశా కొత్త ట్రెండేమో మరి! నాకు అర్థం కాదు అధ్యక్షా? ప్రజా బాహుళ్యం వందమంది వుంటే వికలాంగులు, వితంతువులు, వృద్ధులు 0-5 మధ్య వయసు వారు ఎంతమంది వుంటే అంతమంది ఈ సమాజంలో అంతర్భాగం అవుతారన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఆ ప్రాతిపదికన బడ్జెట్‌ను, రాష్ట్రాన్ని విభజించుకుంటూ పోతే మనకొచ్చేది కొంతేనని మనందరికీ తెలుసు. దానివల్ల ఒరిగేదేంటో, వచ్చేదేంటో భవిషత్ తరాలకు ఈ సమాజం సమాధానం చెప్పాల్సివుంటుంది. కనుక ఈ విషయాన్ని పెద్దలందరూ ఆలోచించాలని కోరుతున్నాను. ఆవిధంగా సమాజాన్ని కాని, సమాజం యొక్క ఆస్తి అయిన బడ్జెట్‌ను చిలవలుపలవలుగా, ముక్కచెక్కలుగా మార్చినప్పుడు జరగబోయే పరిణామాలకు మనందరం భవిషత్తులో సమాధానం చెప్పుకోవలసివుంటుంది. అయినప్పటికీ మనం కొన్ని విషయాలను రేఖామాత్రంగానైనా చూస్తూవున్నాము. ఉదాహరణకు 46,58,233 పెన్షన్లు జనవరి నెలలో ఇచ్చాము. అందులో ఎస్సీల వాటా 9,24,533, ఎస్టీల వాటా 4,03,475, బీసీల వాటా 23,06,903, మైనారిటీల వాటా 1,43,810. హౌసింగ్ విషయంలో కూడా సామాజికన్యాయాన్ని ఒక conscious గా, ఒక పాలసీగా పెట్టుకొని ఇంప్లిమెంట్ చేయడంలో కాంగ్రెస్ పార్టీని మించినవాళ్లు ఎవరూ లేరు. హౌసింగ్‌లో ఎస్సీలకు మొత్తం 40 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే 8,80,819 ఇళ్లు కట్టబోతున్నాము. ఎస్టీలకు 4,92,415 ఇళ్లు, బీసీలకు 19,88,088 ఇళ్లు, మైనారిటీలకు 2,65,122 ఇళ్లు కట్టబోతున్నాము. ఉపాధి హామీ పథకం గురించి అందరూ క్లెయిమ్ చేసుకునే వారే. ఈ భారత గడ్డపైన సంవత్సరానికి వంద రోజులు రోజుకు వంద రూపాయల చొప్పున ఉపాధి కల్పించిన ఘనత కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోని యు పి ఎ ప్రభుత్వానిదే. దానిని మన రాష్ట్రంలో కచ్చితంగా అమలు చేస్తున్న ఘనత మన రాజశేఖర రెడ్డి గారిదేనని గుర్తు పెట్టుకోవాలి. చెప్పుకోకూడదు కాని ఈ పథకం ఇవ్వాళ మన రాష్ట్రంలో నిశ్శబ్దంగా అమలు చేయబడుతున్నది. రు. 20, రు. 30 లేదా రు. 40 చొప్పున రోజుకూలిగా ఇవ్వడం, ఆడవాళ్లకైతే అందులో కూడా తగ్గించి ఇచ్చే పరిస్థితి వుండగా ఇవ్వాళ గ్రామసీమల్లోని కూలీలు తమ రెక్కల్ని నమ్ముకొని పని చేస్తున్న ఒక రైతు కూలీకి రోజుకు వంద రూపాయల చొప్పున సంవత్సరంలో వంద రోజుల పాటు పని కల్పించి వారికి ఉపాధి కల్పిస్తున్న ఘనత ఈ కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజు మన రాష్ట్రంలో చేపట్టిన భూపంపిణీ కార్యక్రమం క్రింద 6,03,809.19 ఎకరాలు పంచబడితే, అందులో ఎస్సీలకు 1,26 వేల పైచిలుకు ఎకరాలు, ఎస్టీలకు 1,05 వేల పైచిలుకు ఎకరాలు, బీసీలకు 1,40 వేల పైచిలుకు ఎకరాలు, మైనారిటీలకు ఆరు వేల పైచిలుకు ఎకరాలు పంచబడ్డాయి. ఇవన్నీ ఎందుకు చెప్పదలచుకున్నానుంటే ఒక సంక్షేమ రాజ్యం యొక్క మౌలిక లక్షణమైన సంక్షేమం అన్నది అంతర్లీనంగా ప్రభుత్వం అవలంబిస్తున్న అన్ని అంశాల్లో వుంటుంది. అమలు చేస్తున్న అన్ని పథకాల్లో కూడా వుంటుందని చెప్పడానికి మాత్రమే ఈ లెక్కలు చెబుతున్నాను. ఈ రోజున మానవ వనరుల అభివృద్ధికి కాని సంక్షేమానికి కాని అవసరమైనవి విద్యా వైద్య రంగాలు అని భావించే వారు లేకపోలేదు. ఈ రోజున మన రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ మరియు రాజీవ్ విద్యా

మిషన్ పథకాలను అమలు చేయడమన్నది It is a modern trend. ఒక ఆధునికమైన పద్ధతి. ఈ రోజున్న గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను బలోపేతం చేయాలన్న విషయంలో మినహాయింపేమీ లేదు. అందులో వెనక్కి తగ్గాల్సిన అవసరం కూడా లేదు. కాని కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని మన రాష్ట్రంలో తెల్లకార్డు కలిగివున్న అత్యంత పేదవారైన వారికి కూడా అందించేవిధంగాపేద వారందరి సంక్షేమార్థం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మనం గుర్తు పెట్టుకోవాలి.
ఉ.11.50

అధ్యక్షా, అనేక విషయాలు మాట్లాడుకుంటూ పోవచ్చు . దాంట్లో ఇబ్బందేమీ లేదు. కట్టబోతున్న మెడికల్ కాలేజీలు కావచ్చు, ఇంజినీరింగ్ కాలేజీలు కావచ్చు, ఎక్కడ పరిశీలించినా కూడా సంక్షేమమే కనబడు తుంది. రేషన్ కార్డులు కావచ్చు, నిన్న మొన్న రైతు కూలీలకు సంబంధించి ప్రకటించిన బీమా పథకం కావచ్చు, ఏదైనా సరే సంక్షేమ రంగం కాంగ్రెస్ పార్టీకి ముద్దు బిడ్డని, దాని గురించే ఆలోచిస్తున్నామనే అంశాన్ని గుర్తు చేస్తున్నాను. మిగతా వారికి నాకు ఇక్కడే డిఫరెన్స్ కనబడుతోంది, ఫలానా ఫలానా అంశంపై సెగ్రిగేట్‌గా ఫలానా వారికి ఏమి చేశారన్న విషయంపై. ఇక్కడ చాలా మంది మాట్లాడితే విన్నాం . అసలు సంక్షేమ రంగం గురించి మాట్లాడడానికి తెలుగుదేశం పార్టీకి వున్న అర్హత ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు మాట్లా డితే ఏమి మాట్లాడుతారంటే – ఆ పని చేయలేదు కాబట్టి ఇక్కడ వచ్చి కూర్చున్నాం, మేమంతా పవిత్రులం అయిపోయాం, గంగలో మునిగాం, ఇక మేము ఏదైనా మాట్లాడవచ్చు అంటున్నారు. ఒకసారి ఓడిపోతేనే చేసిన తప్పులన్నీ మాఫీ అయిపోతాయా, పరమ పవిత్రులుగా మారిపోయామనుకుంటే చాలా అన్యాయం, ఇంత కంటె ఆత్మవంచన మరొకటి ఉండదు. నాలుగైదు రోజులుగా, నాలుగైదు సిట్టింగులలో సంక్షేమ రంగం గురించి మాట్లాడకుండా, కేవలం అరచి గీ పెట్టడమే తప్ప, పోడియం వద్దకు వచ్చి మిమ్మలను ఇబ్బంది పెట్టడం తప్ప , బయటకు పోయి ఫోటోలు తీయించుకోవడం తప్ప , ఏమాత్రం కూడా సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇవ్వ కుండా వ్యవహరిస్తున్నారు. నిజంగా ధైర్యం వుంటే సంక్షేమ రంగం గురించి ఓపెన్‌గా మాట్లాడుకోవచ్చు . ఎన్ని హాస్టల్స్ కట్టారో, ఎన్ని ఫీజులు పెంచారో, ఎంతమందికి స్కాలర్‌షిప్పులు ఇచ్చారో, ఏమేమి చేశారో మాట్లాడ వచ్చు, లేకపోతే నిజంగా పునీతులమని నమ్మితే నిజాయితీగా, నిష్కర్షగా మాట్లాడవచ్చు, అవసరమైన మార్పులు, చేర్పులు సూచించవచ్చు . ఈరోజు కాంగ్రెస్‌పార్టీ రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో చేపట్టిన ఈ మహా సంక్షేమ యజ్ఞానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, ఎక్కడ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తారో నని, కాంగ్రెస్ పార్టీ మంచి పనులు చేస్తుంటే వారికి కష్టం, బాధ రెండూ కలుగుతాయి కాబట్టి అది చర్చకు రాకుండా, కేవలం ప్రచారం కోసమే ఆవిధంగా తెలుగుదేశం వాళ్లు వ్యవహరిస్తున్నారు. ఈరోజు వాళ్లు చర్చలో పాల్గొని వుంటే చాలా అద్భుతంగా వుండేది, వాళ్లు మాట్లాడితే విందామనుకున్నాను. విద్యార్థి ఉద్యమ నాయ కునిగా పని చేసిన అనుభవాలు నాకు కొన్ని వున్నాయి, చూద్దాం ఏమట్లాడుతారోనని అనుకున్నాను. కాని అవేమీ లేకుండా కేవలం పారిపోవడం తప్ప, ఒక మంచి సమస్య ముందుకు వచ్చినపుడు, ఒక మంచి అంశంపై మాట్లాడడానికి అవకాశం వచ్చినపుడు మాట్లాడకుండా, కేవలం తమకు ఇష్టమైన అంశాన్ని పట్టుకుని , దాన్ని తెగేదాకా లాగి బయటకుపోయే ఆనవాయితీని తెలుగుదేశం పార్టీవాళ్లు మానుకోవాలి.

టూరిజం తప్ప ఇక ఏ ఇజం ఈ భూమి మీద లేదని ప్రకటించిన అధినాయకుడున్న పార్టీ సార్ అది. అటువంటి వాళ్లు సంక్షేమంపై ఇక్కడ మాట్లాడకుండా బయటకు పోయి విపరీతంగా మాట్లాడుతున్నారు. నిజంగా తెలుగుదేశం పార్టీలో, ఏ స్థాయి నాయకులైనా సరె, సంక్షేమం గురించి, పేద ప్రజల బాగోగుల గురించి కనీసం మాట్లాడడానికి కూడా హక్కు లేదు. ప్రాయశ్చిత్తం చేసుకుంటే తప్ప మాట్లాడే అవకాశం లేదు.

చూద్దాం, వాళ్లు చేసిన గొప్ప గొప్ప పనులు ఏమున్నాయో ! ప్రతి దానికీ మాట్లాడుతుంటారు తెలుగుదేశం పార్టీ వాళ్లు . ఈ రాష్ట్ర ప్రజలను, ఈ రాష్ట్రంలో ఉండే అనేక రంగాలను మార్కెట్ శక్తులకు, మార్కెట్ ఒడిదుడుకు లకు వదలేసిపోయిన విషయాన్ని మరచిపోతే ఎలా? మార్కెట్ శక్తులకు, మార్కెట్ దయాదాక్షిణ్యాలకు వదలేసి ఈ రాజ్యాన్ని పరిపాలించిన తెలుగుదేశం పార్టీని, వాళ్ల పరిపాలనను ప్రజా వ్యతిరేక పరిపాలన అని, పేదల వ్యతి రేక పాలన అని అప్పుడే మరచిపోతారా ఈ ప్రజలు?

అధ్యక్షా, మనం మొదట అనుకున్నట్లుగా సంక్షేమం అన్నది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి – మొత్తం ప్రజాబాహుళ్యాన్ని కలుపుకుని, యస్సీ, యస్టీ, బిసి, వికలాంగులు, మహిళలు, మైనారిటీలకు సంబంధించిన సంక్షేమం . రెండు – ఎవరికైతే మనం చేయూతను ఇవ్వాలో, మనం ఇంకా దగ్గరకెళ్లి ఎవరికైతే మనం స్నేహ హస్తం ఇచ్చి పైకి తేవాలో వారి సంక్షేమం గురించి ఆలోచించడం . ఈ దేశంలో తరతరాలుగా, ఒక ఐదారువేల సంవత్సరాల నుంచి ,అన్ని విషయాలను పక్కన బెడితే, అత్యంత విలువైన తమ ప్రాణాలను పనంగా పెట్టి ఈ దేశాభివృద్ధికి, ఈ సమాజాభివృద్ధికి పని చేశారో, ఇప్పటికి కూడా జరిగిన ఆ అభివృద్ధి ఫలితా లకు, ఫలాలకు తెలియనంత దూరంలో,ఈ అభివృద్ధి వెలుగును చూడలేని చీకటిలో మగ్గిపోతున్న అనేక వర్గా లకు చెందిన పేదలను, కులాలను ఆదుకోవలసిన అవసరం వుంది.

నాకు ప్రగాఢమైన విశ్వాసం వుంది అధ్యక్షా . ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారిని పొగడడం కాదు కానీ, నిజంగా సమకాలీనంలో గానీ, పూర్వంగానీ రాజనీతి శాస్త్రంలో ఎక్కడా కూడా ఒక మాట కనబడలేదు. 'రండి, ఏదైనా రాష్ట్రంలో ఇంతకంటె మేలైన విధానలుంటే చెప్పండి, అమలు చేస్తాం, అందరూ వెళ్లి పరిశీలించి రండి, నాకు భేషజాలు ఏమీ లేవు. ఏ రంగంలోనైనా ఇంతకంటె మేలైన విధానాలు వుంటే వాటిని స్వీకరిస్తాను, వెళ్లి చూసి రండి' అని చెప్పిన సాహసం గానీ, దమ్ముగానీ, చిత్తశుద్ధిగానీ కేవలం ఈ కాంగ్రెస్ పార్టీ నాయకత్వా నికి మాత్రమే వుందని తెలియజేస్తున్నాను. ప్రత్యేకమైన గ్రూపులు, యస్సీ, యస్టీ, బిసి, వికలాంగులు, మహి ళలు, ఓబిసిలకు సంబంధించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కావలసిన ఆపన్న హస్తాన్ని ఇచ్చి రాజశేఖర్‌రెడ్డిగారు వారందరినీ పైకి తీసుకొస్తారనే విశ్వాసం నాకుంది. ఎందుకంటే తనను నమ్ముకున్న వారిని ఆఖరు వరకు కూడా చెయ్యి వదలకుండా తన చేతిని బలంగా, అండగా ఇచ్చి ముందుకు తీసుకెళ్లే ఒక గొప్ప చరిత్ర గల రాజ శేఖర్‌రెడ్డిగారు ఖచ్చితంగా ఆ పని చేస్తారనే నమ్మకం, విశ్వాసం నాకు వున్నాయి. అంతేకాదు అధ్యక్షా , ఈరోజు బడ్జెటులో చేసిన కేటాయింపులు రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వ ప్రాశస్త్యాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రాశ స్త్యాన్ని తెలియజేస్తాయి. మేము చేశాం, మేము చేశామని వాళ్లు మాట్లాడుతుంటారు. నాలుగు సంవత్సరా లలో తెలుగుదేశం పార్టీ బడ్జెటులో చేసిన కేటాయింపులు కేవలం రూ. 2435 కోట్లు . తొమ్మిది సంవత్సరాలు, పది సంవత్సరాలు, పన్నెండు సంవత్సరాల తర్వాత గానీ హాస్టల్స్ వున్నాయి, ఆ హాస్టళ్లలో ఉంటూ పిల్లలు చదువుకుంటున్నారనే విషయం గుర్తుకు వచ్చి, పోయి హాస్టళ్లలో పడుకుని, మీరు కదలరా అని గొప్పలు చెప్పు కునే తెలుగుదేశం పార్టీ వారు యస్సీ లకు 2000 సంవత్సరం నుంచి 2004 వరకు కేటాయించిన నిధులు కేవలం రూ. 2435 కోట్లు మాత్రమే. 2004 నుంచి రాబోయే సంవత్సరం 2009 వరకు ఈ ప్రభుత్వం ఖర్చు పెడుతున్న నిధులు రూ. 6402 కోట్లు . ఇదొక్కటి చాలు, ఒట్టి మాటలు, ఒట్టి ప్రేమలు, మొసలి కన్నీరు కార్చడం అవసరం లేదు. ఆకలితో వున్న వాడికి అన్నం పెట్టాలి, పని లేని వాడికి పని చూపించాలి, వ్యాధిగ్రస్తు డుంటే వాడికి వైద్యం చేయించాలి, అంతేగానీ అయ్యయ్యో, అమ్మో అని అన్నంత మాత్రాన లాభమేమీ ఉండదు. విద్య గురించి ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల గురించి మాట్లాడారు. ఏరోజు కూడా కాంగ్రెస్ పార్టీ పరి పాలనలో, కాంగ్రెస్ పార్టీ షెడ్యూల్డ్ కులాలకు చేసిన సేవలతో పోల్చుకుంటే, తెలుగుదేశం పార్టీగాని, వాళ్ల

ప్రభుత్వం గానీ దరిదాపులకు వచ్చే అవకాశమే లేదు. ఎంత ఖర్చు పెట్టారని అడుగుతున్నారు. దీంట్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి – తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి హస్తిమశకాంతరం వుంది. 2002–03 లో రూ. 176 కోట్లు విద్య కోసం, హాస్టల్స్ కోసం, స్కూల్స్ నిర్వహణ కోసం కేటాయిస్తే, రూ. 168 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.

మ. 12.00

2003-04 సంవత్సరంలో 167 కోట్ల 66 లక్షల రూపాయలు శాంక్షన్ చేస్తే, 150 కోట్ల 58 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 2004-05 సంవత్సరంలో 186 కోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తే 183 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2005-06 సంవత్సరంలో 199.1 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయగా, 194.08 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 2006-07 సంవత్సరంలో 241.98 కోట్ల రూపాయలు కేటాయించగా, 230 కోట్ల రూపాయల పైచిలుకు ఖర్చుపెట్టారు. 2007-08 సంవత్సరంలో 227 కోట్ల రూపాయలు కేటాయించగా పోయిన సంవత్సరం డిసెంబరు నెల నాటికి 130 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. బి.సిల మీద మాకే ప్రేమ ఉంది, బి.సిల గురించే తెలుగుదేశం పార్టీ పెట్టారని పెద్ద పెద్ద మాటలు చెప్పారు. 1995 సంవత్సరం నుండి 2004 వరకు వాళ్లు బి.సిలకు ఖర్చు పెట్టింది 1794.39 కోట్లరూపాయలు మాత్రమే. ఈ సంవత్సరం బి.సిలకు 896 కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నాము. 2004-05 నుండి 2008 సంవత్సరం వరకూ బి.సిలకు ఖర్చు పెట్టింది 1559 కోట్ల 43 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాము. బి.సిల సంక్షేమ గురించి మొన్న పెద్ద గొడవ చేశారు.

అధ్యక్షా, బి.సి, ఎస్.సి, ఎస్.టిలకు కార్పొరేషన్‌లో ఉన్న అప్పులను ఏ విధంగా మాఫీ చెయ్యాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంటే, దానిని పసిగట్టి తరువాత ఏమి జరగబోతుందో అని ఊహించి మొన్న గొడవ చేశారు. సరే, అది సహజమే. రాజశేఖరరెడ్డి గారు ఏమి నిర్ణయం తీసుకుంటారో పసిగట్టి, మా వల్లే ఇది జరిగిందని చెబుతున్నారు. ఇది సూడో ప్రాపగాండిక్ ప్రోగ్రామ్ తప్ప మరొకటి కాదు. హాస్టల్ పిల్లల స్కాలర్‌షిప్స్ విషయంలో గాని మరే విషయంలో గాని తెలుగుదేశం పార్టీ చేసిన దాని కంటే కాంగ్రెస్ పార్టీ చేసింది అనేక రెట్లు ఎక్కువ అని చెబుతున్నాను. ఇళ్ల విషయంలో గాని లేక మరే విషయంలోనైనా సరే, అందరినీ సమానంగా, అందరికీ అన్నీ సమానంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాచురేషన్ పాయింట్ అనే కాన్సెప్ట్ తెచ్చింది. ఈ రెండు పదాలు చిన్న పదాలు కావు. సమాజం యొక్క యావత్ చరిత్రను కుదిపేసే మాటలు ఇవి. అప్లై చేసిన ప్రతి పిల్లవాడికి స్కాలర్‌షిప్స్, హాస్టల్ సీట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నోసార్లు గోడల మీద విద్యార్థులు నినాదాలు రాసారు. స్కాలర్‌షిప్స్ పెంపుదల గురించి వారు ఎన్నో దెబ్బలు తిన్నారు. అది గుర్తుతెచ్చుకోవాలి.

అధ్యక్షా, ఎవ్వరూ అడగకుండా అన్ని రకాల హాస్టల్ ఫీజులను, ఒకసారి 25 శాతం పెంచారు. ఇప్పుడు మళ్లీ ముప్పైప శాతం పెంచుతున్నారు. ఇది చిన్న విషయం కాదు. పిల్లలు వట్టిగా కన్నీళ్లు కార్చారు. పురుగుల అన్నం తింటున్నామని, నీళ్ల రసం వేస్తున్నారని పిల్లలు బాధపడ్డారు. తనకు శక్తి భగవంతుడు ఇచ్చినప్పుడు ఒక పైసా కూడా ఎక్స్‌ట్రా ఇవ్వకుండా, హాస్టల్ విద్యార్థికి కనీసం పది రూపాయలు కూడా పెంచకుండా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పెద్దలు వ్యవహరించారు. మనకు లెక్కలన్నీ తెలిసినవే. అయినా ఒకసారి చెప్పాలి కాబట్టి చెబుతున్నాను. మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదివే విద్యార్థులకు మెస్ ఛార్జెస్ 335 రూపాయలు ఉంటే, దానిని 475 రూపాయలు చేశారు. అదే విధంగా ఎనిమిదవ తరగతి నుండి

ఇంటర్మీడియేట్ వరకూ 412 రూపాయల నుండి 535 రూపాయలు పెంచాము. ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు 965 రూపాయలకు పెంచడం జరిగింది. మేమంతా చదివే రోజులలో, ప్రొఫెషనల్ కోర్సులు చదివే వారు, ప్రత్యేకించి ఎస్.సి విద్యార్థులకు బిల్లు మొత్తం వచ్చేది. బిల్ అంతా గవర్నమెంట్ కట్టేది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఛార్జెస్‌ను 300 రూపాయలకు కుదించారు. ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలి. డిగ్రీ కోర్సు చేసే విద్యార్థులకు 525 రూపాయల నుండి 625 రూపాయలు, డిగ్రీ, ఇంటర్మీడియేట్ చదివే విద్యార్థులకు 400 రూపాయల నుండి 525 రూపాయలు అదే విధంగా డేస్కాలర్స్‌కి కూడా పెంచాము.

అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ఎన్నో సార్లు తిరిగాము. ప్రత్యేకించి, బి.సి, మైనారిటీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక ఎంతో ఇబ్బంది పడ్డారు. ఈరోజు వాళ్లు ధైర్యంగా చెబుతున్నారు. హాస్టల్స్ లేవని ఎవరూ చదువుకోకుండా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఎన్నో కొత్త హాస్టల్స్ ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేశారు. ఈరోజు ముఖ్యమంత్రి గారికి తలవంచి నమస్కరించి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్.సి, ఎస్.టి శాసనసభ్యులు ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు, అకడమిక్ ఇయర్ స్టార్టింగ్‌లోనే స్కాలర్‌షిప్స్ ఇస్తామని చెప్పారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విషయంలో, మెడిసిన్ చదివే విద్యార్థులకు యాభై వేల రూపాయలు ఇంజనీరింగ్ చదివే వారికి ఇరవై వేల రూపాయలు, పి.జి చదివే వారికి అయిదు వేల రూపాయలు, డిగ్రీ చదివే వారికి రెండు వేల రూపాయలు, ఇంటర్మీడియేట్ చదివే విద్యార్థులకు పదిహేను వందల రూపాయలు పెంచడం జరిగింది. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం లేని వారికి రీయింబర్స్‌మెంట్ ఇచ్చాము. కాంగ్రెస్ పార్టీ వెల్ఫేర్ రంగంలో సాధించిన అభివృద్ధిని ఎవరూ ప్రశ్నించలేరని తెలుపుతున్నాను.
బహాశ : టి.డి.పి వారు అరిస్తే అరవచ్చు.

అధ్యక్షా, ఇంకొక మాట. నేను ధైర్యంగా, గుండెమీద చెయ్యి వేసుకొని చెబుతున్నాను. రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాతే ఎన్నో కొత్త హాస్టల్స్ శాంక్షన్ అయ్యాయి. దీనిని ఎవరూ కాదనలేరు. పది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ పరిపాలనలో ఎన్ని హాస్టల్స్ ఇచ్చారు? 180 సమీకృత వసతి గృహాలను ఒకొక్క దానికి 1.5 కోట్లరూపాయలతో శాంక్షన్ చేసిన ఘనత రాజశేఖరరెడ్డి గారికే దక్కుతుంది. రెండు జతల బట్టలు ఇచ్చామని మీకు తెలియదా అన్ని మొన్న ఎవరో మాట్లాడుతూ అన్నారు. అసలు అనడానికి అయినా నోరు రావాలి. చెప్పే వాడు చెప్పాడు, వినే వాడి చెవులు ఏమయ్యాయి? రెండు జతల బట్టల్ని నాలగు జతల బట్టలు చేసినప్పుడు, రాష్ట్రంలోని హాస్టల్ విద్యార్థులందరూ ఆనందపడ్డారు.

అధ్యక్షా, బెడ్డింగ్ మెటీరియల్ గురించి చెబుతాను. వాళ్లంతా హాస్టల్స్‌కి వెళ్లి పడుకొని వచ్చారు. రెండు సంవత్సరాలకొకసారి బెడ్డింగ్ మెటీరియల్ ఇవ్వాలని రూల్ ఉంటే, దానిని మార్చి మూడు వందల రూపాయలతో ప్రతి సంవత్సరం బెడ్డింగ మెటీరియల్ ఇవ్వాలని రాజశేఖర రెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారు. వాళ్లు దాని గురించి ఆలోచనే చెయ్యలేదు.
మ.12.10

ఏది ఏమైనా గానీ అలంకరణ సామాగ్రి గురించి నేను వ్యక్తిగతంగా ఒక విషయాన్ని గౌరవ సంక్షేమ మంత్రుల దృష్టికి, మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలంకరణ సామాగ్రి అనే పదం ఎందుకో నాకు నచ్చలేదు. పాకెట్ మనీగా మార్చాలని నేను కోరుతున్నాను. పాకెట్ మనీని డెబ్బై అయిదు రూపాయలకు పెంచిన ఘనత

కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. హాస్టళ్లలోని పిల్లలను వారి మానాన వారిని వదలివేసే, వారిని ఏమాత్రం పట్టించుకోకుండా వారేమి చేస్తున్నారు, చదువుకుంటున్నారా, సరిగా తింటున్నారా లేదా అని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వసతిగృహాలు అంటే కేవలం పిల్లలు ఉండడానికి మాత్రమే కాదు, కేవలం ఆహారం, వసతి అందించే ప్రదేశం కాదు, there are education centres అని గుర్తించి, వాటికున్న ప్రాశస్త్యాన్ని గమనంలోకి తీసుకొని సంక్షేమ దృక్పథాన్ని గుర్తించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డిగారిదని తెలియజేస్తున్నాను. హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు రాత్రిపూట చదువుకునే సమయంలో సహాయం అందించడానికి మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు ఇద్దరు ట్యూటర్లను, ఎనిమిది నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముగ్గురు ట్యూటర్లను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అంతే కాకుండా, హాస్టళ్లలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు కొన్ని సబ్జెక్టులలో ముఖ్యంగా లెక్కలలో తప్పుతుండేవారు. ఆ లోటును భర్తీచేయడానికి ఒక్కొక్క సబ్జెక్టుకు అయిదు వందల రూపాయల చొప్పున కేటాయించి, ట్యూటర్లను పెట్టి సంక్షేమ హాస్టళ్లు అంటే కేవలం ఆహారం కోసం, షెల్టర్ మాత్రమే కాకుండా, వాటిని సరస్వతీ నిలయాలుగా మార్చి, పిల్లలు చదువుకోవాలని, చదువుకోసం ప్రత్యేకమైన శ్రద్ధ చూపిన ఘనత రాజశేఖరరెడ్డిగారిది, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదని మనవిచేస్తున్నాను.

గిరిజన సంక్షేమం గురించి మాట్లాడవలసి వస్తే నిజంగా నాకు కనీసం రెండు, మూడు గంటల సమయం కేటాయించాలి. గిరిజనులకు ఎన్నో కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టింది. ఆ కార్యక్రమాలను చూస్తుంటే ఎస్సీ అభ్యర్థిగా నాకు బాధ, కోపం కలుగుతుంది. గిరిజనులకు పాఠశాలలు, బీఈడీ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు కొత్తవి స్థాపించారు. వారికి ఏమి కావాలంటే అవి చేస్తున్నారు. హాస్టళ్లలో ఖాళీ పోస్టుల భర్తీలాంటి వాటితో ఇతర శాఖలకు ఏమాత్రం పోలిక లేదు. ముఖ్యంగా గిరిజన హాస్టళ్లలో మౌలిక సదుపాయలు కల్పించడంలో వాస్తవమైన, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఎవరూ సమానం కాలేరని మీద్వారా తెలియజేస్తున్నాను. ఇంకా ఒకటి, రెండు విషయాలను నేను స్పష్టం చేయదలచుకున్నాను. అందులో మొదటిది, గిరిజన భాషలో పుస్తకాలు ముద్రించి, చదువు చెప్పడం ప్రధానమైనది. దీని వెనుక చాలా మంది కృషి ఉంటుంది. ఈ ప్రగతి ఒకరోజు, రెండు, మూడు రోజుల్లో పరిష్కారమయ్యే సమస్య కాదు. ఆ కృషిని క్రమబద్ధీకరించి పాఠ్యాంశాలుగా మార్చి విద్యార్థులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మనవిచేస్తున్నాను.

ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం చాలా బాగుంది. ఈ విషయంలో నేను భారీ పరిశ్రమల శాఖామంత్రిగారితో కొట్లాడడం జరిగింది. ఎస్టీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు, అవే సౌకర్యాలకు ఎస్సీలకు ఎందుకు ఇవ్వరని అడిగాను. ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అయిదు లక్షల రూపాయల డబ్బులు కానీ, భూమిలో భాగం గానీ ఎస్సీల కంటే ఎస్టీలకు అధికంగా ఇచ్చారు. దానితోబాటుగా ఇంకొక గొప్ప విషయం ఎస్టీ సంక్షేమంలో నాకు కనిపిస్తుంది. పది ఎకరాల భూమివరకు గిరిజనులకు హక్కు కల్పించడం ఎంతో బాగుంది. It is not a small issue. This is a revolutionary step. ఇటువంటి కీలకమైన మూడు అంశాలలో అనగా పరిశ్రమల్లో గిరిజనులకు భాగస్వామ్యాన్ని పెంచడం, చదువుకోసం వారి భాషలో పుస్తకాలు ముద్రించడం, కస్తూరిబా పాఠశాలలు గానీ, వసతిగృహాలు గానీ నిర్మించడం, బీఈడీ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు కొత్తవి కేవలం గిరిజనులకోసం ప్రారంభించడంలాంటి చర్యలు ఎంతో బాగున్నాయి.

బడ్జెట్ లోతుల్లోకి పోయే ప్రయత్నం చేద్దామనుకున్నాను కానీ సమయాభావంవల్ల కుదరడంలేదు. దీనిలో ఏమాత్రం అనుమానం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు పెంచుకుంటూ పోతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వ కాలంనుంచి జరుగుతున్న కేటాయింపులు చెప్పే ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంత కేటాయించారో కూడా చెబుతాను. 2003-04లో గిరిజన సంక్షేమానికి 433.49 కోట్ల రూపాయలు కేటాయిస్తే ప్రస్తుత సంవత్సరం 719.24 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే దాదాపు 300 కోట్ల రూపాయలు ఎక్కువగా పెంపు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ఇలా అనేక అంశాల్లో ప్రధానంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ విషయానికొస్తే గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేటాయింపుల గురించి ఇంతకు ముందే చెప్పుకొన్నాం . బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉన్నాయో గూడా చూశాం . సాధారణంగా కొన్ని విషయాలగురించి మాట్లాడుకుంటే ఈ రోజున activities are not separable from the BC welfare, ST Welfare and SC welfare. ప్రస్తుతం బీసీలకు అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇంతకు ముందెన్నడైనా జరిగాయా అని సభ్యులందరూ ఆలోచించుకోవాలి. కేవలం ఎన్నికల కోసం కోటి వరాలు, ఆదరణ పథకాలను మినహాయిస్తే ఈరోజు జరుగుతున్న బీసీ సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎప్పుడూ, ఎవరూ కూడా చేయలేదు. అనేక విషయాల్లో అనగా ప్రతి శాసనసభ నియోజకవర్గంలో కాలేజీ విద్యార్థులకోసం కొత్త హాస్టళ్లు కట్టాలన్న గొప్ప ఆలోచన కాంగ్రెస్ పార్టీదని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో సమస్యలు ఎప్పుడూ కూడా ఉన్నాయి. ఇవన్నీ పాత విషయాలు. వారు మార్చింది ఏమీ లేదు. కాకపోతే సమస్యలను చూసే దృష్టి ఉండాలి, స్పందించే హృదయం ఉండాలి, ఇచ్చే దానగుణం ఉండాలి. అప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారమవుతాయి, పనులు జరుగుతాయి. బీసీ బాలికలకోసం ప్రతి నియోజకవర్గానికి ఒక హాస్టల్ మంజూరు చేయాలనే ఆలోచన వారు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు రాలేదని ప్రతిపక్షాలను అడుగుతున్నాను. మాట్లాడితే బీసీలకు ఏమి చేస్తారని అడుగుతున్నారు. బీసీలను కేవలం మానవ వనరులుగా, వోటు బ్యాంకుగా చూసి ప్రచారం చేసుకున్నారు గానీ సమాజంలోని అన్ని కులాలను, వర్గాలను సర్వ స్వతంత్ర సార్వభౌములుగా వారి సేవకోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను.

మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడాలని బహుశా ఎవరికీ ఉండదు. అసలు మైనారిటీల సంక్షేమ కాన్సెప్ట్, మైనారిటీలకు పనిచేయాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదు. ఈరోజున మైనారిటీలు సమాజంలో చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నారు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ సమాజానికి చాలా ఉపయోగపడి, బాధ్యతాయుతమైన కర్తవ్యాలను నిర్వర్తిస్తున్న వారు మైనారిటీలే. భారత గణతంత్ర దేశంలోని పౌరులు వారు. అభివృద్ధి ఫలాలను వారికి చేర్చాలని, వారికి భాగం కల్పించాలనే ఆలోచనతో దానిని అమలుచేసింది పెద్దలు, గౌరవనీయులు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారేనని గర్వంగా చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. రిజర్వేషన్లు ఏమైనాయో, రిజర్వేషన్ల ఫలాలు అనుభవిస్తున్న వారికే తెలుసు. ఈరోజున ఎంసెట్ కోచింగ్ సెంటర్లు, గ్రూప్-1 కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతున్న మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులను ప్రశ్నిస్తే తెలుస్తుంది. రిజర్వేషన్లు వారికిచ్చిన మానసిక స్థైర్యం, ధైర్యం ఏమిటో వారే చెబుతారు.

అంతేకాదు, వారు ప్రభుత్వంలో ఉన్న కాలంలో మైనారిటీలకు ఉపకారవేతనాలుగా వంద, రెండు వందలు, మూడు వందల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. ఆ సంగతి వినడానికి కూడా ఒక్కొక్కసారి బాధాకరంగా ఉండేది, సభ్యతగానూ ఉండేది కాదు. అది కూడా చాలా కొద్దిమందికి మాత్రమే ఇచ్చేవారు. ఈరోజున what is the position of scholarships అని అడుగుతున్నాను. శాచ్యురేషన్ బేసిస్ కింద

ఇస్తున్నామని నేను ప్రారంభంలోనే చెప్పాను. బహుశా, సమకాలీన రాజకీయాల్లో, సమకాలీన భావజాలంలో అందరికీ సమానంగా, ప్రతి ఒక్కరికీ అనే కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టిన రాజశేఖరరెడ్డిగారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ము.12.20

శాచ్యురేషన్ పాయింటులో మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు వస్తాయన్న ఒక వాస్తవాన్ని ఈ రోజున వాళ్లు గుర్తు చేసుకోవాలి. చాలా మంది మాట్లాడుతూ ఉంటారు, ఒక్కొక్కసారి గట్టిగా కూడా మాట్లాడుతారు. రోడ్ల మీదకు వెళితే కాయలు అమ్ముకునే పిల్లలు వాళ్లు, మెకానిక్ పిల్లలు వాళ్లు. ఇవన్నీ చాలా మందికి తెలిసిన వాస్తవాలు. వాళ్ల కోసం ఒక శాచ్యురేషన్ బేసిస్ క్రింద స్కాలర్‌షిప్పులు ఇచ్చే ప్రక్రియ, అది కూడా అందరితో సమానంగా మిగతా వాళ్లకు ఎంతిస్తున్నారో అంత ఇచ్చే విధంగా దాదాపు ఎలిమెంటరీ స్కూల్లో రు.500/- వరకు, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ విషయానికొస్తే రు.600/- నుంచి రు.1000/- దాకా ఇస్తున్నారు.

రెసిడెన్షియల్ స్కూళ్లు ఇచ్చారు, బిల్డింగులు కట్టలేదేమి గుర్తు లేదా అని ఒకాయన ప్రశ్నిస్తాడు. ముస్లిమ్‌లకు, మైనారిటీ వర్గాలకు చదువుకోవడంలో కష్టంగా ఉంది, వాళ్లకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ కట్టించాలనే ఆలోచన ఏ మాత్రం రాని వాళ్లు, ఆలోచన వచ్చి ఆ స్కూళ్లను ప్రారంభించిన ఈ ప్రభుత్వానికి ఆ స్కూళ్లను ఎలా అభివృద్ధి చేయాలో తెలుసు. ఒకరితో చెప్పించుకునే దుర్భర పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర్‌రెడ్డి గారు గానీ ఉంటారని నేను అనుకోను. అటువంటి ఆలోచన కూడా చేయలేని వారు, ఆలోచన రాని వారు ఈరోజున మాట్లాడితే ఎలా? ముస్లిమ్ మైనారిటీలకు వసతి గృహాలు పెట్టాలనే ఆలోచన, మైనారిటీ మహిళలకు ఐకేపీ గ్రూపులో ఎంటర్ చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది. మదరసాలు అంటే జనాలకు ఏమి ఆలోచన వస్తుంది? అదేదో మత విద్యకు సంబంధించింది, మనది కాదు అనుకునే ఆలోచన ఉంటుంది. మదరసా అంటే స్కూలు, ఆ స్కూలు ఆధునీకరించాలి, వాటిలో కూడా ఈ సమకాలీన పరిస్థితుల్లో ఉన్న అనేక ఛాలెంజెస్‌ని ఫేస్ చేసి వాటి మీద గెలుపు సాధించి, జీవన సమరంలో గెలిచే వ్యక్తులుగా తయారు చేయాలన్న ముఖ్యమంత్రిగారి ఆలోచన ఈరోజున కాదనగలమా?

ఎడ్యుకేషన్ అనేది ఒక గొప్ప అంశం. ఎడ్యుకేషన్ సెంటర్లను నెలకొల్పే ఆలోచన గత ప్రభుత్వానికి లేదా? ఇంతకు ముందు ముస్లిం పిల్లలు అంతా చిన్న ఇండ్లలో, లైట్లు లేని ఇండ్లలో, శబ్దాల మధ్య సరిగా చదువుకోలేకపోతే వారికి చదవుకునే పరిస్థితి కల్పించాలనే ఆలోచన లేదా? లేకపోతే చూడలేదా? ఇంతకు ముందు. ఇతరుల మాదిరిగా మైనారిటీలకు కూడా ఎడ్యుకేషన్ సెంటర్లను కల్పించే విధంగా ఆలోచన చేయడం గొప్ప విషయం. ఏ రంగాన్ని విస్మరించే ఆలోచన లేదు ఈ ప్రభుత్వానికి. మహిళా శిశు సంక్షేమాలను పరిశీలిస్తే రాజశేఖర్‌రెడ్డి గారి గొప్పతనం అర్థమవుతుంది. ఈ శాఖకు ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం రు.560 కోట్ల నిధులు, అంత పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన చరిత్ర కలిగి ఉంటే, ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం 8, 9 కి రు.1325.39 కోట్లు పెంచిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను.

నిత్యావసర ధరల పైన నాకు ఒక సందేహం కలిగింది. ఉల్లిపాయలు, మిరపకాయలు, వంకాయలు చాలా రేట్లు ఉన్నాయి. మా ఊరిలో రైతులు మాత్రం ఫరవాలేదు బాగానే ఉన్నాయని చెప్పారు. కానీ మా ఆవిడేమో రేట్లు పెరిగాయని అంటున్నది. నేను మా నియోజక వర్గానికి వెళితే రేట్లు మామూలుగానే ఉన్నాయి,

హ్యాపీగానే ఉందని అంటున్నారు. కాబట్టి ఇవన్నీ సహజంగా ఉంటుంటాయి. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఇది సెంట్రల్ గవర్నమెంటు స్పాన్సర్డ్ ప్రోగ్రామ్ అది, అయినా ఇచ్చిన మాటను నిలబెట్టుకొనే ఏకైక ప్రభుత్వం రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం. అంగన్‌వాడీ వర్కర్లకు రు.400/- అదనంగా పెంచారు. నిన్న సంబంధిత శాఖామాత్యులు ఇంకా పెంచబోతున్నామని, ఆలోచన చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఏదైనా ఒక మాట బయటకు వస్తే అది నూటికి నూరు పాళ్లు జరిగి తీరుతుందనే నమ్మకం ప్రజా బాహుళ్యంలో ఉంది.

నేను చెప్పదలచుకున్న ఆఖరి అంశాన్ని మా మంత్రి వర్యులు కూడా వినాలి. ఎస్సీ వెల్ఫేర్‌లో హాస్టళ్లు, స్కాలర్‌షిప్పులు ఇవే కాదు. దానికి ఇంకా వేరే పనులు కూడా ఉన్నాయి. ఆ వేరే పనుల దగ్గర కొద్దిగా ఇబ్బందులు వస్తున్నాయి. PCR Act ఇంప్లిమెంట్ చేయడంలో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు మొత్తం ఖర్చులు భరించి 126 మంది యొక్క జీత భత్యాలు భరించి అత్యాచారానికి, దౌర్జన్యానికి గురయిన వారికి న్యాయం చేయడానికి ఐజీ స్థాయిలో ఒక సెల్ ఉంది. దీని పని ఈ రాష్ట్రంలో ఎవరైనా ఎస్సీ, ఎస్టీలు అత్యాచారానికి, దౌర్జన్యానికి గురయితే వారు వచ్చి కంప్లైంటు చేసుకోవడానికి, ఆ తరువాత వాళ్లు వచ్చి న్యాయం కోరడానికి ఆ సెల్ ఉపయోగపడ్తుంది. ప్రస్తుతానికి ఆ సెల్ డీజీపి ఆఫీసులో ఉంది. డీజీపీ ఆఫీసుకు వెళ్లడానికి ఒక్కొక్కసారి నాలాంటి వారికి కూడా ధైర్యం చాలదు, కష్టమౌతుంది. గ్రామ ప్రాంతంలో షెడ్యూల్డు కులానికి, తెగలకు చెందిన వారు దౌర్జన్యానికి గురయితే వారు బిక్కు బిక్కుమని హైదరాబాదుకు వస్తే, పోలీస్ ముఖ్య కేంద్రంలోకి పోయి కంప్లైంటు చేసి న్యాయం అడగడానికి సాహసం, ధైర్యం ఉంటుందని నేను అనుకోవడం లేదు. కాబట్టి ఆ సెల్‌ను సంక్షేమ భవన్‌కు గానీ, లేకపోతే అందిరికీ accessible ఉన్న కంట్రోల్ రూము ప్రాంతంలో పెడితే కనీసం దళితులకు ఉపయోగపడే అవకాశం ఉంటుంది.

మ. 12.30

కాబట్టి దయచేసి ఆ సెల్‌ను సంక్షేమ భవన్‌లో గాని, లేకపోతే అందరికీ యాక్సెసబుల్‌గా వున్న ఈ కంట్రోల్ రూం ఆ ప్రాంతంలో పెడితే కనీసం దళితులకు ఉపయోగపడే అవకాశం వుంటుంది. దీనితోబాటుగా ఇంకొక డిస్కషన్ పాయింట్ వుంది. 5 నిమిషాలు అధ్యక్షా.

CHAIRMAN: Sailajanth garu, please conclude. I think you have taken sufficient time. Please conclude now.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ గురించి మొదట అప్రిషియేట్ చెయ్యాలి. ఈ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఒక డిమాండ్‌ను అధికారయుతంగా yes, we are for that అని ముందుకు వచ్చిన రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వాన్ని మనం అభినందించాలి. అభినందించడమే కాదు, రోజువారీ వ్యవహారాల్లో ఏఏ సమస్యలు వస్తాయో, ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా అందించడానికి మనమందరం కృషి చెయ్యాలని కోరుకుంటున్నాను. అధ్యక్షా, మీరు ఆపేయమంటున్నారు. అయినప్పటికీ కూడా ప్రారంభంలో నేను అడిగినట్లు జన బాహుళ్యమంతా సంక్షేమమున్నా చేయూత నిచ్చి పైకి లాక్కెళ్లాల్సిన కొన్ని గ్రూపులు వుంటాయి. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు మాపై దృష్టి పెట్టాలి. ఈ నవీన కాలంలో, ఉత్పత్తి, ఉత్తత్తి ప్రాంతాలు, ఆదాయం, ఆదాయ ప్రాంతాలు మారిపోయాయి. ఈ రోజు సృష్టించబడుతున్న లక్షల కోట్ల సంపద భూమి మీద కాదు, కేవలం వ్యాపారంలో. ఆ వ్యాపారంలో ఒకటి సహజమైన traditional business, రెండవది information technology లాంటి వ్యాపారాలు. ఈ రోజున దాదాపు ఒక కుటుంబం రు. 3 లక్షల కోట్ల రూపాయలతో

వుందనే వార్త వింటున్నాం. దాని ద్వారా మనం తెలుసుకోవాల్సిన విషయం ఒక్కటే. ఈ రోజున ప్రధానమైన ఆదాయ మార్గాలు, ఆదాయ వనరులు మారిపోయాయనే విషయాన్ని మనమందరం గుర్తు పెట్టుకోవాలి. ఆయా ఆదాయ మార్గాల్లో, ఆయా ఆదాయ వనరుల్లో ఎస్.సి., ఎస్.టి., బిసి., మైనారిటీలకు సహజ న్యాయమైన వాళ్ల భాగం వాళ్లకు వచ్చేలా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఉదాహరణకు ప్రత్యేక ఆర్థిక మండళ్లు కావచ్చు, ప్రభుత్వం కేటాయిస్తున్న భూములు కావచ్చు, లేకపోతే వివిధ బ్యాంకుల నుంచి వస్తున్న డబ్బులు కావచ్చు, ఈ రోజున ఆదాయ మార్గాలు మారినప్పుడు ఆదాయం పట్ల ఫిలసాఫికల్ మార్పు వచ్చినపుడు, ఆయా ఆదాయ మార్గాల్లో దళితులకు, ఎస్.సి.లకు, ఎస్.టి.లకు,బిసిలకు, మైనారిటీలకు వాళ్లకు రావలసిన వాటా వాళ్లకు వచ్చే విధంగా ఆలోచన సాగించవలసిందిగా కోరుతున్నాను. అంతేగాకుండా ఈ రోజుకీ, ఈ నాటికీ సమాజంలో పాకీ పనివాళ్లు, లెట్రిన్‌లు ఎత్తే వాళ్లు.... అధ్యక్షా, నిజంగా అంతకంటే కూడా అధమాధమమైన వృత్తి వుంటుందని నేను అనుకోవడం లేదు. ఒకరి విసర్జనాన్ని ఎత్తి బయట పడేసే వాళ్లకు, వాళ్ల పిల్లలకు, చర్మకారుల కుటుంబాల్లో వున్న పిల్లలకు, ఇటువంటి కుటుంబాలలో వున్న పిల్లలకు.... అధ్యక్షా, ఇది బాధతోకాదు బాధ్యతతో చెబుతున్నాను. నిజంగా మనకు కనిపిస్తున్న లేయర్ కంటే కూడా అట్టడుగున ఒక లోకం వుంది. ఆ లోకంలో ఇంకా కొద్దిమంది ఎటువంటి వెలుగు లేకుండా పోతున్నారు. వాళ్ల కోసం ప్రత్యేకమైన ఆర్థిక, విద్యా సంబంధిత ప్రణాళికలను రూపొందించవలసిన బాధ్యత కూడా మన మంత్రి గారికి వుందని కోరుతున్నాను.

CHAIRMAN: Please conclude Sailajanath garu.

డా. ఎస్. శైలజానాథ్ : సార్, ఆఖరుగా మా నియోజకవర్గానికి సంబంధించిన డిమాండు. మా నియోజకవర్గమైన సింగనమలలో కురుగుంట అనే గ్రామంలో రెసిడెన్షియల్ స్కూళ్లు వున్నాయి. ఆ రెండు రెసిడెన్షియల్ స్కూళ్లు ఒకే క్యాంపస్‌లో పనిచేస్తున్నాయి. రెండు జూనియర్ కళాశాలల్లో ఒకటి **EAMCET-based**, మరొకటి మామూలు జనరల్ కళాశాల. అక్కడ అకామడేషన్ గాని, చదువు చెప్పే పరిస్థితులు గాని చాలా కంజెస్టెడ్‌గా వున్నాయి. మొన్న జరిగిన సంక్షేమ బాటలో.... సంక్షేమ బాట గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ రోజున అత్యంత ధైర్యంగా, ప్రజాప్రతినిధులారా మీరు హాస్టల్స్‌కు వెళ్లండి, హాస్టల్స్‌లో వుండవలసిన మినిమమ్ ఫెసిలిటీలు ఏమేమి లేవో లిస్ట్‌వుట్ చేసుకొని రండి, మళ్లా స్కూళ్లు తెరిచే లోపల వాటిని కట్టిస్తానని చెప్పిన ధైర్యవంతుడైన మన ముఖ్యమంత్రి గారి స్పూర్తిగా అది జరిగింది. ఇంతకుముందు మాటలు కావచ్చు, బహుశా వచ్చే అకడమిక్ ఇయర్‌లో ఆ కార్యక్రమాన్ని చేతల ద్వారా చూపించబోతున్నాం. మా నియోజకవర్గంలోని కురుగుంట గ్రామంలో 2 రెసిడెన్షియల్ స్కూళ్లు వున్నాయి. వాటిలో ఒక స్కూలుకు సెపరేట్ బిల్డింగ్ నిర్మాణానికి కూడా ఎస్టిమేట్ వేస్తున్నాం. కొద్దిగా వేరే ప్రాంతానికి మారిస్తే, విద్యార్థులు చదువుకోవడానికి విశాలంగాను, ప్రశాంతంగాను వుంటుందనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఛైర్మన్ : కంక్లూడ్ చేయండి శైలజానాథ్ గారూ....

డా. ఎస్. శైలజానాథ్ : ఆఖరుగా ముగించే ముందు రెండే రెండు మాటలు. అధ్యక్షా, భారత రాజ్యాంగ స్పూర్తి సంక్షేమం. ఈ భారత రాజ్యాంగం ఆనాడు వున్న స్వాతంత్రోద్యమ ఉద్యమకారుల, స్వాతంత్ర్య పోరాట యోధుల ఆలోచనలతో, వాళ్ల ఫిలాసఫీతో తయారయ్యింది. ఆ మహా స్వాతంత్రోద్యమ సంగ్రామానికి నాయకత్వం వహించిన కాంగ్రెసు పార్టీ ఎల్లవేళలా సోషల్ వెల్ఫేర్ పట్ల గాని, మిగతా వెల్ఫేర్ పట్ల గాని నిబద్ధత

కలిగి వుందని తెలియజేసుకుంటూ, ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ సంక్షేమానికి అసలైన అర్థంతో బహుముఖంగా నిర్మించుకుంటూ ముందుకు వెళుతుందని, అంతేగాకుండా ఎవరికైతే చేయూత నిచ్చి ముందుకు లాక్కెళ్లాలో వాళ్లందరి పట్ల సమన్యాయం కలిగివుంటూ ముందుకు పోతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, అంతేకాకుండా ఈ సమకాలీన రాజకీయ రంగంలో అందరికీ అన్ని సౌకర్యాలు, అందరిదీ అనే ఒక గొప్ప కాన్సెప్ట్‌ని.....

CHAIRMAN: Please conclude.

డా. ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, ప్లేటో గురించి ఒక్కసారి మనవి చేస్తాను. ప్లేటో యుటోపియాలో చెప్పినట్లు పాలకులు తత్వవేత్తలు కావాలి, లేకపోతే తత్వవేత్తలు పాలకులు కావాలి. నాకు తెలిసిన ఈ చరిత్రలో కేవలం ఒక్క అశోకుడు మాత్రమే ఆవిధంగా మారగలిగాడు, ఆయన తరువాత మన ప్రియతమ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు అని తెలియజేసుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు మీకు, సంక్షేమ రంగాన్ని బహుముఖంగా విస్తరిస్తూ పోతున్న కాంగ్రెసు ప్రభుత్వానికి, రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

ఛైర్మన్ ః సున్నం రాజయ్య గారూ...

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, ఈ రోజు నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను మాట్లాడే అంశాలు క్లుప్తంగా గిరిజన, దళిత, బిసి, మైనారిటీ, మహిళలకు సంబంధించిన అంశాలు ప్రస్తావిస్తాను. కానీ ముందుగా గిరిజనుల అంశం మాట్లాడతాను. ఈ ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో, ఈ గారడీ బడ్జెట్‌లో గిరిజనుల అభివృద్ధి అనుమానమే. 'మేడిపండు చూడు మేలిమై వుండు, పొట్ట విప్పి చూడ పురుగులుండు' అన్న చందంగా వుంది. ఎందుకంటే 1976 లో గిరిజన ప్రాంతాలకు టిఎస్‌పిలుగా ఏర్పాటైన ఈ నేపథ్యంలో గిరిజనులకు కేటాయించిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 8 వందల 94 కోట్ల 15 వేల రూపాయలు కేటాయించారు. గడిచిన 2004 నుంచి వరుసగా చూస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం గిరిజనులకు చేసింది మాత్రం ఏమీ లేదు. గిరిజనుల అభివృద్ధికి కావలసిన నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫలమయ్యింది.

మ. 12.40

బడ్జెట్ కేటాయింపులో ఒకసారి చూసినట్లైతే ఖర్చు, కేటాయింపు – 2004 –05 వ సంవత్సరానికి 544కోట్ల 51 లక్షలు కేటాయించారు. ఖర్చు 95 కోట్లు మిగిలిపోయింది. 2005 –06వ సంవత్సరానికి రు.634.80 లక్షలు కేటాయిస్తే ఖర్చు చేయకుండా మిగిలినది 180.63 లక్షలు. 2006–07 వసంవత్సరానికి రు.656.21 లక్షలు కేటాయిస్తే ఖర్చు చెయ్యకుండా మిగిలిన మొత్తము రు.120.90 లక్షలు. 2007–08 వ సంవత్సరంలో రు. 719.24 లక్షలు కేటాయిస్తే ఖర్చు పెట్టకుండా మిగిలినది 392.56 లక్షలు. గిరిజన అభివృద్ధి ఎక్కడ ఉంది. మొత్తం గిరిజనులు రాష్ట్ర జనాభాలో 6.6 శాతం ఉన్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం చూస్తే 50,24,000 ఉన్నట్లు చెబుతున్నారు. కాని ఈ నాడు 60 లక్షల మంది జనాభా 30 తెగలు ఉండేటువంటి గిరిజనుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 60 ఏళ్ల అయినా ఎటువంటి

అభివృద్ధి కార్యక్రమాలు లేవు. వ్యవసాయానికి భూములు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. 1/70 చట్టం చుట్టమై కూర్చుంది. పెద్ద వాళ్లకు, భూస్వాములకు అనుకూలంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. 60 లక్షల జనాభాలో అనేక అంశాలు చూసినప్పుడు అన్నీ తప్పుడు లెక్కలు. విద్య, వైద్య, వ్యవసాయ భూములు మొదలైనటువంటి అన్ని రంగాలలోనూ గిరిజనులు మోసానికి గురి అవుతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం నుండి అదిలాబాద్ వరకు ఉన్నటువంటి సువిశాలమైన ప్రాంతంలో ఇంకా 2,220 గ్రామాలకు విద్యుత్ ఇవ్వలేనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైనా ఇంకా ఇటువంటి పరిస్థితి ఉందంటే సిగ్గుతో తలదించుకోవాలి. మేము గిరిజన ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న గిరిజనులు మాకు ఈ ప్రభుత్వం కరెంటు ఇవ్వదా? రోడ్లు నిర్మించదా? వ్యవసాయం చేసుకోవడానికి భూములు ఇవ్వదా? వ్యవసాయం చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ రోజు గ్రామాలలో రోడ్లు లేవు. మన లక్ష్మణ మూర్తిగారు 2004 వ సంవత్సరంలో ప్రభుత్వం వచ్చినప్పుడు తమ నియోజక వర్గంలో వంతెనకు రు.3కోట్లు మంజూరు చేయించారు. కానీ అది శాసనసభలో చెప్పారే తప్ప అక్కడ పిడికెడు మట్టి కూడా తీయలేదు. అప్పుడు తీసిన పునాది రాయి సమాధిరాయిగా మారింది. వరుసగా వారం రోజులనుండి అక్కడ నిరాహారదీక్షలు చేస్తున్నారు. అక్కడ చేస్తున్న ఆర్తనాదాలు ఇక్కడకు వినపడడం లేదు. ఇక్కడ చెప్పుకొందామంటే వినే పరిస్థితి లేదు. రహదార్ల పరిస్థితి ఇలా ఉంటే ఇంకొక పక్క ఎలిఫెంట్ జోన్ అంటూ మొదలు పెట్టారు. 200,300 ఏనుగులు స్వైర విహారం చేసి 10,15 మంది గిరిజనులను చంపితే దానికి వాళ్లు ఎలిఫెంట్ జోన్ అని ముద్ర వేశారు. అక్కడ ఏనుగులను పెంచుతారట సార్. మరి గిరిజనులు ఎక్కడకి పోతారు? అడవిలో పుట్టారు, అక్కడే పెరిగారు, తాతల తండ్రుల కాలం నుండి అక్కడే వ్యవసాయం చేసుకుంటున్నారు. గ్రామాల నుండి ఖాళీ చెయ్యమంటే ఎలా చేస్తారు? ఇంకొక పక్క శ్రీశైలం, ప్రకాశం జిల్లాలలోని చెంచులను అడవులలోకి తరిమే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు ఎక్కడ ఉండి జీవనం చేస్తారు? గిరిజనులకు సరైన నిధులు ఇవ్వరు. గిరిజన ప్రాంతాలలో రోడ్లు లేవు, త్రాగడానికి మంచినీళ్లు లేవు. అనేక గ్రామాలలో ఇవాళ వాగులలో వంకల్లో నీళ్లు త్రాగే పరిస్థితి ఉంది.

వైద్యం చూడబోతే అది అందని ద్రాక్షపండుగా మారింది. ఆదిలాబాద్, భద్రాచలం, విశాఖపట్టణం, ఖమ్మం తదితర జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో విషజ్వరాల బారిన పడిన గిరిజనులకు కనీస వైద్యం కూడా అందని పరిస్థితి ఉంది. అక్కడ పాడుబడ్డ హాస్పిటల్స్ తప్ప డాక్టర్లు ఉండరు. ఒక వేళ డాక్టరు ఉన్నా, వాళ్లు కాంట్రాక్టు డాక్టర్లు. భద్రాచలం నియోజకవర్గంలో 14 మంది కాంట్రాక్టు డాక్టర్లు ఉన్నారు. ఒక్కొక్క డాక్టరుకు రెండు, మూడు హాస్పిటల్స్ ఉన్నాయి. మొన్న సంక్షేమ బాటకు వెళ్లినప్పుడు అక్కడ వాళ్లు మా దగ్గర డాక్టరు లేరు. భద్రాచలం వెళ్లాలంటే 150 కి.మీ వెళ్లాలి అని అన్నారు. విష జ్వరాలు, డయేరియా, మలేరియా వంటి అనేక జబ్బులతో వందలాది మంది గిరిజనులు చనిపోతూ ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. హాస్పిటల్స్‌లో డాక్టర్లను నియమించరు, మందులు ఉండవు.

ఇక విద్య గురించి చెప్పాలంటే ఆశ్రమ పాఠశాలలు అంతా మిథ్య. ఆశ్రమ పాఠశాలలు 500,600 ఉన్నాయని లెక్కలు చెబుతారు. 850 మంది ఆడపిల్లలు ఉన్న హాస్టల్‌లో 15 బాత్ రూములు ఉన్నాయి,కొన్ని హాస్టళ్లకు తలుపులు కూడా లేవు. పక్కనే అడవి ఉన్నది. మలేరియాతో బాధపడుతూ 10,15 మంది పిల్లలు హాస్పిటల్‌లో ఉన్నారు. చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకొనే పరిస్థితి ఉంది ఈ ప్రభుత్వానికి. పేరేమో మహాతల్లి ఇందిరమ్మ పేరు. కానీ ఇంటింటా ఈగల మోతగా ఉన్నది. ఎక్కడ చూసిన మలేరియా, దోమలు తప్ప ఇంకేమీ కనిపించడం లేదు. హాస్టళ్లలో విద్య అందని ద్రాక్షగా ఉంది. హాస్టళ్లలో ఆహారం విషయానికి వస్తే ఈ

ప్రభుత్వం బలవర్ధకమైన ఆహారం గురించి మాట్లాడుతోంది, 30 శాతం 40 శాతం పెంచామంటున్నారు గానీ అక్కడకు వెళ్లి చూస్తే మూడు, నాలుగు రోజులు నిల్వ ఉన్న కుళ్లిపోయిన కాయగూరలు వాడుతున్నారు. అధ్యక్షా, కందిపప్పు పుచ్చిపోయి ఉంది. చూపిద్దామని తెచ్చాను గానీ ఉదయం ఏదో కార్యక్రమంలో మర్చిపోయాను. జి.సి.సి. నుండి సరఫరా చేయబడే మొత్తం నిత్యావసర వస్తువులు అన్నీ నాసిరకంగా ఉన్నాయి. పిల్లల అనారోగ్యానికి ఇది ప్రధాన కారణం . ప్రభుత్వం గుడ్లప్పగించి చూస్తోంది. నా నియోజకవర్గంలోనే హాస్టల్‌లో ఉండే దివ్య, ప్రియాంక అనే 8,10 వతరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినులు జనవరి నెలలో సరైన వైద్యం లేక చనిపోయారు. దానిపైన ఇంతవరకు విచారణ జరిపించలేదు. ప్రభుత్వానికి హాస్టళ్లపై ఉన్న పర్యవేక్షణ ఇదేనా అని నేనడుగుతున్నాను. ఆడపిల్లలున్న హాస్టల్స్‌లో వార్డెన్లగా మహిళలను నియమించాలి గానీ మగవారిని నియమిస్తే ఎలా అధ్యక్షా? అభం శుభం తెలియని ఆడపిల్లలు గర్భవతులైతే మేము సిగ్గుతో తలదించుకోవలసి వస్తోంది. గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్యం మొదలగునవి అందించే విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైనది. గిరిజన ప్రాంతాలలో అడవితల్లిని నమ్ముకొన్న గిరిజనులకు భూమి లేదు. 60 లక్షల ఎకరాల భూమిని గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిని ప్రభుత్వం బౌండరీలు వేసి నోటిఫికేషన్ లేకుండా అర్ధాంతరంగా ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తోంది. ఈ నాడు గిరిజనులకి 10 ఎకరాలు ఉండాలి అని అంటున్నారు, 10 ఎకరాలు కాదు గిరిజనుడు ఎన్ని ఎకరాలు చేస్తే అన్ని ఎకరాలకు హక్కు చూపించాలి. 10 ఎకరాలకు గీత గీస్తారా? అది వారికి సరిపోతుందా? వాళ్లు చేసే భూములు డెల్టా కాదు, లిఫ్ట్ లేదు, ఇరిగేషన్ లేదు చెరువులు లేవు, ప్రాజెక్టులు లేవు. గిరిజనులు సాగు చేసుకోవడానికి 10,15 ఎకరాలు ఎంతైతే సాగులో ఉందో వాటికి పట్టాలు ఇవ్వాలి. అడవి తల్లిని నమ్ముకొని 40,60,100 ఏళ్లుగా తాతలు, తండ్రుల కాలం నుంచీ కొన్ని వందల గ్రామాలలో గిరిజనుల వ్యవసాయం చేసుకొంటున్నారు. సమయం ఇస్తే లెక్కలు చెప్పమంటే చెబుతాను. అటువంటి గిరిజనుల భూములను ఖాళీ చేయించాలన్న ఆలోచనను ప్రభుత్వం బేషరతుగా విరమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మ.12.50

సెక్షన్ 4 ప్రకారం, 1967లో మీరు నిర్ధారించిన ప్రాంతాలు కాదు, సెక్షన్ 15 పెట్టండి, ఊరూరికి వెళ్లండి, పరిశీలించి బహిరంగ భూమి ఇవ్వడానికి చొరవ పెట్టాలి. ఇవాళ కమిటీలలో ఎవర్ని వేశారండి? కేంద్రంతో సిపిఐ, సిపిఎం పార్టీలు దెబ్బలాడి తెచ్చిన గిరిజనుల చట్టం అమలు చేయడానికి ఒక బాడీ పెట్టారు. ఆ బాడిలో పోరాడినటువంటి ఎంఎల్ఏలు లేరు, సిపిఐ సోదరులు ముగ్గురు ఉన్నారు, సిపిఎం పార్టీ తరుపున ఇద్దరం ఉన్నాము. ఇతర పార్టీల వాళ్లను పెట్టారు, మీరు అధికారులతో నింపి తూతూ మత్రం చేసి అటవీ చట్టాన్ని అమలు జరగకూడదని చెప్పి దానిని నీరు గార్చే దానికి ప్రభుత్వం పూనుకున్నది అటువంటిది సాగడానికి వీలులేదు. ఆ నాడు 1967లో ఆక్రమించిన భూములు కాని ఇవాళ విఎస్ఎస్ పేరుతో ఆక్రమించిన భూములు కాని ఇంకోపేరుతో ఆక్రమించిన భూములు కాని బేషరుతుగా గిరిజనులందరికి ప్రతి వ్యక్తికి 10 ఎకరాలు కాదు 15 ఎకరాలు భూమి ఇవ్వాలి. వాళ్లు ఎంత భూమి సాగుచేసుకుంటున్నారో అంత భూమి ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అటువంటిది చేయకపోతే రాబోయే కాలంలో గిరిజనులు మొత్తం కూడా ఆయుధాలతో తిరుగుబాటు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి భూములను ఆక్రమించుకొనే ప్రయత్నం జరుగుతున్నది అటువంటిది రాకుండా చూడాలని నేను తెలియచేస్తున్నాను. హరిజనులపై అట్రాసిటీస్‌కి సంబంధించిన చట్టాలు ఉన్నాయి ఆ చట్టం ఎవరికి వున్నది అండీ? ఒక్క ఉదాహరణ వాకపల్లి చాలు. ప్రొద్దున మా రాజారావుగారు వాయిదా తీర్మానం ఇచ్చారు, దానికి అనుమతి ఇచ్చారా? ఇవాళ గిరిజన మహిళల మీద అక్రమ కేసులు పెట్టేదానికి ఈ ప్రభుత్వం పూనుకుంటుంది, గిరిజనులకు అన్యాయం జరుగుతోంది. కులం

పేరుతోనో, ఆపేరుతోనో, ఈ పేరుతోనో అత్యాచారం జరిపాడు, లేకపోతే కులం పేరుతో దూషించాడని పోలీసు స్టేషన్‌లో చెబితే ఇవాళ స్టేషన్‌లో ఉలుకు పలుకు లేదు. వాళ్లు ఎవరివైపు చూస్తున్నారు అంటే తెల్ల బట్టలు ఉన్నవాళ్లు, పెద్ద వాళ్ల వైపు చూస్తున్నారు. ఇవాళ అట్రాసిటీ కేసులు మొత్తం నీరుకారిపోతున్నాయి అమలు జరగడం లేదు. దీనికి కారణం పైన ఉన్న పాలకవర్గాలు, పెద్ద పెద్ద వాళ్ల వైపుచూసే పరిస్థితి వున్నది. ఇటువంటిది ఉండడానికి వీలులేదు. అట్రాసిటీ కేసులు మొత్తం పగడ్బందిగా అమలు జరగాలి. 1/70 చట్టం పగడ్బందిగా అమలు జరగాలి. గిరిజన భూములు గిరిజనేతరులు ఆక్రమించుకున్న భూములను తిరిగి ఇచ్చే విధంగా అమలు జరిపే దానికి మీరు పూనుకోవాలి. ఇవాళ 1,23,90 వేల మంది దళితులు ఉన్నారు. వాళ్లు మొత్తం జనాభాలో చూస్తే 16.2 శాతం మంది ఉన్నారు. గిరిజనులు దాదాపు 6.6 శాతం మంది ఉన్నారు. లక్ష కోట్ల రూపాయల బడ్జెటులో గిరిజనులను ఇచ్చేది 894 కోట్ల రూపాయలు, దళితులకు 2,259 కోట్ల రూపాయలు ఇస్తున్నారు. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన లక్ష కోట్ల రూపాయల బడ్జెటులో ఎస్.సి.లకు 16,200 కోట్ల రూపాయలు రావాలి, ఎస్.టి.లకు 6 వేల కోట్ల రూపాయలు రావాలి. మొత్తం డబ్బులు అన్ని మీరు జలయజ్ఞం అంటున్నారు మంచిదే. మీరు జలయజ్ఞానికి ఎస్.సి.లకు కేటాయించిన మొత్తం 3 సంవత్సరాల కాలంలో డిఎస్‌పి అమలు జరుపుతున్న నేపధ్యంలో 7 వేల కోట్ల రూపాయలు మాయం అయినాయి. ఈ 4 సంవత్సరాల కాలంలో జలయజ్ఞం ప్రవేశపెట్టిన తరువాత గిరిజన సబ్‌ప్లాన్‌కు రావలసిన ఫండ్సు రెండు వేల కోట్ల రూపాయలు దారి మళ్లింది. బడ్జెటులో కేటాయించిన ఎలకేషన్ ప్రకారం రావాలంటే 7,500 కోట్ల రూపాయలు ఎస్.టి.లకు రావలసిన డబ్బులు అన్ని కూడా దారిమళ్లించడానికి ఈ ప్రభుత్వం దగా, మోసం చేస్తుంది. కాబట్టి అటువంటిది జరగడానికి వీలులేదు. గ్రామాల్లో ఇవాళ చూస్తే భూమిలేని దళితులు ఉన్నారు. దళిత మహిళల మీద అనేక చోట్ల అవమానాలు జరుగుతున్నాయి. ఇవాళ ఉన్న రిజర్వేషన్ చూసినా ఇవాళ చట్టాలలో ఎస్.సి.లకు న్యాయం జరగడంలేదు. ఎస్.సి. హాస్టల్సులో ఎక్కడ మరుగు దొడ్లు లేవు, బిల్డింగ్స్ లేవు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, తమరు అనుమతి ఇస్తే హోం శాఖ మంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. మరల ఆయన 10 నిమిషాలు ఆలశ్యంగా చేశారు, మాట తప్పాడు, పారిపోయాడు, ఈ మాటలు వద్దు, వారు రెడీగా ఉన్నారని చెబుతున్నాను. మీరు ఎప్పుడు టైమ్ ఇస్తే అప్పుడు.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, నా నియోజకవర్గంలో కూనవరం మండల కేంద్రంలో ఎస్.సి. బాలికలను అద్దె భవనాలలో పెడుతున్నారు. బిల్డింగ్ లేదు. బిసి హాస్టల్సు కూడా అద్దె భవనాలలో పెడుతున్నారు. చిన్న చిన్న ఇరుకు గదులు ఉన్నారు, బాత్ రూమ్‌లు లేవు ఇటువంటి పరిస్థితులలో ఎస్.సి., బి.సి. హాస్టల్సు ఉన్నాయి. ఇవి అన్నీ కూడా సరిచేసే పరిస్థితి లేదు. దానికి మీరు వెంటనే చేయాలి. మైనారిటీస్‌ని చూస్తే వాళ్లకి రిజర్వేషన్ కాని, ఆర్థిక పరిపుష్టి కాని అన్ని రకాలుగా చూసినా మొత్తం మోసం . రాష్ట్ర జనాభాలో 52 శాతం మంది బి.సి.లు ఉన్నారు, బిసిలను మైనారిటీస్‌లను ఈ ప్రభుత్వం మోసం, దగా చేస్తున్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్.సిలకు 16.2 శాతం, ఎస్.టి.లకు 6.6 శాతం నిధులు వెచ్చించాలి. డి.ఎస్.పి., ఎస్.పి.లకు కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు అయ్యేటట్లు స్వయంప్రాతిపదికన ప్రభుత్వం ప్రత్యేక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో గల 9 ఐటిడిఎలకుం అధిక నిధులు కేటాయించి సంక్షేమ పథకాలకు ఖర్చు చేయాలి. జి.సి.సి.లకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. సంక్షేమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యా పోస్టులను ఏజన్సీలో స్పెషల్ డి.ఎస్.సి. నిర్వహించి భర్తీ చేయాలి. అదే విధంగా గిరిజన సంక్షేమ హాస్టల్లో గత 20 సంవత్సరాలుగా డైలీ వర్కర్సుగా పనిచేస్తున్న 8 వేల మంది కామాటీలు, కుక్కులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా పర్మినెంటు చేయాలి. భద్రాచలం ఐటిడిఎలో 610 మంది డైలీ వేజస్ వర్కర్సు సంవత్సర కాలంగా పనిచేస్తున్న వాళ్లకి

వేతనాలు లేవు, అటువంటి వాళ్లను పర్మినెంటు చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. గిరిజనప్రాంతలల్లో ప్రవహించే చిన్ననీటి వనరులు వినియోగం కొరకు అవసరం అయిన చోట చెక్‌డ్యామ్‌లు, రిజర్‌వాయర్సు నిర్మించాలి. గిరిజనుల సమాగ్రాభివృద్ది కోసం గిరిజన ఏజన్సీ ప్రాంతలో నాన్‌షెడ్యూల్డు పేరుతో ఉన్నటువంటి 76 మండలాలలో 805 గ్రామాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర పెండింగ్‌లో వున్నది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఈ 805 గ్రామాలను షెడ్యూల్డుగా అప్‌గ్రేడ్ చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలి అని నేను డిమాండ్ చేస్తున్నాను. ఇప్పటివరకు సమయం ఇచ్చిన మీకు ధన్యవాదాలు, నమస్కారం .

## వివరణ

## శ్రీ సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో జరిగిన దౌర్జన్యపూరితమైన సంఘటనలను గురించి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గత రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో గౌరవనీయులైన కీర్తిశేషులు సుందరయ్యగారి విజ్ఞాన కేంద్రంలో ఎవరో కొందరు అకస్మాత్‌గా దూరడం, ఆయన చిత్రపటంపైన కిరోసిన్ చల్లడం అక్కడ ఒకటి, రెండు ఫ్లవర్‌పాట్సు పగల కొట్టడం చాలా దురుదృష్టకరం . అందులో ముఖ్యంగా మహోన్నతవ్యక్తి గౌరవనీయులైన కీర్తిశేషులు సుందరయ్యగారి చిత్రపటంపైన కిరోసిన్ చల్లడం అనేది చాలా విచారించతగ్గ విషయం . అందుకు నేను చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. అక్కడ జరిగిన సంఘటనకు సంబంధించి ఈ ప్రకటన.

మ. 1:00

హైదరాబాద్ బాగ్ లింగంపల్లి నందు గల సుందరయ్య విజ్ఞాన కేంద్రము 1988వ సంవత్సరములో స్థాపించబడినది. సదరు ఈ భవనము మూడు అంతస్తులలో నిర్మింపబడి, ఒక ఆడిటోరియం (కళానిలయం), ఒక హాలు, గ్రంథాలయం, ఒక రీసెర్చి స్కాలర్ల గది మున్నగునవి కలిగి యుండి సుందరయ్య విజ్ఞాన కేంద్ర ట్రస్టు ద్వారా నడపబడుతున్నది. ఈ కేంద్రంనందు గల ఆడిటోరియం వివిధ పార్టీలకు, ఫంక్షన్లకు అద్దెకు ఇవ్వబడుతున్నది.

తేదిః 10.03.2008న పై పేర్కొనబడిన ఆడిటోరియం సరస్వతి శిశు మందిర్, నింబోలి అడ్డ వారికి అద్దెకు ఇవ్వడం జరిగినది. సదరు సరస్వతి శిశు మందిర్ సంస్థ తమ సిల్వర్ జూబ్లీ జరుపుకొనుటకు ఆడిటోరియం తీసుకొని, ఈ కార్య క్రమానికి శ్రీ జి. కిషన్ రెడ్డి, బిజెపి, యంయల్‌ఏ గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించినారు. కాగా, సుమారు రాత్రి 8 గంటల 10 నిమిషాల సమయంలో పి. అంజయ్య, వాచ్‌మన్, సుందరయ్య విజ్ఞాన కేంద్రము అననతను చిక్కడి పల్లి, పోలీసు స్టేషన్‌కు వచ్చి ఒక ఫిర్యాదు ఇచ్చినాడు. తన పిర్యాదులో 7 గురు వ్యక్తులు విజ్ఞాన కేంద్రానికి వచ్చి ముఖ ద్వారం ద్వారా లోనికి ప్రవేశించినట్లు సదరు కేంద్రములో గల శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్ర పటముపై కిరోసిన్ పోసినట్లు అడ్డుకున్న తనను ఒక ఇనుప ఉచతో గాయపరచినట్లు, మరియు సదరు వ్యక్తులు కేంద్రం ఆవరణలో ఉన్న Flower Pots సహాయంతో ద్వారానికి ఉన్న గాజు అద్దాలను పగులకొట్టినట్లు, తనకు రక్షణగా వచ్చిన వెంకన్న, నరేష్, వెంకట నారాయణ మరియు శ్రీ రాములు అని వారిని కూడా గాయపరిచినట్లు సదరు వెంకన్న పురుషోత్తం అను వార్లకు స్వల్ప గాయాలైనట్లు పిదప వారందరూ ద్వి చక్ర వాహనాలపై పారిపోయినట్లు పి. అంజయ్య తన పిర్యాదులో పొందుపరచినాడు. సదరు పిర్యాదును చిక్కడ పల్లి పోలీసు స్టేషనులో క్రైమ్ నంబరు 117/2008 U/S 143, 147,148,452,427,324,326 r/w 149 మరియు 511 I.P.C. గా నమోదు చేసుకొని దర్యాప్తు

ప్రారంభించడమైనది. సంఘటన సమాచారం రాగానే చిక్కడ పల్లి S.I. శ్రీ బి. మోహన్ కుమార్ తన సబ్బందితో రాత్రి 8 గంటల 40 నిముషాలకు చేరుకొన్నారు. మరియు ముగ్గురు DCPలు, రెండు టాస్క్‌ఫోర్స్ టీములు, నాలుగు A.R. ప్లటూన్లు, QRT టీములు, రక్షక్ వాహన సిబ్బందితో సహా సంఘటనాస్థలానికి పంపి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా నివారణ చర్యలు తీసుకోవడమైనది.

సంఘటనకు కారకులైన అగంతకులు B.J.P/R.S.S.లకు చెందిన వారై ఉండవచ్చునని ఫిర్యాది భావించడం వలన C.P.I మరియు C.P.M పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది గుమి గూడి, భవనానికి ఎదురుగా ఉన్న రోడ్డుపై బైటాయింపు చేసి B.J.P. MLA, శ్రీ జి. కిషన్ రెడ్డి గార్ని వారి అనుయాయులపై తగు చర్య తీసుకోవలసినదిగా కోరడమైనది.

ఇదే క్రమంలో శ్రీ జి. కిషన్ రెడ్డి, MLA తన అనుయాయులతో భవనం వద్దే ఉండి తమపై రాళ్లు రువ్విన C.P.I మరియు C.P.M పార్టీ కార్యకర్తలపై తగు చర్య తీసుకోవలసినదిగా కోరినారు. సదరు సంఘటనలో తమ BJP పార్టీ కార్యకర్తలు కూడా గాయపడినట్లు అభియోగం మోపినారు. కాగా, పోలీసు వారి విజ్ఞప్తి మేరకు MLA, శ్రీ జి. కిషన్ రెడ్డి గారు కొంత దూరం వెళ్లి రోడ్డుపై బైటాయించగా వారిని వారి కార్యకర్తలు 35 మందిని ముందస్తు చర్యగా అరెస్టు చేసి (క్రైమ్ నెంబరు 118/2008, చిక్కడ పల్లి పోలీసు స్టేషన్) తదుపరి వారిని 00.15 గంటలకు (11-03-08) స్వంత పూచీకత్తుపై విడుదల చేయటమైనది. కొంత సేపటి తర్వాత రోడ్డు పై బైటాయించిన C.P.I మరియు C.P.M పార్టీ, నాయకులు, కార్యకర్తలు కూడా అక్కడి నుండి వెళ్లి పోయినారు.

ఈ సంఘటనను నిరసిస్తూ, తేది 11-03-2008న C.P.I మరియు C.P.M పార్టీ, నాయకులు, కార్యకర్తలు అమలులో ఉన్న నిషేధాజ్ఞలు ఉల్లంగిస్తూ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి అసెంబ్లీ వరకూ ర్యాలీ తీయగా 73 మందిని ముందస్తూ అరెస్టు గావించి తదుపరి స్వంత పూచీ కత్తుపై సుమారు ఉదయం 9.30 గంటలకు విడుదల చేయడమైనది. పై సంఘటనను పురస్కరించుకొని పోలీసు వారు ఎవ్వరి మీదనూ లాఠీ చార్జి చేయలేదు. పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా అదుపులో ఉన్నది. ఈ సంఘటన దృష్ట్యా ఎటువంటి అవాంచనీయ సంఘటన, పరస్పర దాడులు జరుగకుండా రాష్ట్రమంతా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆదేశాలు జారీ చేయడమైనది. అదే క్రమంలో అవసరమైన ముందస్తు చర్యలు తీసుకొంటూ చట్ట విరుద్ధమైన చర్యలు ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసినదిగా అన్ని జిల్లాలలో పోలీసు సిబ్బందిని ఆదేశించడమైనది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ ప్రభుత్వం సజీవమైన ప్రభుత్వమా, నిర్జీవమైన ప్రభుత్వమా? మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ బాగ్ లింగంపల్లి నందు గల సుందరయ్య విజ్ఞాన కేంద్రముపై జరిగిన దానిపై, ఈ భవనము మూడు అంతస్తులలో నిర్మింపబడి వుంది. దానిలో సుందరయ్య గారి చిత్రపటం మీద కిరోసిన్ పోశారని చెబుతున్నప్పుడు మీరెందుకు? పోలీస్ వారు ఏమి చేశారు? అది ఒక కళా నిలయం. అన్ని రకాలుగా విజ్ఞానానికి సంబంధించిన కేంద్రము. అది ఒక రిసెర్చ్ సెంటర్. అన్ని రకాల అభ్యుదయ శక్తులకు ఉపయోగ పడే కేంద్రం. అక్కడ ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదు. అన్ని రాజకీయ పార్టీల వారు అక్కడికి వెళుతారు. అది మీకు బాగా తెలుసు. B.J.P. పార్టీ MLA, శ్రీ జి. కిషన్ రెడ్డి, వేరే కార్యక్రమంలో వున్నారని మీరు చెబుతున్నారు. మీరు మీ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి

తేల్చాల్సిందేమంటే దాడికి వున్నటువంటి ఉద్దేశమేమి? దాడికి వున్న ఉద్దేశమే తేల్చాలేకపోతే పోలీసు డిపార్టుమెంట్ ఎందుకు? క్రైమ్ ఎందుకు రిజిష్టర్ చేయాలి? what is the motive? మోటివ్ లేకుండా, ఇన్‌టెన్షన్ లేకుండా, అక్కడ యాక్సిడెంటల్‌గా ఏదో జరిగిందంటారా, అనుమానాలు ఏమిటి? మీ బాధ్యత ఏమిటి? బాంబ్ పేలిన తర్వాత పేలిందంటారా, గోకుల్ చాట్‌లో చనిపోయారంటే, చనిపోయారంటారా? ఈ సమాధానం చెప్పడానికి పోలీసులు కావాలా? ఎవరైన చేస్తారు. పోస్టుమార్టం మునిసిపాలిటీ వారు కూడా చేస్తారు.

మ.1.10

ఇంటలిజెన్స్ విభాగం ఏమి చేస్తోంది? కేరళలో సీపీఎం పార్టీకీ, ఆర్ఎస్ఎస్‌కు గొడవలవుతున్నాయో, లేదో నాకు తెలియదు కానీ, దానిని పురస్కరించుకొని ఢిల్లీలోని సీపీయం కేంద్ర కార్యాలయం మీద దాడి జరిగింది. ఆ తర్వాత మద్రాసులో, బెంగుళూరులో కూడా దాడి జరిగింది. కన్యాకుమారిలో పెద్ద ఎత్తున ప్రొసెషన్ జరిగింది. మన రాష్ట్రం దేశంలో ఒక భాగం కాదా? వారు ఏ దృక్పథంతో పని చేస్తున్నారు? అటు ఆర్ఎస్ఎస్ వారు, కమ్యూనిస్టు పార్టీల వారి అభిప్రాయాలు ఏమిటని అధికారులు పరిశీలించారా? దున్నపోతు ఈనిందంటే దొడ్లో కట్టెయ్యడానికా వారు వున్నది? ఇంటలిజెన్స్ విషయంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యింది. మతోన్మాదానికి వ్యతిరేకంగా మార్క్సిస్టు పార్టీ పనిచేస్తుంది. సఫ్దర్ హష్మిని ఉత్తరప్రదేశ్‌లో వీధి నాటకం జరుగుతుండగా చంపేస్తే, మతోన్మాద గూండాలను కబడ్దార్ అంటూ ఆ రోజు నుండి ఈ రోజు వరకూ కూడా ఆయన చనిపోయినా కూడా, ఆయన ఆశయంతో మతోన్మాదులని మార్క్సిస్టు పార్టీ ఎండకడుతోంది. అలాంటి త్యాగాలు చేస్తున్నటువంటివారనే ఆలోచనే లేకుండా వారికీ, బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు, కమ్యూనిస్టులకు పంచాయితీ ఏమిటి? శాస్త్రీయత దృక్పథంతో ఉన్నవారు కమ్యూనిస్టులు. ఈ అంశాలన్నింటినీ ఆలోచించకుండా, పోలీసులు ఆలోచనే లేకుండా, పోలీసు వ్యవస్థ గాఢనిద్రలో పడుకొని ఉండడం సరైన పద్ధతికాదనీ, పోలీసు వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని నేను చెప్పగలుగుచున్నాను.

అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ దాడికి పాల్పడినవారిమీద పోలీసులు చాలా సెక్షన్ల కింద కేసులు పెట్టామంటున్నారు. ఈ సెక్షన్లన్నీ ఎవరికి కావాలి? ఈ సెక్షన్లతో నిందితులకు వెంటనే శిక్ష వేసే అవకాశం ఉందా? మహాత్మాగాంధీగారినే చంపేసినటువంటివారి వారసులు ఈ దేశంలో, రాష్ట్రంలో మన చుట్టూనే కోకొల్లలుగా ఉంటే, దీని గురించి ప్రభుత్వానికి ఆలోచనే లేకపోతే, గాంధీ శిష్యులమని చెప్పుకునేందుకు వారికి అర్హత ఉందా అని అడుగుతున్నాను. జానారెడ్డి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ బాధ్యతాయుతంగా ఇచ్చినది కాదు. మా దగ్గర వర్షం వస్తే ఉసిళ్లు వెళ్తాయి ఆ విధంగా పోలీసులు దాడి జరిగిన తరువాత సంఘటనా స్థలానికి వెళ్లారు. బాధ్యతతో మీరు ఉండి వుంటే, మరి రాత్రి నుండి వారు ఏంచేస్తున్నట్లు? అసలు పోలీసులందరూ ఎక్కడికి వెళ్లారు? వారందరూ ఏమి చేస్తున్నారనే విషయం కూడా ప్రభుత్వానికి తెలియదంటే అంతకన్నా బాధాకరమైన, విచారకరమైన విషయం మరొకటి లేదు. వాస్తవంగా పోలీసులు నిర్వహించే విచారణకు, పోలీసులు వ్యవహరిస్తున్న భాధ్యతాయుతమైన పరిస్థితికి ఈ స్టేట్‌మెంట్ ప్రతిబింబించడం లేదు. ప్రభుత్వానికి పెనుతుఫాను వచ్చినా ఈ రాష్ట్రాన్ని కాపాడగలమనే విశ్వాసం వుందనుకుంటే అది పూర్తిగా వారి వైఫల్యమే తప్ప మరొకటి కాదు. వారు చేస్తు న్నటువంటి ఈ చర్యల వల్లనే మతోన్మాదులు, వేర్పాటు వాదులు, రకరకాల సంఘవిద్రోహ శక్తులు పేట్రేగిపోతున్నారు. అయినా కమ్యూనిస్టులుగా, మార్క్సిస్టులుగా వీటన్నింటినీ మేం వెనక్కినెట్టగలం, ఎండకట్టగలం. 4,000 మందిని బలిదానంచేసి తెలంగాణా మొత్తం కడిగేసి, రక్తతర్పణ చేసిన పార్టీ మా సీపీఎమ్. ఇన్ని త్యాగాలు చేసిన మాకు వారు ధైర్యం నూరిపోయక్కర్లేదు. ఎక్కడ బాంబు పేలినా

పట్టించుకోని, నిస్సహాయమైన పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉంది. ఇంటలిజెన్స్ విభాగం పూర్తిగా ఫెయిల్యూర్ అయ్యింది. ఈ రాష్ట్రంలో మతోన్మాదం పడగవిప్పే పరిస్థితిలో ఉంటే అది అరికట్టాల్సింది పోలీసులే. తల్లి బిడ్డకు విషం పెట్టినట్లుగా ప్రస్తుతం పోలీసు శాఖ ఉంది. ఎవరు డబ్బులిస్తే వారికి పనిచేసే పరిస్థితిలో రాష్ట్రంలోని పోలీస్ డిపార్ట్‌మెంట్ ఉంది. వారికీ, ఆర్ఎస్ఎస్‌కు చుట్టరికం ఏమైనా ఉందా? ఎవరి వల్ల ఈ సంఘటన జరిగిందో చెప్పకుండా, మంత్రిగారు వ్రాతపూర్వకంగా ఈ రిపోర్ట్ ఇస్తే సరిపోతుందా? దయచేసి వాస్తవాలేమిటో చెప్పండి. ఈ రాష్ట్రప్రభుత్వంలో ఇంటలిజెన్స్ విభాగం ఉందా? లేదా? చెప్పండి. ఈ స్టేట్‌మెంట్‌కు నిన్న జరిగిన సంఘటనకు సంబంధమే లేదు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే, దూడ మేత కోసం అన్నట్లుగా ఈ రిపోర్ట్ ఉంది. హైదరాబాద్‌లో నడిబొడ్డున జరిగిన సంఘటనకే దిక్కు లేకపోతే, మరెక్కడయినా జరిగితే దానికసలే దిక్కుండదు. గతంలో ఒకడు నా నెత్తి ఎవరో గొరిగేసి పోయాడన్నాడట. వాడికి తెలియకుండా వాడి నెత్తి ఎవరు గొరుగుతారు? ఆ విధంగా ప్రస్తుత ఈ స్టేట్‌మెంట్ వాస్తవాలకు పొంతన లేకుండా, నిస్సారంగా వుంది. కాకమ్మ కథలు చెప్పినట్లుగా, ఆవు మేతమేస్తుంది, పాలు ఇస్తుంది, పేడ వేస్తుందిలాంటివన్నీ ఎవరికి కావాలి? ఈ రకమైన స్టేట్‌మెంట్‌ను నేను నిరసిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్‌ః నోముల నర్సింహయ్య గారూ, మీరు సగం సమయం సామెతలు చెప్పటానికే తీసుకున్నారు.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, పోలీసులు వ్రాసి ఇచ్చిన స్టేట్‌మెంట్ , హోం మినిస్టర్‌గారు చదివారు. అంతకన్నా వారు కూడా ఏమీ చేయలేరు. నిన్న సాయంత్రం ఈ సంఘటన జరిగిన తర్వాత, మాకు తెలిసిన వెంటనే, సంఘటనా స్థలానికి వెళ్లాం . అక్కడ వున్న అంజయ్య అనే వాచ్‌మెన్ జరిగిన సంఘటనతో భయభ్రాంతులతో ఉన్నాడు. ఒకేసారి ముగ్గురు, నలుగురు వచ్చి పూలకుండీలతో అద్దాలను పగులకొట్టి, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాన్ని కూడా పగలకొట్టి, పెట్రోల్, కిరోసిన్ పోసి తగలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో, బయట నుండి ముగ్గురు, నలుగురు రావడంతో ఆ సంఘటన అక్కడితో ఆగిపోయింది. లేకపోతే చాలా పెద్ద ఘోరం జరిగి ఉండేది. హైదరాబాద్ నడిబొడ్డు లో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం అంటే విజ్ఞానానికి నిలయమే గాక, ఉద్యమాలకు ఊపిరి పోసే సంస్థ. అన్ని పార్టీలకు చెందిన వ్యక్తులు అక్కడ సమావేశాలు జరుపుకుంటారు. అలాంటి మహోన్నతమైన, త్యాగాలకు నిలయమైన వ్యక్తి పేరుతో నిర్మించిన ప్రదేశంలో ఇంత దారుణమైన సంఘటన జరిగితే, ఆర్ఎస్ఎస్, బీజేపీ మాకు సంబంధం లేదనీ సీపీఎమ్ కార్యకర్తలు చేశారనే ఆరోపణలు చేస్తే అది చాలా విడ్డూరంగా, విచిత్రంగా ఉంది.
మ. 120

వాస్తవానికి తొమ్మిదవ తారీఖున ఢిల్లీలోని సిపిఐ(ఎం) ప్రధాన కార్యాలయం మీద దాడి జరిగిన తరువాత, కర్ణాటకలోని బెంగళూరులోనూ, తమిళనాడులోనూ దాడులు జరిగాయి. అంటే భారతదేశంలో మతోన్మాద శక్తులు ఏ రకంగా విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయో దీన్ని బట్టి అర్థమవుతోంది. మీ అందరికీ తెలుసు అధ్యక్షా, మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో అహింసా సిద్ధాంతాన్ని ఒంట పట్టించుకొని, ఒంటిపై బట్టలు కూడా లేకుండా నిస్వార్థంగా పనిచేసిన మహాత్మా గాంధీని చంపిన గాడ్సేకు వారసులైన ఆర్ఎస్ఎస్‌కు సంబంధించి, బిజెపికి సంబంధించిన శక్తులు ఏ విధంగా దేశంలో స్వైర విహారం చేస్తున్నాయో నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఢిల్లీలో, ఇతర పట్టణాల్లో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని అయినా హైదరాబాద్ పోలీసులకు కనువిప్పు కలగకపోవడం చాలా విచిత్రంగా ఉంది. పోలీసు ఇంటెలిజెన్స్‌కు

ఆ రకమైన ఆలోచన రాకపోవడం అంటే పోలీసు వ్యవస్థ ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదో తేటతెల్లమవుతోంది. పోలీసు విభాగాలు పూర్తిగా వైఫల్యం చెందాయనడంలో అతిశయోక్తి లేదు. ఇంత దారుణమైన సంఘటనకు సంబంధించి మంత్రిగారి సమాధానం ఎలా ఉందంటే, వచ్చారు, వెళ్లారు, చర్యలు తీసుకుంటున్నాము, సెక్షన్స్ పెట్టాము, బ్రహ్మాండంగా చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నడిబొడ్డున జరిగిన సంఘటన మీదే ఇటువంటి పరిస్థితి ఉంటే, ఇక మారుమూల ప్రాంతాల్లో, పక్క పట్టణాల్లో జరిగితే ఏ విధంగా చర్యలు తీసుకుంటారు? ఈ విధంగా పోలీసు వ్యవహరిస్తే, పోలీసు వ్యవస్థ మీద ఎవరికి విశ్వాసం ఉంటుందని తమరి ద్వారా అడుగుతున్నాను.

ఈ రోజు ఉదయం కూడా మా శాసనసభ్యులందరం , మహనీయుడి పేరు మీద ఉన్న ఆ భవనం మీద దాడి జరిగిన దృష్ట్యా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అనే ఉద్దేశ్యంతో, మేమంతా అక్కడ నుండి బయల్దేరి వస్తుంటే, ఎంత మంది పోలీసులు అధ్యక్షా? మా నర్సింహయ్యగారు ఇంతకు ముందే చెప్పారు కదా, ఉసిర్ల గుట్టలాగ, ఎక్కడికక్కడ ఫెన్సింగులు పట్టుకుని నిలబడ్డారు. అసలు మేము ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి, దాడులు ఖండించండి, ఈ మతోన్మాదాన్ని ఖండించండి, దాడి చేసిన వారి మీద సీరియస్‌గా చర్య తీసుకోండి, ప్రజల హక్కుల్ని కాపాడండి, మాన ధన ప్రాణాలు కాపాడండి అని నినాదాలు చేసుకుంటూ వస్తుంటే, ఎక్కడికక్కడ మా కార్యకర్తల్ని అరెస్టు చేసుకుంటూ, ఎక్కడికక్కడ ఫెన్సింగ్, ముళ్ల కంప వేసుకుంటూ పోలీసులు నానా బీభత్సం చేసే పరిస్థితి ఉందంటే, ఎక్కడ ఉంది ప్రజాస్వామ్యం అని ప్రశ్నించవలసి వస్తోంది. పెద్దలు రాఘవులుగారు, నారాయణగారు అనేక మంది మాజీ శాసనసభ్యులు, శాసనసభ్యులు, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన కార్యకర్తలు ఊరేగింపుగా వస్తుంటే, ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, బ్రేకులు వేసిన పరిస్థితి కనపడింది. ఈవేళ వామపక్షాలు ప్రధానంగా ఈ దేశంలో లౌకిక వ్యవస్థ కాపాడబడాలి, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న ఈ దేశం వివిధ మతాలకు నిలయం, దేశంలో లౌకిక వ్యవస్థ లేకపోతే భారతదేశమే మిగలదు అని ఎన్నో రకాలుగా త్యాగాలు చేస్తున్న పరిస్థితి గురించి నేను చెప్పనక్కర్లేదు. ఇలాంటి వ్యవస్థకు సంబంధించి జరిగిన సంఘటన విషయమై మంత్రిగారి స్టేట్‌మెంట్ ఈ విధంగా ఉండటం ఏ మాత్రం సమంజసంగా లేదు. 73 మందిని అరెస్టు చేశామని అన్నారు. ఎందుకు చేశారు, అరెస్టు కాబడిన వారు చేసిన పని ఏమిటి, వారేమి తప్పు చేశారు అనేది ఏమి చెప్పలేదు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం మీద అసలు దాడి చేసిన వారు ఎవరు? వారిని ఎందుకు ఇంతవరకు పట్టుకోలేదో మంత్రిగారు చెప్పలేదు. దాడి చేసిన వెంటనే నిందితులు పక్కనే ఉన్న కేశవ్ మెమోరియల్ హైస్కూల్‌కు వెళ్లితే, అక్కడకు పోలీసులు వెళ్లడానికి ప్రయత్నిస్తే, వాళ్ల మీద కూడా దాడి చేశారు. అందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయి. ఆ సాక్ష్యాల్ని కూడా ఈనాడు తారుమారు చేసి, కిందా మీద చేసే చర్యలు సాగుతుంటే, మీ పోలీసు విభాగాలు ఏమి చేస్తున్నాయని మేము అడుగుతున్నాము. చట్టబద్ధంగా పనిచేసే వాళ్ల మీద దాడి చేయడానికే పోలీసు వ్యవస్థ ఉందా? దుర్మార్గపు పనులకు పాల్పడి, దాడులు చేసే వారి మీద మీరు చర్యలు తీసుకోరా అని హోమ్ మినిస్టర్‌గారిని అడుగుతూ, నిన్న జరిగిన దాడిని నిరశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నా నియోజకవర్గంలోని కాచిగూడలో అనేక మంది పేద, దళిత విద్యార్థులు ఉంటారు. సరస్వతీ విద్యా కేంద్రం అక్కడ ఉంది. ఆ పాఠశాలకు సంబంధించి వార్షికోత్సవం జరుపుకుంటున్నాము, మీరు రావాలి అని వారు నెల రోజుల క్రితమే నన్ను టైమ్ అడిగారు. సాయంత్రం అయితే వస్తాను, మార్నింగ్ అసెంబ్లీ ఉంటుంది అని చెప్పితే, దాని ప్రకారమే, వాళ్లు ఇన్విటేషన్ కార్డులు ప్రింట్ చేయించుకున్నారు. ఆ పాఠశాలలో చదివే వారంతా లోయర్ మిడిల్ క్లాస్‌కు చెందినవారు. నా నియోజకవర్గ

ప్రజలకు చెందిన కార్యక్రమం అనే ఆలోచనతో నేను ఆ కార్యక్రమానికి అతిథిగా పాల్గొనడానికి ఒప్పుకున్నాను. పాఠశాల యాజమాన్యం వారు ఎటువంటి డెకరేషన్స్ లేకుండా చాలా నిరాడంబరంగా వార్షికోత్సవం జరుపుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, వారి బంధువులు, మా పార్టీతో ఎటువంటి సంబంధం లేని వారు ఆ కార్యక్రమంలో పాల్గొంటూ ఉన్నారు. మధ్యలో చిన్న సభ కూడా ఏర్పాటు చేశారు. వేదిక మీదకు నన్ను పిలిచారు. పాఠశాలకు చెందిన హెడ్‌మాస్టర్, కరస్పాడెంటు ఆ వేదిక మీదకు వచ్చి మాట్లాడిన తర్వాత, నేను కూడా మాట్లాడాను. నా ఉపన్యాసం ఇంకా పూర్తి కాకుండానే, ఇంతలో కొంత మంది నినాదాలిచ్చుకుంటూ లోపలికి వచ్చారు. వారు ఎందుకు వచ్చారు, ఏం జరుగుతున్నదో మాకు అర్థం కాలేదు. అక్కడ ఉన్న న్న న్న పిల్లలు, వారి తల్లిదండ్రులు భయంతో, ఆందోళనతో బయటకు పరుగెత్తారు. ఆ కార్యక్రమంలో మా పార్టీకి చెందిన వారు ఎవరూ పాల్గొనడం లేదు. నా వెంట ఉన్న పర్సనల్ సెక్యూరిటీ సిబ్బంది వారిని అడ్డుకుని, మీరు ఎందుకు వచ్చారు, ఎందుకు అల్లరి చేస్తున్నారు, ఇక్కడంతా న్న న్న పిల్లలు ఉన్నారు వెళ్లిపోండి అని బయటకు గెంటేశారు. నేను మనసులో ఏమనుకున్నానంటే, ఢిల్లీలో బిజెపి, ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తలు సిపిఐ(ఎం) పార్టీ ప్రధాన కార్యాలయం మీద దాడి చేసినపుడు, ఇక్కడ హైదరాబాద్‌లో దిష్టిబొమ్మ తగులబెట్టి ధర్నా చేసి, ఊరేగింపులు చేశారు సిపిఐ(ఎం) వాళ్లు, కాబట్టి వాళ్లే వచ్చి ఉంటారనుకున్నాను. ఎందుకంటే అది ఆర్‌ఎస్ఎస్‌కు సంబంధించ స్కూల్ కాబట్టి అనుకున్నాను. సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి నేను రెగ్యులర్‌గా వెళ్లుతుంటాను అధ్యక్షా. మాకు వారికి ఎటువంటి ఘర్షణ లేదు. వారం, పది రోజుల కిందటనే వాళ్ల పార్టీ హెడ్‌క్వార్టర్స్‌కు భూముల విషయంలో చర్చించడానికి పిలిచారు. ఈరోజు వాళ్లు మమ్మల్ని మతోన్మాదులు అని తిడుతున్నారు. మరి అదే మతోన్మాదుల్ని వాళ్ల మీటింగులకు పిలిచారు, మేము చాలాసార్లు వాళ్ల పార్టీ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లడం జరిగింది. మా మతోన్మాదం అప్పుడు వారికి అంటుకోలేదా? అయితే సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిపిఎం హెడ్ క్వార్టరు కాదు. సిపిఎం హెడ్ క్వార్టర్ ఆర్టీసి క్రాస్ రోడ్డులో ఉంది. అక్కడకు మేము అనేకసార్లు వెళ్లాము. నిన్న కూడా సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి వెళ్లాను. మాకు సుందరయ్యగారంటే ఎంతో అభిమానం. ఇదే వేదిక నుండి, ఈ మైక్ నుండే నేను ఎన్నోసార్లు సుందరయ్యగారి గొప్పతనం గురించి చెప్పాను. సుందరయ్యగారి చిత్ర పటం మీద రాళ్లు వేస్తే మాకొచ్చే లాభం ఏమిటి, వారికి వచ్చే నష్టం ఏమిటి? మాకేమి అవసరం అధ్యక్షా? మాకు, వారికి ఏమైన ఘర్షణ ఉందా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో?

కేరళలోని కన్నూర్ జిల్లాలో ఘర్షణ జరిగింది. నేను ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు కన్నూర్‌లో మా యూత్ వింగ్ ప్రెసిడెంటును చంపేస్తే నేను అక్కడకు అయిదు సంవత్సరాల కిందట వెళ్లాను. అప్పటి నుండి అక్కడ అనేకమైన ఘర్షణలు జరుగుతున్నాయి. నాలుగు రోజుల క్రితం అక్కడి కలెక్టరు శాంతి సభ అని ఒక మీటింగు పెట్టి పిలిచారు. అక్కడ సిపిఎం గవర్నమెంట్ ఉంది. ఆ సభకు మా పార్టీ కార్యకర్తలు కూడా వెళ్లారు. ఒకరినొకరు చంపుకోవద్దు, శాంతియుతంగా ఉండండి అని కలెక్టరు చెప్పి, ఏదైనా ఉంటే నా దృ ష్టికి తీసుకుని రండని కలెక్టరు చెప్పారు. మా వాళ్లు కూడా దాని మీద సంతకాలు చేశారు. ఆ విధంగా అక్కడ వాళ్ల గవర్నమెంటే ఉన్నప్పటికీ, ఆ శాంతి సభకు వెళ్లి, కలెక్టరు చెప్పినట్లుగా సంతకం పెట్టి బయటకు రాగానే, ఆ రోజు సాయంకాలం ఎవరైతే సంతకాలు పెట్టారో ఆయన్ని చంపేశారు అధ్యక్షా. కాబట్టి ఆ రకంగా అక్కడ టెన్షన్ ఉంది. దానికి సంబంధించి ఢిల్లీలో ధర్నా జరిగింది. అక్కడ ఏ రకంగా జరిగిందీ ఏమిటి అనే డిటేల్స్‌లోకి నేను పోవడం లేదు. కాని అక్కడి ఘర్షణకు, ఇక్కడ సుందరయ్య విజ్ఞాన భవన్ మీద రాళ్లు వేయడానికి, దాడులు చేయడానికి మాకు ఏ రకంగానూ సంబంధం లేదు. మేమెందుకు వేస్తాం అధ్యక్షా? నేను వేదిక మీద ఉన్నాను. నాకేమి తెలియదు. మీరు ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఎవరైతే ధర్నా చేసి వెళ్లిపోయారో, వెళ్లిపోయిన అయిదు నిమిషాలకే టి.వి.లో స్క్రోలింగ్ స్టార్ట్ అయింది. నేను స్టేజ్ మీదే ఉన్నాను.

ఇంకా దిగలేదు. నాకు ఫోన్లు రావడం మొదలయింది. సార్, మీరెక్కడ ఉన్నారు, సుందరయ్య విజ్ఞాన్ భవన్ మీద దాడి జరిగిందంట, మన వాళ్లు చేశారంట, ఇట్లా స్క్రోలింగ్ వస్తోంది అని చెప్పడం మొదలుపెట్టారు. నాకైతే తెలియదయ్యా, నేను ఇక్కడే ఉన్నాను అని చెప్పాను. ఆ తర్వాత పదిహేను నిమిషాలకే సిపిఎం పార్టీకి చెందిన వందలాది మంది కార్యకర్తలు, నాయకులు వచ్చేశారు. పదిహేను నిమిషాల్లోనే. వారు చెప్పిన సమయం ప్రకారంగానే. అప్పటికే పోలీసులు వచ్చారు. ఈ విషయాన్ని మీరు ఆలోచించుకోవాలి, ప్రజలు ఆలోచించుకోవాలి. దాడి చేయాలనుకుంటే, నేను ఎందుకు అక్కడ కూర్చొంటాను? రెంట్ కట్టి, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పాఠశాల వార్షికోత్సవం అక్కడ ఎందుకు పెట్టుకుంటాము? మతోన్మాదానికి ఈ సంఘటనకు ఏం సంబంధం? ఆ కేంద్రం మీద దాడి చేయడానికి మాకేమి సంబంధం? మీరందరూ వీటి గురించి ఆలోచించాలని కోరుతున్నాను అధ్యక్షా. అసలు దాడి చేసింది ఎవరు, లోపలకి ఎందుకు వచ్చారో కూడా లోపల ఉన్న మాకెవ్వరికీ తెలియదు.

మ . 1 . 30

అనేకమంది తల్లిదండ్రులు అక్కడ వున్నారు . పసిపిల్లలను తీసుకుని అక్కడకు వచ్చారు . బయట ధర్నా చేస్తున్నారు . రాళ్లతో కొడుతున్నారు . లోపల ఉన్నవారిని బయటకు ఎట్లా పంపాలనేదానిపై భయం కలిగింది తప్ప దానికి దీనికి సంబంధం లేదు . ఈ రోజు సుందరయ్యగారి విషయంలో చెప్పారు . మాకు సుందరయ్యగారు అంటే చాలా ఆదర్శం . ఆ రకంగా మా వెంకయ్యనాయుడుగారు, బి రామారావుగారు, ప్రతి మీటింగ్‌లో కూడా సుందరయ్యగారు, తెన్నేటి విశ్వనాథంగారు, జూపూడి యజ్ఞ నారాయణగారి పేర్లను మాట్లాడుతాము . సుందరయ్యగారు అంటే గౌరవం ఉంది కాబట్టే ఆయన విజ్ఞాన కేంద్రానికి వెళ్లి రెంట్ ఇచ్చి ఫంక్షన్ చేసుకున్నాము . నేను చీఫ్ గెస్ట్‌గా వెళ్లాను . మాకు ఇక్కడ హైదరాబాద్‌లో ఎటువంటి ఘర్షణ లేదు . ఢిల్లీలో జరిగిన సంఘటన వారికి తెలుసు . ఆ సంఘటనకు మేము ఇక్కడ ఏమీ చేయలేదు . ప్రజాస్వామ్యం గురించి, నైతిక విలువల గురించి వాళ్లకే కాదు మాకు కూడా గౌరవం ఉంది . ఈ సభలో ఒక విషయం మనవిచేయదలచుకున్నాను . సిపి ఐ పార్టీ ఎక్కడెక్కడ గ్రామాలలో బలంగా ఉంటే ఆ గ్రామాలలో మిగతా విపక్షాలకు చెందిన కార్యకర్తలను ఏ విధంగా దౌర్జన్యం చేస్తారో మాకు తెలుసు . మేము ఆ రకంగా ఎప్పుడూ, ఎక్కడ కూడా దౌర్జన్యం చేయలేదు . ఇక్కడకూడా చేయము . మానవహక్కుల గురించి మీరు మాట్లాడుతున్నారు . నందిగ్రామ్‌లో ఏమి జరుగుతుందో మనం చూడడంలేదా ? ఆ విషయాలకు మేము పోయామా ? సిద్ధాంత పరమైన విషయాల గురించే మాట్లాడుతున్నాను . వేరే విషయాల గురించి మాట్లాడడం లేదు . గాంధీగురించి, గాడ్సే గురించి , బిజెపి గురించి, ఆర్ఎస్ఎస్ గురించి వీరు మాట్లాడినపుడు మాకు జవాబు చెప్పాల్సిన బాధ్యత లేదా ? మేము గాడ్సేతో సమానమట . వీరు గాంధీగారికి పెద్ద పోషకులట . మేము కాదట . ఇదెక్కడి అన్యాయం ? మేరు ఏ రకంగా ఏమేమి చేస్తున్నారో నేను ఇక్కడ మాట్లాడడం లేదు . ప్రజలకు చెప్పుకుంటాను . దోషులను గుర్తించాల్సిన అవసరం ఉంది . సిపి ఐ వారు చేశారా ? లేకపోతే ఈ ఇన్సిడెంట్ ఆర్ఎస్ఎస్ వారు చేశారా లేకపోతే విజ్ఞాన కేంద్రం నుండి సస్పెండయిన ఉద్యోగులు చేశారా వాళ్లకు వాళ్లకు పడని వారు ఎవరన్నా చేశారా అనే విషయం అన్ని తెలియాల్సిన అవసరం ఉంది . ఈ పోలీసులు సరిగా కేసును దర్యాప్తు చేయలేరు అనుకుంటే కేంద్రం నుండి తెప్పించి విచారించండి . మాకు ఏ రకమైన అభ్యంతరం లేదు . ఈ రోజు ఉదయం రాళ్లతో కొట్టారు . అనవసరంగా ఏదయితే

రాళ్లతో కొట్టారో ఆ విషయాలు కూడా దర్యాప్తు చేయాలని కోరుతున్నాను. మాకు ఎవరిపైనా దౌర్జన్యం చేయాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, జరిగిన సంఘటనను మనమంతా ఈ హౌస్ యునానిమస్‌గా ఖండించవలసిన అవసరం ఉంది. ఎవరన్నాగానీ, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుందరయ్యగారి చిత్రపటాన్ని కిరోసిన్‌తో కాల్చడం, పెట్రోల్‌తో కాల్చడం, ధ్వంసం చేయడం వంటి చర్యలను మన హోంమినిస్టరుగారు కూడా దీనిని ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ చర్చలలో బయటకు వచ్చింది ఏమిటంటే, నర్సింహయ్యగారు, వెంకట రెడ్డిగారు, కిషన్ రెడ్డిగారు గానీ కార్డియల్‌గా డిజాల్వ్ కావాలని ప్రయత్నం చేశారు. చెప్పారు. వారిని అభినందించాలి. దీనిని ఇక్కడే క్లోజ్ చేయాల్సిన అవసరం ఉంది. జానా రెడ్డిగారు ఇంటెలిజెన్స్ మీద ఎక్కువగా చెప్పారు.

ఛైర్మన్ : రాములుగారూ, డిస్కషన్ స్టేట్‌మెంట్ మీద మాత్రమే ఉండాలి.

శ్రీ కొమిరెడ్డి . రాములు : ఇంటెలిజెన్స్ విషయం చెబుతూ పోతే, అబ్రహాం లింకన్ నుండి, జాన్ ఎఫ్ కెన్నెడీ నుండి, మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దగ్గర నుండి ఎన్ని మర్డర్స్ అయినాగానీ, ఎంత పెద్ద ఇంటెలిజెన్స్ ఉన్నా గానీ, ఒక క్రైమ్ జరగవలసి ఉంటే ఏ ఇంటెలిజెన్స్ ఆపలేదు. అంతమాత్రాన ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ కాదు. సంఘటన జరిగినదానిపై రెండవ పేరా స్టేట్‌మెంట్‌లో చూడండి. ఆరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సరస్వతీ శిశుమందిర్ వారి ఫంక్షన్ జరుగుతున్నది. దానికి ఇంటెలిజెన్స్ వారు జానారెడ్డిగారు ఏమిచేస్తారు ? ఆ హాలులో మీటింగ్ జరుగుతున్నది. కేరళతో ఏదో ఇన్సిడెంట్ జరిగింది. దేశం మొత్తం మీద ఏదో ఐపోయింది అనే సమయంలో సరస్వతి శిశుమందిర్ లో ఈ మీటింగ్ జరుగుతున్నది. ఆ హాలు ఇవ్వకుండా ఉన్నా, లేక మీటింగ్ అక్కడ జరపకుండా ఉన్నా బాగుండేది. లేకపోతే ఇంతపెద్ద హాట్ యిస్యూ నడుస్తున్నపుడు మా కిషన్ రెడ్డి మీటింగ్ పెట్టకుండా ఉంటే బాగుండేది. జరిగిపోయింది. దానిపైన ఈ హౌస్‌ద్వారా ఇక్కడితో ఈ విషయం క్లోజ్ చేసి, ఇటువంటి సంఘటన మరల జరగవద్దని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో శాంతియుతంగా ఉంది. కనుక ఇది ఇట్లాగే మెయిన్‌టెయిన్ చేయాలని జానారెడ్డిని కోరుతూ, ఇందులో పోలీసుల వైఫల్యం ఉందని నేను భావించడంలేదు. ఎవరి వైఫల్యం లేదు. ఒక రిజల్యూషన్‌తో దీనిని క్లోజ్ చేయాలని కోరుతున్నాను. మొన్న సైదాబాద్ పోలీసుస్టేషన్‌లో ఒక ఇన్సిడెంట్ జరిగింది. వారిని కూడా విడిచిపెట్టండి. ఆడవారిని పట్టుకుని నాలుగునాలుగు రోజులు ఆ విధంగా నిర్బంధించడం సబబు కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి . నరసయ్య (ఎల్లందు): అధ్యక్షా, నిన్న సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రం మీద జరిగిన దాడిని నిజంగా మననుందరం ఖండించాల్సిన అవసరం ఉంది. సుందరయ్యగారు ఒక త్యాగపురుషుడు. ఆయనపేరు పెట్టి నిర్మాణం జరిగిన విజ్ఞాన కేంద్రం మీద దుండగులు దాడి చేయడాన్ని మనమందరం ఖండించాలి. అట్లాగే దీనికి సంబంధించిన రిపోర్టు ఉదయం కాకుండా ఇప్పుడు ఇచ్చారు. దీనికి సంబంధించి చాలా వివరాలు చెబుతారు అనుకుంటే షరా మామూలయిన పద్ధతిలో రిపోర్టు ఉంది. దానిని ఖండిస్తున్నాను. మనమంతా ఖండించాల్సిన సమయంలో కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, అక్కడ నేను ఉన్నాను నాకు తెలియదు అని చెప్పడం జరిగింది.

తెలియక పోవచ్చు . కానీ దానిని వారు ఖండిస్తారా, సమర్థిస్తారా అనే విషయానికి వస్తే నాకు ఇందులో సమర్థన ఎక్కువగా కనిపించింది . ఇది కరక్టు కాదు . మతోన్మాదం అంటే కోపం రావచ్చుగానీ, ఈ మతోన్మాదం నుండే ఉగ్రవాదం, తీవ్రవాదం పుట్టుకొస్తున్నాయి . ఇప్పటికి రెండు ఘటనలు జరిగి ఉన్నాయి . చిన్న ఘటన పెద్ద ఘటన అని కాకుండా ఓక మహనీయుని ప్రాంగణం మీద దాడి చేసిన ఘటన . దాని తీరు చూచినపుడు ఇంటెలిజెన్స్ ఎలర్ట్‌గా ఉందా లేదా అని ఇక్కడ, దేశం మొత్తంమీద జరుగుతున్న పరిణామాలు చూస్తే చాలా నిర్లక్ష్యంగా ఉన్నది, ఫెయిల్యూర్ అయినదని భావిస్తున్నాను . అందుకనే ఈ రిపోర్టు విషయంలో నిరసన తెలియజేస్తున్నాను . ఈ సంఘటనను ఖండిస్తున్నాను .

( సిపి ఐ ఎం పార్టీ గౌరవసభ్యులు శ్రీ ఎం . ఏ గఫూర్ మాట్లాడడానికి అవకాశం కావాలని కోరగా, ఆ పార్టీ గౌరవసభ్యులంతా లేచి అవకాశం ఇవ్వవలసిందిగా ఛైర్మన్‌ను అభ్యర్థించసాగారు )

ఛైర్మన్ ః గఫూర్‌గారూ, already I have given enough time. నర్సింహయ్యగారు సుదీర్ఘంగా 20 నిముషాలు తీసుకున్నారు . ఇంకా సమయం అంటే ఎట్లా చెప్పండి . స్పెసిఫిక్‌గా చెప్పండి . Be very specific if you want to add anything.

శ్రీ ఎం . ఏ గఫూర్ ః సార్, రొటీన్‌గా జరిగే ఇన్సిడెంట్‌మీద మాకు ఇంత ఆవేదన కాదు సార్ . రాష్ట్రప్రభుత్వం నిజంగా సిగ్గు పడాలి . వాళ్లకు ఈ సంఘటన పట్ల సీరియస్‌నెస్ ఉంటే ఈ రకమైన స్లేట్‌మెంట్ ఇవ్వకూడదు . ఉదయం వాకు ఇంకా వివరాలు కావాలని అన్నారు . ఇప్పుడు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూడండి . Are you satisfied with the Statement? కిషన్ రెడ్డిగారు మాకు సంబంధం లేదని అంటున్నారు . సంబంధం ఉందని నేను అంటున్నాను . ఎందుకంటే బ్యాక్‌గ్రౌండ్ ఉంది . ఇప్పుడు కేరళతో ఏదో జరుగుతుంటే, ఢిల్లీ మీద ఎందుకు దాడి చేశారు ? ఢిల్లీలో అందరికీ తెలుసు . అది వ్యూహాగానమా లేక మా ఆఫీసులో సస్పెండయినవారు వేసుకున్నారా ?
మ.1.40

ఇప్పుడు దేశంలో జరుగుతున్న ఈ సంఘటనల పట్ల ప్రభుత్వానికి కాని సీరియస్‌నెస్ వుంటే, మీరు ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవలసి వుండగా ఆ విధంగా తీసుకోలేదు. సంఘటన జరిగింది. మీరు ఎవరినైనా అరెస్టు చేసారా ? ఇపుడు కూడా ఇన్‌సిడెంట్ జరిగిన తరువాత ఫలానా వారిని అరెస్ట్ చేయమంటే కాదంటారా ? లేకపోతే మీరు చెప్పిన వారు కాదు, వేరెవరో చేసారని అంటారా ? పోలీసులు ఏమి చేసారు ?

మనకు అసెంబ్లీ జరుగుతోంది. అసెంబ్లీ జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా విఐపిలు చాలా మంది హైదరాబాదులో వుంటే, దానికి ఇంత మంది పోలీసులు డ్యూటీ చేస్తూ వుంటే, పబ్లిక్‌గా బాగ్‌లింగంపల్లిలో ఒక సంఘటన జరిగి 24 గంటలైతే ఏమి చేస్తోందీ పోలీసు ? ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పోలీసులు వున్నారని చెప్పమనండి. ఇంత సిగ్గులేని ప్రభుత్వం వుందా అని మేము బాధ పడతాము. ఒక మహానుభావుడి చిత్రపటాన్ని కాల్చే పరిస్థితి వస్తే, ఏమీ లేదని స్టేట్‌మెంట్ ఇస్తే ఇది చాలా దారుణం, అమానుషం . మీకు సీరియస్‌నెస్ లేదు, ఈ రకమైన పద్ధతులలో శాంతి భద్రతలను రాష్ట్రంలో మీరు కాపాడలేరని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నేను ప్రకటనను చేయక ముందరే జరిగిన సంఘటనను ఖండించిన విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని మనవి చేస్తున్నాను. దానికంటే ముందు సభలో చాలా మంది ఆవేశంతోనో లేకపోతే ఆందోళనతోనో, లేకపోతే తేలికగానో లేక పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందిందనో మాట్లాడడం సమంజసం కాదు. సభ్యులకు సభా నిబంధనలు తెలుసునని అనుకుంటాను.

కాని నేను మాట్లాడుతున్న సమయంలో ఆవేశంతో కాని, లేకపోతే అహంకారంతోకాని, అధికార దర్పంతో కాని కాకుండా బాధ్యతాయుతమైన మంత్రిగా, బాధ్యత కలిగిన ప్రభుత్వానికి ప్రతినిధిగా, ఎదురైన సమస్యల పరిష్కారానికి అవసరమైన సమాచారాన్ని అందించడం, పరిష్కారం చేయడానికి కావలసిన సూచనలను స్వీకరించడం, అది అమలు పరచడం మా ప్రభుత్వం యొక్క విధిగా చేస్తున్న సంగతిని కూడా గౌరవ సభ్యులు గమనించాలని నా మనవి. దానికి ముందు 1, 2 విషయాలను ఈ సభకు, గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. ఇది మనమందరం గుర్తు చేసుకోవాలి.

గౌరవ ప్రతిపక్ష సభ్యులకు ఒక ఆలవాటైపోయింది. ఆంధ్రప్రదేశ్ లోనే కాదు, అన్ని చోట్లా కూడా, ప్రతిపక్షంలో ఎవరున్నా, వున్న ప్రభుత్వ పక్షాన్ని గురించి చాలా తేలిగ్గా మాట్లాడడం, లేక నిస్సహాయ స్థితిలో వున్నారనడం, లేక ఫెయిల్యూర్ అనడం, లేక చాతకానితనం అనడం, ఆ విధమైన సందేశాన్ని ప్రజలకు అందించేటట్లుగా మాట్లాడడం మనకు అర్థమవుతున్నది. అదే విధంగా ప్రభుత్వాలు కూడా ప్రతిపక్షాలను లెక్కలోకి తీసుకోకపోవడం, లెక్క చెయ్యకపోవడం, అయితే మంచిది, మీరు మాట్లాడుకోండని అనడం కూడా జరుగుతున్నది. ఈ రకంగా అవతలి పక్షాన్ని చులకనగా చేసి మాట్లాడడం సరియైన విధానం కాదని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. జరిగిన సంఘటన యొక్క తీవ్రత, లేకపోతే సమస్య గురించి, ప్రజల బాధలను ప్రస్ఫుటంగా సభలో తెలియజేస్తూ ప్రభుత్వాన్ని నిలదీసి పరిష్కారమయ్యే విధంగా సూచనలూ, సలహాలూ ఇచ్చే విధంగా ప్రజల దృష్టిలో మీ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలి. ఆ విధంగా చేసి ప్రజాభిమానాన్ని పొందే విధంగా వుండగలిగితే ప్రజలలో వుండాలి.

దీనికి భిన్నంగా సభలో అప్పుడప్పుడు చాలా తేలికగా మాటలు మాట్లాడడం చాలా బాధాకరంగా వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా అధికారులు వ్రాసింది చదివారని అన్నారు. కాని నేను వ్రాయించింది చదివాను కాని వారు వ్రాసింది చదవలేదు. నేను డిక్టేట్ చేసి వ్రాయించిన విషయాన్ని సభకు చెప్పానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంకొకటి వారు చెప్పింది ఏమిటంటే, నలుగురు వచ్చారట, కిరసనాయిలు పోసారట అని చాడా వెంకటరెడ్డి గారు చెప్పారు. దాని గురించి ఏమి చేసారని అన్నారు. మరి నేను చెప్పిందీ అదే కదా, వారు అన్నదీ అదే కదా.

మరి మీరు చెప్పింది చాలా వెహిమెంట్‌గా వుందా, నేను చెప్పింది చాలా తేలికగా వుందా ? అన్ని పార్టీలకు నేను మనవి చేసేదేమిటంటే, జరిగిన సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని మీ ముందర పెట్టి ప్రభుత్వం చేస్తున్న పనులను మీకు చెప్పాల్సి వుంది. ప్రభుత్వం ఎక్కడ లోపం చేసిందో కూడా మీ నుంచి స్వీకరించాల్సి వుంది. ఆ పని మేము చేస్తున్నాము. ఆ పరంపరలో భాగంగా మేము చేస్తున్న కార్యక్రమాలను గురించి నా ప్రకటనలో చెప్పాను. సమాచారం మాకు వచ్చిన వెంటనే ఇన్ని సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసామంటే మాకు అనుమానం వుండి కాదు, ఫిర్యాదును ఇచ్చిన వెంటనే కేసును నమోదు చేసి, ఇన్‌వెస్టిగేషన్‌ను

ప్రారంభించడం జరిగింది. సంఘటన జరిగి 24 గంటలు కూడా కాక ముందే స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. దోషులు ఎక్కడున్నా పట్టుకుని తప్పనిసరిగా నేర నిరూపణ చేయాల్సి వుంది. ఇటువంటి సంఘటనలు జరగకుండా వుండడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని తమకు గుర్తు చేస్తున్నాను.

ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా వుండాలని మీరు సూచించడంలో తప్పు లేదు కాని, ఏమీ లేదని అనడం సమంజసం కాదు. ఏమీ లేకపోతే సంఘటన జరిగిన కొద్ది సేపటిలోనే పెద్ద సంఖ్యలో పోలీసులు ఏ విధంగా వచ్చారు ? ఆ విషయాన్ని గమనించాలి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, ఇంటెలిజెన్స్ జాగ్రత్తగా వుండాలని అన్నారు. మతోన్మాదం పెచ్చు పెరగకూడదని అన్నారు, ఆందోళన చెందారు. అందుకని రాష్ట్రంలో కాని, లేక హైదరాబాదులో కాని, ఇటువంటి ఆందోళనలు జరగ కూడదనే ఉద్దేశ్యంతో పోలీసులు చాలా జాగ్రత్తగా వుండడానికే బందోబస్తు చేయడం జరిగింది. ఇది తప్పా ?

ఇంకొక విషయం ఏమిటంటే, నేను ఆ విషయం లోపలికి పోను, ఒక మిత్రుడు అన్నారు, ఇవన్నీ ముందే తెలిస్తే, వారికి కిరాయికి ఎందుకు ఇస్తారు ? సరే, మేము ఫెయిల్ అయ్యామని అన్నారు, మరి మీరు కూడా ఫెయిల్ అయినట్లేనా ? కాని అట్లా కాదు. ఇంటెలిజెన్స్ ఫెయిల్ కాలేదు. చాలా బాధ్యతాయుతంగా స్టేట్‌మెంట్‌ను ఇవ్వడం జరిగింది, బాధ్యతాయుతమైన చర్యలు తీసుకోవడానికి విచారణ కొనసాగిస్తున్నాము. మేము ఈ విషయాన్ని ఈజీగా తీసుకోము. ఇటువంటి సంఘటనలు ఇతర రాష్ట్రాలలో జరిగి ఆందోళనకు దారి తీసిన పరిస్థితులు ఈ రాష్ట్రంలో రాకుండా వుండడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి కాని, మతోన్మాద శక్తులు పురి విప్పకుండా వుండడానికి గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అప్రమత్తతతో వున్నది. ఈ సంఘటనను పూర్తిగా లోతుగా విచారించి, దోషులను బయటకు తీయడం జరుగుతురదని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తునాను.

ఇంకొక విషయం ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. మీరు చెప్పిన విధంగా మతోన్మాదాన్ని అరికట్టడానికి, హింసను అరికట్టడానికి, విచ్ఛిన్నకర శక్తులను అరికట్టడానికి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి అనేక రకాలుగా గత 50 సంవత్సరాల నుంచీ ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యం వుంటూ ఈ ప్రజలను కాపాడుతూ, ప్రజల అభిమానాన్ని పొందుతూ వుంటే, చాలా నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వం వున్నదని చెప్పడం కరెక్ట్ కాదని మనవి చేస్తూ, నిస్సహాయులకు రక్షణ కల్పించిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

ఏ పార్టీకి చెందిన నాయకులను కాని, కార్యకర్తలను కాని అరెస్టు చేయడం మా ఉద్దేశ్యం కాదు. కాని 151 సెక్షన్ క్రింద 300 మంది బిజెపి కార్యకర్తలను అరెస్టు చేసి వదిలిపెట్టడం జరిగింది. ఇది ప్రజాస్వామ్యమా అంటున్నారు. నిషేధాజ్ఞలు వుండగా, ఆ విషయం మీకు తెలిసి ఉల్లంఘించి ముందుకు రావడం ప్రజాస్వామ్యమా ? ఈ ప్రజాస్వామ్యానికి మీరు సహకరిస్తున్నారా, ఈ విషయాన్ని మీరు ఆమోదిస్తున్నారా ? అయినప్పటికీ పోలీసులు ఎటువంటి బల ప్రయోగం చేయకుండా, అధికారం ఉపయోగించకుండా, లాఠీఛార్జ్ చేయకుండా, నిషేధాజ్ఞలు ఉల్లంఘించవద్దని చెప్పడం జరిగింది. మరి అట్లా వదిలేస్తే అసెంబ్లీ దాకా వచ్చిన తరువాత ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే ఇది అసమర్ధ ప్రభుత్వమని మీరే అంటారు. అటువంటి పరిస్థితి రాకుండా వుండడానికి, మా సమర్ధతను నిరూపించుకోడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి మాత్రమే వారిని అరెస్టు చేసి విడుదల చేసాము.

ఉ.1.50

ఏది ఏమైనా ఈ కేసులో దోషులను రాబట్టి శిక్షించడానికి కఠినమయిన చర్యలు తీసుకుంటాము. వారి సూచనలు, సలహాలు తీసుకుంటామని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

CHAIRMAN : The House is adjourned to meet again at 8.30 AM tomorrow i.e., Wednesday the 12th March, 2008.

(The House then adjourned at 1.51 pm to meet again at 8.30 AM on Wednesday, the 12th March, 2008.)